# సేవలతో పాటు ఒకరికొకరు సహయోగియై వాయుమండలంలో తీవ్ర పురుషార్థం యొక్క అలను వ్యాపింపచేయండి, మనోజీత్‌లై ఆత్మలకు మనసా సేవ చేయండి .....18-1-12

ఈరోజు విశేష స్నేహరోజు. నలువైపుల ఉన్న పిల్లలు స్నేహ స్వరూపంలో మిలనం జరుపుకుంటున్నారు. మీరందరు కూడా స్నేహ స్వరూపంలో లీనమై ఉన్నారు. ఈరోజు అమృతవేళ నుండి నలువైపుల పిల్లలు, అమృతవేళకంటే ముందు నుండే మనస్ఫూర్వక స్నేహ ముత్యాల మాలలను తీసుకుని చేరుకున్నారు. అనేక రకాల భిన్న భిన్న మనస్సులోని భావాలను బాబా ముందు వర్ణన చేస్తున్నారు. మీకు తెలుసు పిల్లల స్నేహం బాబాకి ఎంత ప్రియమనిపిస్తుందో! భిన్న భిన్న భాషలు, భిన్న భిన్న భావాలతో బాప్‌దాదా ముందు తమ మనస్సులోని మాటలు చెప్తున్నారు మరియు నయనాలతో ముఖంతో తమ భావాన్ని స్పష్టం చేస్తున్నారు కూడా. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క స్నేహభావాన్ని చూసి అందరి స్నేహంలో లీనమైపోయారు మరియు మనస్సుతో ఓహో పిల్లలు ఓహో అని అంటున్నారు మరియు పిల్లల నోటి నుండి ఓహో బాబా ఓహో అనే పాట వినిపిస్తూ ఉంది. బాప్‌దాదా ప్రతి బిడ్డను చూసి పిల్లల ప్రేమలో లీనమైపోయారు మరియు పిల్లలు బాబా యొక్క ప్రేమలో లీనమైపోయారు.

ఈరోజు బాబా పిల్లలను పిల్లల నుండి యజమానులుగా తయారు చేయాలనే దృష్టితో చూస్తున్నారు. ఈరోజు పిల్లలు రాజ్యతిలకాన్ని ధరించిన రోజు. ఈరోజు బాప్‌దాదా స్వయం ఫరిస్తా రూపంలో ఉండి పిల్లలను విశ్వసేవార్థం నిమిత్తం చేశారు. స్వయం వెన్నెముక అయ్యారు, పిల్లలను విశ్వ వేదికపై ప్రత్యక్షం చేశారు మరియు బాప్‌దాదా ఇప్పుడు పిల్లలు చేసే సేవ చూసి ఏదైతే భాధ్యత ఇచ్చారో దాని ఫలితాన్ని చూసి పిల్లల గురించి చాలా చాలా సంతోషంగా ఉన్నారు మరియు మనస్సుతో ఆశీర్వాదాలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు శుభాకాంక్షలు.

బాప్‌దాదా చూశారు, ఇప్పుడు కూడా బాబా ద్వారా ఇవ్వబడిన విశ్వసేవాధారి వరదానాన్ని ప్రతి బిడ్డ అతి స్నేహంతో మరియు మనస్సుతో చేశారు మరియు చేస్తున్నారు కూడా. ఫలితం కూడా బాప్‌దాదా చూశారు, ప్రతి ఒక్క బిడ్డ యొక్క మనస్సులో నా బాబా అనే సంలగ్నత ఉంది మరియు బాబా మనస్సులో నా పిల్లలు అనే స్నేహం ఉంది. వర్తమాన సమయంలో చిన్న పెద్ద సెంటర్స్‌లో ఎక్కువమంది పిల్లల్లో ఉల్లాసం ఉంది - ఇప్పుడు త్వరత్వరగా నలువైపుల బాబాని ప్రత్యక్షం చేయాలని. ఈ ఉల్లాసం ఉత్సాహం బాప్‌దాదా చుట్టూ తిరిగినప్పుడు చూశారు, చిన్న పెద్ద సేవాకేంద్రాల యొక్క పిల్లల్లో సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చాలా చాలా చాలా మంచిగా ఉన్నాయి మరియు ఇక ముందు కూడా మంచిగా ఉంటాయి. కనుక ఈరోజు బాప్‌దాదా ఈ స్నేహరోజున దేశ విదేశాలలోని నలువైపుల పిల్లలందరికీ తన దృష్టితో, మనస్సుతో స్నేహం మరియు సేవకి బదులుగా మనస్ఫూర్వక స్నేహభరిత పదమాపద ప్రియస్మృతులు ఇస్తున్నారు.

ఇప్పుడు సమయానుసారంగా బాబాని ప్రత్యక్షం చేయాలి అనే ఉల్లాసం ఏదైతే ఉందో అది నెమ్మది నెమ్మదిగా ఆత్మల మనస్సులో కూడా రావటం మొదలైంది. బ్రహ్మాకుమారీలు ఏదో పొందారు అని భావిస్తున్నారు, పరివర్తన వస్తూ ఉంది. వీరు ఏమి చేస్తారో అనేవారు ఇంతకుముందు, కానీ ఇప్పుడు మంచి కార్యం చేస్తున్నారు అనే వరకు వచ్చారు. మేము చేయలేనిది వీరు తమ

Created by Universal Document Converter

సంఘటనలో సఫలత పొందారు అని అనుకుంటున్నారు అందువలన ఈరోజు బాప్‌దాదా ఎదురుగా కూర్చున్న పిల్లలకు లేదా నలువైపుల ఏ పిల్లలైతే వింటున్నారో, చూస్తున్నారో ఆ పిల్లలందరికీ మనస్పూర్వక స్నేహం మరియు మనస్పూర్వక ప్రేమను ఇస్తున్నారు. ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలి? బాప్‌దాదా అయితే సేవ గురించి శుభాకాంక్షలు ఇచ్చారు, ఇప్పుడు బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ప్రతి ఒక్క బిడ్డ ఇప్పుడు నేనే బాబా సమానంగా ఫరిస్తాగా అవ్వవలసిందే అనే ఉత్సాహ ఉల్లాసాలు, ధృఢ నిశ్చయం ఉండాలి, తీవ్ర పురుషార్థం చేయాలి. ఎందుకంటే ఇప్పుడు అందరు బాబాతో పాటు తిరుగు ప్రయాణం చేయాలి. సమాన ఫరిస్తాగా అవ్వవలసిందే ఎందుకంటే కలిసే వెళ్తాం, కలిసే రాజ్యం చేస్తాం అనేది మీ అందరి ప్రతిజ్ఞ. బ్రహ్మాబాబా అయితే ఫరిస్తా అయిపోయారు మరి మీరు కలిసి ఎలా వెళ్తారు? బ్రహ్మాబాబా తన జీవితంలోనే ఫరిస్తా స్వరూపాన్ని చూపించారు. ఎన్ని భాద్యతలు ఉండేవి! అందరినీ యోగిగా తయారు చేయవలసిందే కానీ ఇంత భాద్యత ఉన్నా కానీ అతీతంగా మరియు అతిప్రియంగా ఉండటం మీరందరు చూశారు. సదా నిశ్చింతా చక్రవర్తిగా ఉన్నారు, చింత లేదు, నిశ్చింతా చక్రవర్తి. అదేవిధంగా పిల్లలైన మీరు కూడా బాబా సమానంగా నిశ్చింతా చక్రవర్తిగా ఫరిస్తాగా అవ్వవలసిందే. తయారవ్వవలసిందే, ఇది ధృఢ సంకల్పం. లేక తయారయిపోతాం అని అనుకుంటున్నారా?

ఇప్పుడు బాప్‌దాదా చూశారు, ఇప్పటి సమయాన్ని అనుసరించి సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ప్రత్యక్షంలో ఉన్నాయి అంతగానే ఇప్పుడు తీవ్రపురుషార్థిగా అవ్వాలి మరియు తయారుచేయాలి, సంపన్నంగా అవ్వాలి మరియు తయారుచేయాలి, ఈ విషయంపై కూడా స్వయం కూడా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండాలి ఇప్పుడు మరియు వాయుమండలంలో కూడా ఉత్సాహ ఉల్లాసాలను ఇప్పించాలి. ఇప్పుడు ఒకరికొకరు సహయోగియై వాయుమండలంలో తీవ్రపురుషార్థం యొక్క అలను వ్యాపింపచేయండి. ఎలాగైతే పరస్పరంలో సేవ యొక్క ఉల్లాసాన్ని వాయుమండలంలో వ్యాపింపచేశారో అదేవిధంగా ఇప్పుడు బాప్‌దాదా పిల్లలపై ఇదే శుభ ఆశ పెట్టుకుంటున్నారు ఈ అల వాయుమండలంలో వ్యాపించాలి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ ఇప్పుడు కూడా పురుషార్థం ఉంది కానీ తీవ్రపురుషార్థం చేయాలి. ప్రతి ఒక్క బిడ్డపై బాప్‌దాదాకి ఇదే శుభ ఆశ ఉంది మరి ప్రతి బిడ్డ కూడా బాబా యొక్క ఆశా సితార కదా! అవునా? మేము బాబా యొక్క ఆశాసితారయై ఈ ఉత్సాహ ఉల్లాసాలను వాయుమండలంలో వ్యాపింపచేస్తాం అనేవారు చేతులెత్తండి. మంచిది. చేతులైతే చాలా బాగా ఎత్తుతారు. ఆ చేతులను చూసి బాప్‌దాదా సంతోషం అయిపోతారు. ఎక్కువమంది చేతులెత్తారు, వెనుక ఉన్నవారివి కనిపించటం లేదు కానీ ముందు ఉన్నవారివి కనిపించాయి. వెనుక ఉన్నవారు ఇప్పుడు ఎత్తుతున్నారు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది. బాప్‌దాదా చూశారు, ఏ విషయం గురించి అయినా విశేషంగా మనస్సులో ఉత్సాహ ఉల్లాసాలు వస్తే ఆ కార్యం సాకార రూపంలో మంచిగా జరుగుతుంది.అందువలన బాప్‌దాదా ఈసారి ఈ స్నేహరోజున హోమ్‌వర్క్ ఇస్తున్నారు – మనస్సు కారణంగా సంకల్పం మరియు సమయం వ్యర్థంగా వెళ్తున్నాయి. ఒకవేళ ఎప్పుడైనా ఏవైనా వ్యర్థ సంకల్పాలు వచ్చేస్తుంటే వాటిలో ఎంత సమయం వ్యర్థమైపోతుందో, అందరికీ అనుభవమే కదా! ఎంత శక్తి వ్యర్థమవుతుందో! కనుక బాప్‌దాదా ఇదే హోమ్‌వర్క్ ఇవ్వాలనుకుంటున్నారు – ఈ రెండు నెలలు ప్రతి ఒక్కరు మనస్సు యొక్క వ్యర్థ సంకల్పాలు మరియు వ్యర్థ సమయం యొక్క పొదుపు గురించి స్వయం

Created by Universal Document Converter

కోసం విధిని తయారుచేస్కోండి. ఈ రెండు నెలల్లో ప్రతి ఒక్కరు చార్టు పెట్టుకోవాలి. ఎందుకంటే ఇప్పుడు సమయానుసారంగా మీరందరు మనసా శక్తి ద్వారా ఆత్మలకు మనసాసేవ చేసే సమయం. దీనికోసం సదా మనస్సుపై ధ్యాస పెట్టుకోవటం తప్పనిసరి. మనోజీత్‌లే జగత్‌జీత్‌లు అనే మహిమ కూడా ఉంది కదా! మన్మనాభవ యొక్క వాయుమండలంలో మనస్సు యొక్క వ్యర్ధాన్ని సమాప్తం చేయాలి. చేయగలరా? చేస్తారా? చేతులెత్తండి. బాప్‌దాదా బహుమతి ఇస్తారు. మీ ఫలితాన్ని మీరు చూసుకోవాలి. మనస్సు సంతోషంగా ఉంటే మనస్సు యొక్క సంతోషాన్ని పంచుతారు. ఈ పురుషార్ధంలో అందరు మొదటి నెంబరు తీసుకోవాలనే ధ్యాస ఉంచుకోండి. సంకల్పం మరియు సమయం రెండింటిలో వ్యర్ధం సమాప్తమవ్వాలి. అప్పుడు రానున్న సమయంలో సమర్ధ సంకల్పం, సమర్ధ సమయం యొక్క వాయుమండంలో వ్యాపిస్తుంది.

పిల్లలలో ఒక విషయం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఏ విషయంపై? ప్రతి బిడ్డ సేవ అయితే చేశారు కానీ దాంతో పాటు బాప్‌దాదా డబల్ రాజుగా అవ్వండి అని సూచన ఇచ్చారు. తెలుసు కదా! 1. స్వరాజ్యాధికారి 2. భవిష్య రాజ్యాధికారి. స్వరాజ్యాధికారులు. బాబాకి నషాగా ఉంది, ప్రతి బిడ్డ స్వరాజ్యాధికారి అయిన తండ్రి ఎవరూ ఉండరు. మీరందరు స్వరాజ్యాధికారులు కదా! స్వయంపై ఆత్మ రాజ్యం చేస్తుంది. కర్మేంద్రియాలకు వశులు కాదు, రాజ్యాధికారులు. అయితే ఒకొక్క బిడ్డ సదా స్వరాజ్యాధికారిగా ఉండాలి కానీ అప్పుడప్పుడు కాదు అని బాప్‌దాదా కోరుకుంటారు. అలా కాగలరా? ఇప్పుడిచ్చిన రెండు నెలల సమయంలో స్వరాజ్యాధికారిగా ఉన్నానా లేక కర్మేంద్రియాలకు వశమై పోయానా అని పరిశీలించుకోండి. ఇప్పుడు కర్మాతీతంగా అవ్వాలి, సమయం సమీపంగా వస్తూ ఉంది. అయితే ఏమి చేయాలి? నడుస్తూ తిరుగుతూ స్వరాజ్యాధికారిగా అవ్వవలసిందే. ఈ సంస్కారం బ్రాహ్మణ పిల్లలైన మీదే. డబల్ రాజ్యం. స్వరాజ్యం మరియు భవిష్యత్తులో విశ్వరాజ్యం. బాప్‌దాదా చుట్టూ తిరుగుతూ పిల్లల యొక్క ఫలితాన్ని గమనిస్తున్నారు సదా స్వరాజ్యాధికారి అవ్వటంలో ఇప్పుడు ధ్యాస పెట్టాలి. రెండు కార్యాలు బాప్‌దాదా ఇచ్చారు, 1. ఈ రెండు నెలలు ఎంత వరకు స్వరాజ్యాధికారిగా ఉంటున్నాను? మీ ఫలితాన్ని మీరు చూసుకోవాలి మరియు దానితో పాటు 2. మనస్సు యొక్క నియంత్రణా శక్తి, పరిపాలనా శక్తి ద్వారా వ్యర్ధాన్ని సమాప్తి చేసుకోవాలి. దీంట్లో ఎవరైతే నెంబరు తీసుకుంటారో వారికి బాప్‌దాదా బహుమతి ఇస్తారు. ఇష్టమేనా? చేయాలి కదా! చేస్తారు కదా! చేతులూపండి. మంచిది.

బాప్‌దాదా ఈరోజు అందరి యొక్క స్నేహాన్ని స్వీకరించారు. అమృతవేళ అయితే వతనంలో కూడా చాలామంది పిల్లల యొక్క మెరుపు కనిపించింది. వతనంలో ఎడ్వాన్స్‌పార్టీ వారు కూడా ఈరోజు తమ మనస్సు యొక్క స్నేహాన్ని ఇచ్చేటందుకు, తీసుకునేటందుకు వచ్చారు. వారు ఇప్పుడు బాబాని అడుగుతున్నారు – ఆఖరుకి మా పాత్ర ఎంత వరకు? ఏమి జవాబు చెప్పమంటారు? మొదటి వరుసలోని చెప్పండి, ఏమి జవాబు చెప్పను? ఏమి చెప్పను? (జానకీదాదీ అన్నారు – మేము రెడీ) మీరు ఒక్కరే వెళ్తారా? ( అందరం వెళ్తాం) మీకు ప్రేమ ఉంది కదా, వదిలేసి రాజ్యం ఎలా చేస్తారు? (ఎడ్వాన్స్‌పార్టీ వారు మమ్మల్ని వదిలేసి ఎందుకు వెళ్ళిపోయారు) వారికి ఆ పాత్ర ఉంది. వారు వెళ్ళవలసిందే. కనుక ఇప్పుడు మీరు త్వరత్వరగా సంఘటన తయారుచేయడానికి ప్రయత్నించండి. రెండు నెలలకి ఏదైతే పని ఇచ్చానో అందరిచే ఈ పని చేయిస్తే, ఫలితాన్ని

Created by Universal Document Converter

తీసుకువస్తే త్వరగా అయిపోతుంది. (బాబాపై స్నేహంతో చేసేస్తాం) స్నేహం అయితే ఉంది, స్నేహంలో అందరు పాస్ అయిపోయారు. బాప్‌దాదా కూడా చూస్తున్నారు, స్నేహం అందరికీ ఉంది కానీ స్నేహంతో పాటు శక్తి కూడా కావాలి. దీని కోసం అమృతవేళను శక్తిశాలిగా చేస్కోండి. కూర్చుంటున్నారు, కూర్చుంటున్నందుకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ కూర్చునే వాయుమండలం శక్తిశాలిగా ఉండాలి. ఒకరు ఒకలా కూర్చుంటున్నారు, ఒకరు ఒకలా కూర్చుంటున్నారు. ఫోటో తీస్కుంటే మీకు మీకే తెలుస్తుంది మరేదో ఉండాలని. బాప్‌దాదా జ్వాలాముఖి యోగం గురించి చెప్పారు, దానిపై ఇప్పుడు మరింత లోతైన ధ్యాస పెట్టాలి. పురుషార్ధం అందరు చేస్తున్నారు కానీ పురుషార్ధం అనే మాట ముందు తీవ్ర అనే మాటను చేర్చండి. ఇప్పుడు బాప్‌దాదా ప్రతి బిడ్డకు రెండు నెలల సమయం ఇచ్చారు, దీంట్లో ఎంత ధ్యాస పెడతారో అంత బాప్‌దాదా కూడా అదనపు సహయోగాన్ని మీకిస్తారు. మనస్సుకి యజమాని, కాళ్ళు చేతులను ఎలా నడిపిస్తారో అలా మనస్సుని నడిపించండి. ఏది కావాలంటే అది చేస్తున్నారు కదా! ఇక్కడ కాదు, ఇక్కడ పెట్టాలి అని అనుకుంటే కాళ్ళు చేతులను అలా పెట్టగలుగుతున్నారు కదా అలాగే మనస్సుని అదుపు చేయండి. ఏది కావాలంటే ఆ సంకల్పాన్నే మనస్సు చేయాలి. రోజూ రాత్రి ఫలితాన్ని చూడండి – ఈరోజు మనస్సు యొక్క నియంత్రణా శక్తి ఎంత వరకు ఉంది అని. ఇప్పుడు త్వరత్వరగా వ్యర్ధాన్ని సమాప్తి చేయాలి. ఇప్పుడు సమర్ధంగా అయ్యి వాయుమండలంలో సమర్ధతాశక్తిని వ్యాపింపచేయండి. బాప్‌దాదా అయితే పిల్లల యొక్క దు:ఖం బాధలతో కూడిన పిలుపులు విని పిల్లల ద్వారా ఇప్పుడు త్వరగా సమాప్తి చేయించాలనుకుంటున్నారు. చెప్పాను కదా, పురుషార్ధం అందరు చేస్తున్నారు కానీ ఇప్పుడు తీవ్ర అనే మాటను కలపండి. చేయాల్సిందే, చేస్తాం, చూస్తాం... అని అనకూడదు.

ఈరోజు స్నేహదృశ్యాన్ని కూడా చూశారు. ప్రతి ఒక్కరి మనస్సులో ఎంతో ప్రేమ ఉంది కానీ ఎంత ప్రేమ ఉందో దాంతో పాటు అంత శక్తి కూడా కావాలి. ఇప్పుడు శక్తిని నింపుకోండి. ఎప్పుడైనా కానీ ఏ సోదరి అయినా కానీ మిమ్మల్ని కేవలం శక్తిగా కాదు, శివశక్తిగా భావించాలి. శివశక్తి అంటే బాబా తోడుగా ఉన్నారు. పాండవులతో పాండవపతి తోడుగా ఉన్నారు. అయితే ఇప్పుడు ఏమి చేస్తారు? బాప్‌దాదా చెప్పినట్లుగా పురుషార్ధానికి ముందు తీవ్ర అనే మాటను పెట్టండి. వాయుమండలాన్ని తయారుచేయండి. ఒకరికొకరు సహయోగియై ప్రతి ఒక్కరు మీ మీ స్థానాలలో ఉంటూ ఆ స్థానాన్ని శక్తిశాలిగా తయారుచేయండి. మీ తోటివారిని శక్తిశాలిగా చేయండి. అయితే ఏమి చేస్తారు ఇప్పుడు? నవీనత చేస్తారు కదా! నా బాబా అని అంటున్నారు, కనుక నా వలె తయారుకావాలి కదా! ప్రతి ఒక్కరు మీ మనస్సులో ధృడ సంకల్పం చేయండి, మంచి మంచి సంకల్పాలు చేస్తున్నారు, అమృతవేళ బాప్‌దాదా చూస్తున్నారు ఇది చేస్తాం, అది చేస్తాం అని మంచి మంచి సంకల్పాలు చేస్తున్నారు కానీ కర్మయోగి అయినప్పుడు, సంబంధ సంప్రదింపుల్లోకి వచ్చినప్పుడు తేడా వచ్చేస్తుంది. కర్మయోగి స్థితిపై ధ్యాస ఎక్కువ పెట్టాలి. మంచిది.అందరు సంతోషమే కదా! సంతోషం ఉందా? చూడండి, కొత్త కొత్తవారు కూడా ఎంతమంది వస్తున్నారో! కొత్తగా మొదటిసారిగా వచ్చినవారు చేతులెత్తండి. చూడండి, ఎంతమంది ఉన్నారు? క్లాసులో సగంమంది కొత్తవారు వచ్చారు. వచ్చినటువంటి కొత్త పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఆఖరి సమాప్తి సమయం కంటే ముందుగానే వచ్చారు కానీ ఎంత ఆలస్యంగా వచ్చారో

Created by Universal Document Converter

అంతగానే తీవ్ర పురుషార్థం చేయాలి. ఎందుకంటే ఈ కొద్ది సమయంలో మీరు పూర్తిగా 21జన్మల భవిష్యత్తు తయారుచేసుకోవాలి. ఇంత ధ్యాస పెట్టుకోవలసి ఉంటుంది. సమయాన్ని పొదుపు చేయాలి, సెకండు కూడా వ్యర్థంగా పోగొట్టకూడదు. తీవ్ర పురుషార్థిగా ఉండాలి. సాధారణ పురుషార్థం చేస్తే చేరుకోవటం కష్టం. అయినా కానీ బాప్‌దాదా వచ్చినటువంటి పిల్లలకు మనస్సుతో శుభాకాంక్షలు ఇస్తున్నారు, శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.

## ఇప్పుడు స్మృతి స్వరూప అనుభవం యొక్క అథార్టీ కలిగినవారిగా అవ్వండి, జ్వాలాముఖి యోగం ద్వారా అందరికీ లైట్ మైట్ కిరణాల యొక్క సహాయోగం ఇవ్వండి .....2-2-12

ఈరోజు బాప్‌దాదా తన ఎదురుగా ఉన్న లేదా నలువైపుల ఉన్న తన చిన్న ప్రపంచాన్ని చూసి హర్షిస్తున్నారు ఎందుకంటే ఈ ప్రపంచం చిన్నది కానీ అతి ప్రియమైనది, ఎందుకంటే ఈ ప్రపంచం యొక్క ఒకొక్క ఆత్మ శ్రేష్ఠాత్మ. కోట్లలో కొద్దిమంది ఆత్మలు. తండ్రి యొక్క వారసత్వానికి అధికారి ఆత్మలు. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను చూసి హర్షిస్తున్నారు ఈ ఒకొక్క బిడ్డ రాజా బిడ్డ అని. బాప్‌దాదా ప్రతి బిడ్డని స్వరాజ్యాధికారి మరియు విశ్వరాజ్యాధికారిగా తయారుచేశారు. ఈ సమయంలో అందరు స్వరాజ్యాధికారులు అంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలు మరియు కర్మేంద్రియాలకు రాజులు. కర్మేంద్రియాలకు వశులు కాదు, మనస్సుకి కూడా యజమానులు. ఈవిధంగా స్వయాన్ని మనస్సుకి యజమానిగా, సంస్కారాలకు యజమానిగా భావిస్తున్నారా? ఒకసారి మీరు మనస్సుకి యజమానిగా, మరోసారి మనస్సు మీకు యజమానిగా అవ్వటం లేదు కదా? నా మనస్సు అని అంటున్నారు కానీ నేను మనస్సు అని అనటం లేదు కదా! అంటే నాది అనే దానికి మీరు యజమానులు. పరిశీలించుకోండి, అప్పుడప్పుడు మనస్సు మీకు యజమానిగా అయిపోవటం లేదు కదా! ఎందుకంటే ఈ సమయంలో బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ స్వరాజ్యాధికారి అనే ఆసనంపై కూర్చోబెట్టారు. ఇప్పటి స్వరాజ్యాధికారులు మరియు భవిష్య రాజ్యం అయితే మీదే. డబల్ రాజ్యాధికారులు. బాప్‌దాదా చూస్తున్నారు, ప్రతి బిడ్డ స్వరాజ్యాధికారితో పాటు స్వమానధారి కూడా. కనుక నేను స్వమానధారి ఆత్మను, ఈ స్మృతిలో ఉంటే స్వమానాల యొక్క జాబితా మీ ముందుకి వస్తుంది. అనేక స్వమానాల మాల ఎదురుగా వస్తుంది కదా!

బాప్‌దాదా ప్రతి బిడ్డ మెడలో స్వమానాల మాల వేశారు. స్వమానం వింటూనే మీ ఎదురుగా కూడా మీ స్వమానం స్మృతిలోకి వచ్చింది కదా! గుర్తు చేస్కోండి, అనాది స్వరూపంలో మీ స్వమానం ఎంత గొప్పదో. అనాది స్వరూపంలోకి వెళ్ళిపోయారా? ప్రతి ఒక్కరి స్వమానం ఏమిటంటే బాబాతో పాటు మెరిసే ఆత్మగా ఉంటారు, బాబాతో పాటు ఉన్న కారణంగా విశేషంగా మెరుస్తూ కనిపిస్తున్నారు, చూస్తున్నారా? ఆకాశంలో కూడా కొన్ని నక్షత్రాలు విశేషంగా మెరుస్తూ ఉంటాయి కదా అలాగే మీరు కూడా బాబాతో పాటు ఉన్న కారణంగా మెరుస్తూ ఉన్న ఆత్మలు. గుర్తు వచ్చిందా, మీ అనాది స్వరూపం. సెకండులో మీ అనాది స్వరూపంలో స్థితులు కాగలుగుతున్నారా? ఇప్పుడు ఒక్క సెకండు ఆ అనాది స్వరూపంలో స్థితులవ్వండి. ఎంత నషా వస్తుంది! ఎందుకంటే

Created by Universal Document Converter

వెళ్ళండి, ఈ సృష్టిచక్రం యొక్క ఆదిలోకి వచ్చారు. డ్రిల్ చేయండి, సత్యయుగం యొక్క ఆదిలో మీ స్వరూపాన్ని చూడండి, ఎంత శ్రేష్ఠ సుఖ స్వరూపమో! మీ స్వరూపాన్ని చూస్తున్నారు కదా? ఏ రాజు అయినా, మహాత్మ అయినా, నేత అయినా ఇటువంటి సర్వప్రాప్తి స్వరూపాన్ని చూశారా? అయితే ఒక్క సెకండు మీ దేవతా స్వరూపంలో స్థితులవ్వండి. మీ స్వమానంలో మజా వస్తుంది కదా! మేమే దేవత ..... బాప్‌దాదా ఈ వ్యాయామాన్ని చేయిస్తున్నారు. ఆ తర్వాత కొంచెం క్రిందకి రండి, ఏ యుగం వచ్చింది? ద్వాపరయుగంలో మీది పూజ్య స్వమానం. పూజ్య స్వరూపం. మీ పూజ్య స్వరూపాన్ని చూస్తున్నారా? అందరు ఎంతగా భావనతో నియమపూర్వకంగా పూజిస్తారో! ఇటువంటి నియమపూర్వక పూజ మరెవ్వరికీ జరగదు. ధర్మపితలు వచ్చారు, గురువులు తయారయ్యారు, నేతలు అయ్యారు, అభినేతలుగా కూడా అయ్యారు కానీ నియమపూర్వకంగా వారెవ్వరికీ పూజ జరగదు. అయితే మీ స్వమానాన్ని చూశారా, అనుభవం చేసుకున్నారా? ఇప్పుడు సంగమయుగానికి రండి, అందరు చక్రం త్రిప్పుతున్నారా? వెనుక ఉన్నవారు త్రిప్పుతున్నారా? చేతులెత్తండి. మీ స్వమానాన్ని చూడండి ఎందుకంటే మీరు స్వరాజ్యాధికారులు కదా! సంగమయుగంలో స్వయం భగవంతుడు మీ జీవితంలో స్వయం యజమాని తన పిల్లలలో పవిత్రత యొక్క విశేషత నింపుతారు. పవిత్రతయే సర్వ అవినాశి సుఖాల ఖజానా. ఆవిధంగా తయారుచేసేవారు ఎవరు? స్వయంగా భగవంతుడు. ఇప్పుడు కూడా ప్రత్యక్ష రుజువుగా బాబా నుండి మీకు పవిత్రత యొక్క వారసత్వం లభించింది. ఇప్పుడు పరిశీలించుకోండి - పవిత్రత సర్వప్రాప్తులకు ఆధారం, పవిత్రత ద్వారా మీరందరు మాస్టర్ సర్వశక్తివంతులయ్యారు. అయితే పరిశీలించుకోండి - సర్వశక్తులు ప్రాప్తించాయా? కొంతమంది పిల్లలు అంటున్నారు - బాబా అయితే సర్వశక్తులను ఇచ్చారు కానీ కొన్ని సమయాలలో ఏ శక్తి కావాలో ఆ శక్తి కొంచెం సమయం తర్వాత వస్తుంది, ఆ విషయం సమాప్తి అయిపోయిన తర్వాత వస్తుంది అంటున్నారు. దీనికి కారణం ఏమిటి? బాబా అయితే వరదానంగా ఇచ్చిరు కానీ సమయానికి రావటం లేదు దీనికి కారణం ఏమిటి? మాస్టర్ సర్వశక్తివాన్ అనే సీట్‌పై ఉండటం లేదు. ఎవరైనా కానీ సీట్‌లో కూర్చుని చెప్పేవారి ఆజ్ఞనే పాటిస్తారు. అలాగే మీరు కూడా ఎప్పుడైనా ఏ శక్తినైనా ఆజ్ఞాపిస్తున్నప్పుడు మొదట నేను స్మృతి అనే సీట్‌పై ఉన్నానా అని చూడండి. స్వమానం అనే సీట్‌పై ఉన్నారా? స్మృతి అనే సీట్‌పై స్థితులవ్వండి అప్పుడు సర్వశక్తులు మీ దగ్గరకి రావడానికి బంధింపబడి ఉంటాయి. ఎందుకంటే సర్వశక్తివంతుడైన బాబా మిమ్మల్ని మాస్టర్ సర్వశక్తివంతులుగా తయారుచేశారు. అయితే ఇంత శక్తిశాలి స్వమానధారియై నడుస్తున్నారు కదా? మీ స్వమానాన్ని చూశారా? సంగమయుగం తర్వాత ఎక్కడికి వెళ్తారు? తిరుగు ప్రయాణం చేస్తారు కదా. అందువలనే బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ప్రతి ఒక్కరు రోజంతటిలో ఈ వ్యాయామం చేస్తూ ఉండాలని. సమయం తీసి మాటిమాటికి ఈ స్వమానాల మాల వేసుకోవటం ద్వారా, అనుభవం చేసుకోవటం ద్వారా స్వమానాలు మీ ఆజ్ఞానుసారం నడవకుండా ఉండవు ఎందుకంటే బాప్‌దాదా మిమ్మల్ని స్వరాజ్యాధికారిగా తయారుచేశారు. కేవలం సీట్‌పై సెట్ అయ్యి ఉండండి.

బాప్‌దాదా చూశారు, అందరు ధ్యాస పెడుతున్నారు కానీ నియమానుసారంగా మీ దినచర్యను సెట్ చేస్కోండి. మధ్యమధ్యలో మీ ఈ స్వమానాల స్మృతి స్వరూపంలో స్థితులవ్వండి. ఎలాగైతే ట్రాఫిక్ కంట్రోల్ ఏమిటి? చేస్తున్నారో అలాగే మధ్యమధ్యలో సమయం తీసి ఆదికాలం

Created by Universal Document Converter

నుండి తిరుగుప్రయాణం వరకు గల ఈ స్వమానాలను స్మృతి చేయండి. నడుస్తూ తిరుగుతూ కూడా ఇది చేయవచ్చు ఎందుకంటే మనస్సుని సీట్‌పై కూర్చోబెట్టాలి. బాప్‌దాదా చూశారు, ఇంతకు ముందు కూడా చెప్పారు, యోగం అందరు చేస్తున్నారు కానీ ఇప్పుడు ఏది అవసరం? సమయం యొక్క పరిస్థితులను చూసి ఇంతకు ముందు కూడా చెప్పాను, ఇప్పుడు జ్వాలాముఖి యోగం అవసరం. దీని ద్వారా రెండు పనులు అవుతాయి. 1. మీ పాత సంస్కారాల సంస్కారం అయిపోతుంది, ఇప్పుడు మీ సంస్కారాలను చంపుతున్నారు కానీ కాల్చటం లేదు. చంపిన తర్వాత కూడా అప్పుడప్పుడు అవి మేల్కొంటున్నాయి. రావణుడిని కేవలం చంపలేదు, కాల్చారు. అదేవిధంగా మీరు కూడా మీ పాత సంస్కారాలను అవే మధ్యమధ్యలో తీవ్రపురుషార్ధంలో లోటు తీసుకువస్తున్నాయి వాటిని కాల్చటం కోసం జ్వాలాముఖి యోగం అవసరం. ఇది స్వయం కోసం. 2. జ్వాలాముఖి యోగం ద్వారా మీరు లైట్, మైట్ రూపంలో ఉంటారు కనుక ఇతరులకు కూడా సహయోగాన్ని ఇవ్వగలరు. అయితే ఇప్పుడు అందరు యోగాన్ని జ్వాలాముఖి యోగంలోకి పరివర్తన చేశారా? సమయానుసారం ఇప్పుడు ఆత్మలకు మీ సహయోగం అవసరం. అమృతవేళ బాప్‌దాదా పిల్లలందరికీ స్నేహాన్నిస్తారు.

బాప్‌దాదా చూస్తున్నారు, లక్ష్యం అయితే చాలా మంచిగా పెట్టుకుంటున్నారు, ధైర్యం కూడా పెట్టుకుంటున్నారు కానీ రోజంతా అదే ధ్యాసలో ఉండాలి. ఎలాగైతే అమృతవేళలో ఉంటున్నారు, మరలా అది తక్కువ అయిపోతుంది. కారణం ఏమై ఉంటుంది? కర్మలో పడిపోతున్నారు, కర్మయెగియై కర్మ చేయటంలో తేడా వచ్చేస్తుంది. మీరు కేవలం యోగం చేసేవారు కాదు, యోగిజీవితం కలిగిన వారు. జీవితం అంటే సదా ఉంటుంది, అప్పుడప్పుడు కాదు. అయితే బాప్‌దాదా ఇప్పుడు ఏమి కోరుకుంటున్నారు? ప్రేమలో అయితే చాలామంది పాస్ అయిపోయారు, ప్రేమ అనే సబ్జక్టులో బాప్‌దాదా చూశారు, ఎక్కువమంది నా బాబా, నా బాబా అనుకుంటూ బాబాతో ప్రేమను అనుభవం చేసుకుంటున్నారు. ప్రేమలో అయితే చాలామంది పాస్ అయ్యారు, ఇప్పుడు దేనిలో పాస్ అవ్వాలి? బాబా సమానంగా అవ్వటంలో. అందరు ఏమి కోరుకుంటున్నారు? బాబా సమానంగా అవ్వాలా లేక బాబా, బాబాలాగే ఉంటారా? మీరు పిల్లలు కనుక తండ్రి సమానంగా అవ్వాలి కదా! ప్రేమ అంటే ప్రేమించినవారు ఏది చెప్తే అది చేయాలి. అయితే అందరు బాబాకి ప్రియమైనవారు కదా, బాబాకి మీతో ప్రేమ ఉంది, దీంట్లో చేతులెత్తండి. ప్రేమ ఉంది, మంచిది. ప్రేమ ఉందా? ఇప్పుడు బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఎలాగైతే ప్రేమ ఉందో అలాగే నేను బాబా సమానంగా అవ్వవలసిందే అనే లక్ష్యం పెట్టుకోండి. దీనికి చేతులెత్తండి. నిశ్చయం పెట్టుకుంటున్నారు, చేతులైతే బాగా ఎత్తుతున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు.

బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఒకొక్క బిడ్డ ముఖం మరియు నడవడికలో సంతోషవంతంగా మరియు అదృష్టవంతులుగా కనిపించాలి. ఎందుకంటే సమయానుసారం ఇప్పుడు మీ ముఖం చాలా సేవ చేస్తుంది. అవసరం ఉంటుంది. దీనికోసం బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఇప్పటి నుండి లక్ష్యం పెట్టుకోండి. ఎలాగైతే ఇప్పుడు 75 సం॥ల ఉత్సవం కారణంగా అందరికీ సేవ చేయాలనే ఉల్లాసం వచ్చిందో అలాగే ఉల్లాసవంతమైన ముఖంతో సేవ చేయాలి ఎందుకంటే రోజురోజుకీ ప్రమాదకర సమయం రానున్నది అటువంటి సమయంలో మీ ముఖం ఆత్మలను సంతోషపరచాలి.

Created by Universal Document Converter

బాప్‌దాదా ఈరోజు అమృతవేళ నలువైపుల చుట్టు తిరిగారు, అయితే ఏమి చూశారు? అమృతవేళ అందరు ఆసక్తిగా యోగంలో కూర్చుంటున్నారు, కానీ అన్నింటికంటే గొప్ప అథార్టీ అనుభవం యొక్క అథార్టీ. కూర్చుంటున్నారు కానీ అనుభవం యొక్క అథార్టీ ఉండాలి, స్మృతిలో కూర్చుంటున్నారు కానీ స్మృతి స్వరూపం యొక్క అనుభవమవ్వాలి. అనుభవం యొక్క అథార్టీ యొక్క ఆనందం కొద్ది సమయమే ఉంటుంది. నేను బాప్‌దాదా యొక్క సింహాసనాధికారిని అని ఆలోచిస్తున్నారు కానీ స్వరూపంగా అవ్వటం, అనుభవీమూర్తులుగా అవ్వటం, అనుభవంలో లీనం అవ్వటంలో ఇప్పుడు ఇంకా ముందుకి వెళ్ళాలి ఎందుకంటే అనుభవం అనేది అన్నింటికంటే గొప్ప అథార్టీ. స్మృతి స్వరూపంగా ఉండడాన్నే అనుభవం అని అంటారు. కనుక అనుభవంలో లీనం అయిపోవాలి ఏ స్వరూపాన్ని స్మృతిలో ఉంచుకుంటున్నారో ఆ స్వరూపం యొక్క అనుభూతిలో ఉండాలి. ఇది మరింత అవసరం ఎందుకంటే అనుభవాన్ని ఎప్పుడూ మర్చిపోరు. ఎవరికైనా కానీ మీరు ఎవరొకరి అనుభవం ద్వారా చెప్పడానికి ప్రయత్నిస్తారు కదా ఎందుకంటే అనుభవం యొక్క ప్రభావం పడుతుంది కనుక. అలాగే స్వయానికి ఏ స్వరూపాన్ని స్మృతిలో ఉంచుకుంటున్నారో ఆ స్వరూపం యొక్క అనుభూతిలో లీనమైపోవాలి. అనుభవం అనేది మీ పురుషార్థంలో చాలా సహాయపడ్తుంది. అనుభవం యొక్క అథార్టీలో నెంబరువారీగా ఉన్నట్లు బాప్‌దాదా చూశారు. కనుక ఇప్పుడు అనుభవం యొక్క అథార్టీ యొక్క అభ్యాసంపై మరింత ధ్యాస పెట్టండి. అనుభవ స్వరూపం యొక్క స్థితిలో సదా లీనమై ఉండేవారి ముఖం, నడవడిక సేవ చేస్తుంది.

ఈరోజు బాప్‌దాదా తన పిల్లల యొక్క రికార్ట్ చూస్తున్నారు. 1. జ్వాలారూపి యోగంపై మరింత ధ్యాస పెట్టండి, దీని వలన స్వభావ సంస్కారాల పరివర్తనలో సహయోగం లభిస్తుంది. ఇది నా సంస్కారం అని మీరు ఏదైతే చెప్తున్నారో ఆ సంస్కారం మధ్యమధ్యలో తన కార్యం తను చేస్తుంది. కానీ బాప్‌దాదా ఒక విషయం గురించి సంతోషంగా ఉన్నారు, అది ఏమిటి? ఏ విషయం గురించి బాప్‌దాదా సంతోషంగా ఉన్నారో తెలుసా? తెలుసా? ప్రస్తుత మురళీలు వింటూ పిల్లలు తమ దినచర్యపై ధ్యాస పెట్టడం బాప్‌దాదా చూశారు. ధ్యాస పెరిగితే ఆందోళన చెందే సంస్కారం తగ్గిపోతుంది. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు ఎప్పుడైనా టెంక్షన్ వస్తుంటే దానికి ముందు 'అ' అనే అక్షరాన్ని కలపండి. 'అ' కలిపితే అటెంక్షన్ అయ్యింది కదా! అందరు వెళ్ళవలసిందే. ఈ ప్రతిజ్ఞ అయితే పక్కా కదా. వెంట వెళ్తాం, వెంట రాజ్యం చేస్తాం. అయితే అందరు సంతోషమేనా? లేక అప్పుడప్పుడు సంతోషమా? మేము సదా సంతోషం, అప్పుడప్పుడు కాదు, ఎల్లప్పుడూ సంతోషం అనేవారు ఆలోచించుకుని చేతులెత్తండి. సంతోషం అనేది మీది. మీ వస్తువు ఎందుకు పోతుంది? అయితే ఇప్పుడు ఏమి చేస్తారు? ముందుకి వెళ్ళవలసిందే. ఇప్పుడు ఇక ముందు ఏమి చేస్తారు?

ప్రతి సెంటరు నిర్విఘ్నంగా, వ్యర్థ సంకల్పాల రహితంగా అవుతుందా? అవుతుందా? లేక దీనికోసం సమయం కావాలా? మా సెంటరు నిర్విఘ్న సెంటర్ అని ఇప్పటి వరకు బాప్‌దాదా దగ్గరకి ఏ సెంటరు నుండి రిపోర్ట్ రాలేదు. కేవలం స్వయమే కానీ మీతో పాటు ఉండేవారు కూడా నిర్విఘ్నంగా ఉండాలి. ఆ సమయం కూడా వస్తుంది. అలా జరుగుతుంది ఎందుకంటే తయారవ్వవలసింది పిల్లలే కదా! ఎవరొకరు ఉదాహరణగా వస్తే వెనుక ఉన్నవారు కూడా తీవ్రపురుషార్థియై ముందుకి వెళ్తారు కానీ ఎక్కువగా మీరే ముందుకి వెళ్ళాలి. బాప్‌దాదా చూశారు,

Created by Universal Document Converter

ఎక్కువమందికి మురళీతో ప్రేమ ఉంది కానీ ఎలాగైతే జగదాంబ ప్రత్యక్ష జీవితంలో చూపించారు కదా, బాబా ఏదైతే చెప్పారో అది చేయాల్సిందే, లక్ష్యం పెట్టుకున్నారు మరియు పురుషార్థంపై ధ్యాస ఉంచారు. ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళ్ళిన మీ దాదీ, దీదీలు కూడా ధ్యాస పెట్టారు కదా, వారిప్పుడు మీ కోసం ఎదురుచూస్తున్నారు. సమాప్తి ద్వారాన్ని ఎప్పుడు తెరుస్తారు అని వారు అడుగుతున్నారు. ఒకరిద్దరు అయితే తెరవరు కదా. ఇప్పుడు పురుషార్థం చేయండి. ద్వారం తెరిచే సమయాన్ని సమీపంగా తీసుకురండి. సంపన్నంగా అవ్వటం అంటే సమీపంగా తీసుకురావటం.

మంచిది, నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా మనస్పూర్వక స్నేహాన్నిస్తున్నారు. దాంతో పాటు బాప్‌దాదా రెండు నెలల కోసం ఏదైతే కార్యం ఇచ్చారో దానిని కూడా స్మృతి ఇప్పిస్తున్నారు. ఎందుకు? చాలా వరకు ఈ వ్యర్థ సంకల్పాలు పురుషార్థాన్ని తీవ్రానికి బదులు సాధారణంగా చేసేస్తున్నాయి అందువలన నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులతో పాటు ఇది కూడా స్మృతి ఇప్పిస్తున్నారు - ఇప్పటి సంగమయుగి సమయం ఎంత శ్రేష్ఠ సౌభాగ్యవంతమైనది! ఈ సంగమయుగ సమయంలోనే సర్వ ఖజానాలు బాబా నుండి ప్రాప్తిస్తాయి. సంగమయుగం యొక్క ఒకొక్క సెకను మహాన్ అందువలన సంగమయుగి సమయం యొక్క విలువను మీ బుద్ధిలో ఉంచుకోండి. సంగమయుగంలో ఒక్క సెకను ఎంత ప్రాప్తినిస్తుంది! మీకు ఏమి లభించింది అని ఎవరైనా మిమ్మల్ని అడిగితే ఏమి జవాబు చెప్తారు? బ్రాహ్మణులైన మా మనస్సులో అప్రాప్తి ఏదీ లేదు, పొందవలసిందేదో పొందాము అంటారు. ఇప్పుడు దానిని కార్యంలో ఉపయోగిస్తూ తీవ్ర పురుషార్థియై సమయాన్ని సమీపంగా తీసుకురండి. మంచిది. బాప్‌దాదా చూస్తున్నారు, అందరికీ ఉల్లాసం కూడా వస్తుంది మరియు ఇక ముందు ఉల్లాసాన్ని పెంచుకుంటూ వెళ్ళండి. మంచిది.

## ఇంటి ద్వారం తెరిచేటందుకు బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా దేహాభిమానం యొక్క నేను అనేది త్యాగం చేయండి, జన్మదినోత్సవమున దృఢత ద్వారా చెప్పటం మరియు చేయుటం ఒకేవిధంగా చేసుకుని సఫలతామూర్తి అవ్వండి.....19-2-12

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూసి హర్షిస్తున్నారు. నలువైపుల నుండి అందరి మనస్సుల నుండి ఓహో బాబా ఓహో! అనే మాట వస్తూ ఉంది. మరియు బాబా మనస్సు నుండి ఓహో పిల్లలూ ఓహో! అనే మాట వస్తూ ఉంది. ఈరోజు అందరు ఉత్సాహ ఉల్లాసాలతో దివ్యజన్మను సంతోషంగా జరుపుకుంటున్నారు. ఈరోజు పిల్లలు సంతోషంగా జరుపుకుంటున్నారు మరియు తండ్రి కూడా పిల్లల సంతోషాన్ని జరుపుకుంటున్నారు. ఈరోజు విచిత్ర జయంతి యొక్క రోజు. తండ్రి మరియు పిల్లల కలిసి దివ్యజన్మ తీసుకున్న రోజు. మీరందరు శుభాకాంక్షలు ఇస్తున్నారు కూడా మరియు తీసుకుంటున్నారు కూడా. ఎందుకంటే బాబా జన్మ తీసుకున్నదే యజ్ఞాన్ని రచించేటందుకు. యజ్ఞానికి బ్రాహ్మణ పిల్లలే కావాలి. కనుక తండ్రి మరియు పిల్లలు కలిసి జన్మించిన జయంతి ఇది ఒక్కటే. అందువలన ఈ శివజయంతిని వజ్రతుల్య జయంతి అని

Created by Universal Document Converter

అంటారు. బాప్‌దాదా చూస్తున్నారు ఒకొక్క బిడ్డ ఎంత స్నేహంతో శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారో అని. మరియు బాబా కూడా ఇవ్వడానికే వచ్చారు. ఈ జయంతి అతి స్నేహజయంతి. స్నేహి పిల్లలు, స్నేహి తండ్రి మరియు స్నేహిజయంతి.

నలువైపుల దేశవిదేశాల పిల్లలందరి యొక్క స్నేహం బాప్‌దాదాకి చేరుకుంటూ ఉంది. బాబా ఒకొక్క స్నేహి బిడ్డకు పదమాపద స్నేహపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ స్నేహం ప్రతి బిడ్డను సహజ కర్మయోగిగా తయారుచేసేది. ఈ స్నేహం సదా సహజంగా తయారుచేసేది. శక్తిశాలిగా తయారుచేసేది. బాప్‌దాదా ఒక్కరి జన్మదినోత్సవమే కాదు ఎందుకంటే బాబా సదా పిల్లల వెంటే ఉండేవారు. వెంట ఉంటాం, వెంట వెళ్తాం, వెంట రాజ్యం చేస్తాం. మీ అందరి ప్రతిజ్ఞ ఇదే కదా! వెంట ఉండాలి, వెంట ఎగరాలి మరియు వెంట రాజ్యం చేయాలి.

ఈరోజు బాప్‌దాదాకి విశేషంగా మీ భక్తులు కూడా స్మృతి వస్తున్నారు. ఎందుకంటే మీ భక్తులు మీరు చేసినవాటిని చాలా మంచిగా కాపీ చేశారు. ఎందుకంటే పరంధామం నుండి ద్వాపరయుగంలో మొట్టమొదటగా వచ్చారు. మొదటి జన్మ సదా సతోప్రధానంగా ఉంటుంది అందువలన వారు చాలా మంచిగా కాపీ చేశారు. కనుక ఈరోజు పిల్లలతో పాటు మీ భక్తులు కూడా స్మృతి వస్తున్నారు. వతనంలో అయితే ఈరోజు అమృతవేళ నుండి చాలామంది పిల్లల వెలుగు ఉంది. ప్రతి ఒక్కరు అనుకుంటున్నారు – నేను బాప్‌దాదాకి నా శుభాకాంక్షలను తెలపాలని మరియు బాప్‌దాదా కూడా ప్రతి ఒక్కరి శుభాకాంక్షలను అతి స్నేహంతో స్వీకరించారు. వతనంలో ఈరోజు ఈ మేళా జరిగింది. ఒకవైపు పిల్లలైన మీరు, మరోవైపు ఎడ్వాన్స్‌గా వెళ్ళిపోయిన మీ తోటివారు కూడా వచ్చారు. బాప్‌దాదా చూశారు మీ దాదీలు మరియు అనన్య అన్నయ్యల జాబితా చాలా పెద్దది. ఒకొక్క దాదీ బాప్‌దాదాకి శుభాకాంక్షలు ఇచ్చారు మరియు వెనువెంట భాగ్యవంత పిల్లలైన మీ అందరికీ కూడా శుభాకాంక్షలు ఇచ్చారు. వతనంలో ఈరోజు శుభాకాంక్షల మేళా. ఎడ్వాన్స్‌పార్టీ యొక్క విశేష దాదీలు మరియు అన్నయ్యలు విశేషంగా నిమిత్తంగా తమతో పాటు ఉండే ఆత్మలను స్మృతి చేసుకుంటూ చాలా మనస్పూర్వకంగా శుభాకాంక్షలు ఇచ్చారు. కనుక మీ అందరికీ బాప్‌దాదా వారందరి తరపున శుభాకాంక్షలను ఇస్తున్నారు. స్వీకరించారా? విశేష అక్కయ్యలు మరియు అన్నయ్యలందరి విశేష మాట ఏమిటంటే ఇంటి ద్వారం ఎప్పుడు తెరుస్తారు? విశేషంగా దాదీ, దీదీ ఏమంటున్నారంటే మా సఖిలకు, అన్నయ్యలకు మా తరపున చెప్పండి – ఇంటికి వెళ్ళేటందుకు ఏ తారీఖుని నిర్ణయించారు? అందరు కలిసే వెళ్తారు కదా! వేర్వేరుగా వెళ్ళరు కదా? ద్వారాన్ని తెరిచేటందుకు అందరు కలిసి హాజరవుతారు, కనుక వారు తారీఖు అడుగుతున్నారు. బాప్‌దాదా నవ్వుకున్నారు, ఎందుకంటే బాబా కూడా అనుకుంటున్నారు – ఇప్పుడు ఇంటి ద్వారాన్ని తెరిచేటందుకు పిల్లలందరికీ బేహద్ వైరాగ్యవృత్తి కావాలి. ద్వారం తెరిచే తాళంచెవి ఇదే. బాప్‌దాదా సదా చెప్తూనే ఉంటున్నారు, బేహద్ వైరాగిగా అయ్యి, వ్యర్థ సంకల్పం మరియు వ్యర్థ సమయాన్ని త్వరత్వరగా త్యాగం చేయాలి. బేహద్ వైరాగిగా అవ్వాలి ఎందుకంటే బాప్‌దాదా చూశారు, అన్నింటికంటే పెద్ద విఘ్నం దేహాభిమానం. ఈ దేహాభిమానాన్ని త్యాగం చేయాలి, నడుస్తూ తిరుగుతూ దేహీఅభిమానిగా అవ్వాలి ఇదే బేహద్‌వైరాగ్యం.

అందరు నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా అని అంటున్నారు. నా బాబా అని మనస్సుతో అంటున్నారు. దేహాభిమానం అనేది నేను అనే రూపంలో వస్తుంది. బాబా సదా

Created by Universal Document Converter

చెప్తారు - నేను ఏదైతే చేస్తానో చెప్తానో అదే సరైనది... ఇలా నేను అనే భావం వస్తుంది. నేను ఆత్మను, ఇది నా శరీరం ఇది సాధారణమైనది. రెండవది లోతైన నేను అనే భావం. నేను ఇది చేశాను, నేను ఇది చేయగలను, నేనే సత్యం... ఇది లోతైన నేను అనే భావం, దీనిని సమాప్తి చేయండి. దేహాభిమానం ఈ రూపంలో వస్తుంది. కనుక ఈరోజు బాప్‌దాదా చెప్తున్నారు - బాబా ఇచ్చిన విశేషతను నాదిగా భావించి నేను అనే భావంలోకి రావడాన్ని సమాప్తి చేయండి. చూడండి, స్మృతిచిహ్నం ఏదైతే తయారుచేశారో దానిలో కూడా బలి ఇచ్చేటప్పుడు స్వయాన్ని బలి ఇవ్వరు, ఎవరిని బలి ఇస్తారు? మేకను బలి ఇస్తారు. మేకనే ఎందుకు ఎంచుకున్నారు? ఎందుకంటే మేక మే మే అని అంటుంది. భక్తులు చాలా మంచిగా అనుసరించారు. కనుక ఈరోజు ఈ దేహాభిమానం యొక్క నేను అనే భావాన్ని పురుషార్థం చేసి సమాప్తి చేయగలరా? జన్మదినోత్సవానికి వచ్చారు కనుక బాబాకి ఏదొక బహుమతి ఇస్తారు కదా! బాబాకి ఇతర బహుమతులు ఏమీ వద్దు, ఈ లోతైన నేను అనే బావాన్ని ఈ జన్మదినోత్సవ సందర్భంగా బాబాకి బహుమతిగా ఇచ్చేయండి. ఇవ్వగలరా? ఇవ్వాలా? ధైర్యం ఉందా? ఉందా ధైర్యం? చేతులెత్తండి. చేతులెత్తి సంతోషం చేసేశారు. చేయి ఎత్తారంటే బహుమతి ఇచ్చినట్లే కదా! ఇచ్చిన బహుమతిని ఎవరైనా వెనక్కి తీసుకుంటారా? కొంతమంది పిల్లలు అంటున్నారు బాబా మేము వద్దనుకుంటున్నాం కానీ వచ్చేస్తుంది అని. ఆలోచించండి, ఇచ్చేసిన వస్తువు ఒకవేళ తిరిగి మీ దగ్గరకి వస్తే మీ దగ్గర ఉంచుకుంటారా? ఒకవేళ మీరు మనస్సుతో ఇచ్చేసి ఉంటే, ఒకవేళ తిరిగి వచ్చినా కానీ, మీ దగ్గర ఉంచుకుంటారా? కారణం ఏమిటి? బాబాపై ప్రేమ ఉంది కదా, ప్రేమ కారణంగా బాబా ఏదైతే చెప్పారో అది చేయాలనుకుంటున్నారు, ఈ రిజల్ట్ బాప్‌దాదా దగ్గరకి వస్తుంది కూడా కానీ ధృడత తక్కువ ఉంది, ధృడతను ఉపయోగించండి. సంకల్పం చేస్తున్నారు కానీ 1. సంకల్పం చేయటం 2. ధృడ సంకల్పం చేయటం. చేసిన సంకల్పంలో మాటిమాటికీ ధృడతను తీసుకురావాలి, ఈ ధ్యాస తక్కువ ఉంది. ధృడత సఫలతకు తాళంచెవి. కనుక ఈరోజు ఏమి చేస్తారు? సంకల్పం చేస్తారా లేక ధృడ సంకల్పం చేస్తారా? ఒకవేళ మీకు ధృడ సంకల్పం ఉంటే దానికి గుర్తు దృడత సఫలతకు తాళంచెవి. తాళంచెవి వాడటంలో లోటు వస్తుంది అందువలనే సంపూర్ణ సఫలత లభించటం లేదు.

ఈరోజు పిల్లల జన్మదినోత్సవం మరియు తండ్రి జన్మదినోత్సవం కూడా. ఈరోజు విశేషమైన రోజు కదా! కల్పం మొత్తంలో తండ్రి మరియు పిల్లలు ఒకే సమయంలో జన్మించటమే ఈ జన్మదినోత్సవం యొక్క విశేషత. ఈరోజు బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ప్రతి బిడ్డ ఈరోజు తమ మనస్సులో ధృడతను తీసుకువచ్చి ఈ ధృడ సంకల్ప చేయాలి - మేము సంకల్పాన్ని, సమయాన్ని వ్యర్థం చేయము అని, ఎందుకంటే ధ్యాసగా పరిశీలించుకుంటే రోజంతటిలో మధ్యమధ్యలో సంకల్పం మరియు సమయం వ్యర్థంగా వెళ్తున్నాయి. బాప్‌దాదా అందరి రిజిష్టర్ చూస్తారు కదా! వ్యర్థం నుండి రక్షించాలి అంటే సమాప్తి సమయాన్ని సమీపంగా తీసుకురావటం. తయారేనా? వచ్చేస్తుంది, ఏమి చేయము అని అంటారా? వ్యర్థం పని రావటం, మీ పని ఏమిటి? దానిని కూర్చోబెట్టటమా? కూర్చోబెడుతున్నారు అందుకే అది కూడా తన ఇల్లు కట్టుకుటుంది. దృడత లేదు అని అది కూడా అర్థంచేసుకుంది, అందువలన ఈరోజు ఈ స్నేహరోజున అందరి మనస్సులో ఏమి ఉంది? ఈరోజు అమృతవేళ నుండి మనస్సులో మాటిమాటికి ఏమి వస్తుంది? నా బాబా, నా బాబా, నా బాబా. బాబా మనస్సులో కూడా నా పిల్లలు, నా పిల్లలు, నా పిల్లలు.

Created by Universal Document Converter

ఎక్కువమంది పిల్లలు బాబా స్మృతిలో ఉన్నారు. రోజు యొక్క ప్రభావం ఉంది, బాప్‌దాదా గమనించారు. స్నేహరోజు అయిన కారణంగా మాటిమాటికీ అందరికీ నా బాబా, నా బాబా అని ఎక్కువ సమయం స్మృతి ఉంది. ఉందా? చేతులెత్తండి. ఈరోజు గురించి అడుగుతున్నాను. నా బాబా అని గుర్తు ఉందా? మరేదైనా గుర్తుందా? లేదు. చాలా మంచిది. రోజూ మాటిమాటికీ పరిశీలించుకోండి, సంగమయుగంలో ప్రతి రోజు బాబా యొక్క స్నేహ రోజు. ఈరోజు విశేష రోజు అయిన కారణంగా ఎక్కువ బాబా స్మృతి ఉంది కదా! ఇదేవిధంగా సంగమయుగం యొక్క ఒకొక్క రోజు ఎంత గొప్పదో అమృతవేళ సదా స్మృతిలో ఉంచుకోండి. ఈ చిన్న జన్మలో 21జన్మల ప్రాప్తి గ్యారంటీ. ఒకొక్క రోజుకి ఎంత గొప్పతనం ఉంది? ఎక్కడ 21 జన్మలు మరియు ఎక్కడ ఈ చిన్న ఒక్క జన్మ!

ఈరోజు బాప్‌దాదా పిల్లలైన మీ నుండి ఇదే జన్మదిన బహుమతి కావాలనుకుంటున్నారు. ఇస్తారా బహుమతి? ఇస్తారా? చేతులెత్తండి! ధృఢ నిశ్చయం అనే చేతిని. చూస్తాం, చేస్తాం అని కాదు, ఏది ఏమైనా కానీ త్యాగమంటే త్యాగమే. ఇది త్యాగం కాదు, భాగ్యం. ఈరోజు గొప్పరోజు కదా, సరిగ్గా చేతులెత్తారు కదా! ఇప్పటి నుండి మీ ముఖంలో వ్యర్థం యొక్క సమాప్తి మరియు సదా స్మృతి స్వరూపం యొక్క మెరుపు కనిపించాలి. ఇలాంటి ముఖం మరియు నడవడిక కూడా సేవ చేస్తుంది. ఇప్పుడు ఉపన్యాసాల యొక్క ప్రభావం ఎక్కువ. ఉపన్యాసం చాలా మంచిగా చెప్తున్నారు, బాప్‌దాదాకి సంతోషం కానీ రోజురోజుకీ ఇప్పుడెలాగైతే ఉపన్యాసాల ద్వారా, వాణి ద్వారా సేవ యొక్క ఉల్లాసం మంచిగా పెట్టుకున్నారు మరియు సఫలత పొందారో అలాగే ఇప్పటి సమయానుసారంగా మీ ముఖం మరియు నడవడిక ద్వారా ఎక్కువ సేవ జరుగుతుంది. దీనిని అభ్యసించండి. ఉపన్యాసాల అభ్యాసం చేసి చేసి తెలివైనవారు అయిపోయారు కదా! అదేవిధంగా ఇప్పుడు ముఖం మరియు నడవడిక ద్వారా కొందరికి సంతోషం యొక్క వరదానం ఇవ్వండి, ఈ అభ్యాసం చేయండి, ఎందుకంటే సమయం తక్కువ లభిస్తుంది అందువలన సమయం మరియు సంకల్పానికి గొప్పతనం ఇస్తూ ముందుకి వెళ్తూ ఉండండి. అన్నీ అకస్మాత్తుగా జరుగుతాయి, జన్మదినం అయితే గుర్తుంటుంది కదా! జన్మదినానికి రావాలి, రావాలి అని ఎంత సమయం గుర్తు చేశారు? బాప్‌దాదా రావాలి, రావాలి, కలుసుకోవాలి ఇలా ఎంత సమయం నుండి గుర్తు పెట్టుకున్నారు? ధృడత ద్వారా వ్యర్ధ సమయం మరియు సంకల్పాలను సమాప్తి చేయాలి అని ఇప్పుడు సంకల్పం చేయండి. నా బాబా, నా బాబా అని మనస్సులో లీనం చేసుకోవాలి, అనటం వేరే విషయం, కానీ మనస్సులో లీనం చేసుకోవాలి. మనస్సులోని విషయాన్ని ఎప్పుడూ మర్చిపోరు. నోటి మాటలు మర్చిపోవచ్చు కానీ మనస్సులోని విషయం మంచిదైనా, వ్యర్థమైనది అయినా మర్చిపోరు. అయితే ఈరోజు బాప్‌దాదాకి బహుమతి ఇచ్చేశారు కదా! రెండు చేతులూ ఎత్తండి. అరె ఓహో. ఫోటో తీయండి. బాప్‌దాదా కేవలం చేతులను చూడటం లేదు, మీ మనస్సుని చూస్తున్నారు.

ఈరోజు మీకు కూడా బహుమతి మరియు బాబాకి కూడా బహుమతి ఇచ్చారు. వ్యర్ధ సమయం మరియు వ్యర్ధ సంకల్పం తొలగిపోతే మీ రోజు ఎలా గడుస్తుంది? సదా అదృష్టవంతంగా గడుస్తుంది మరియు సంతోషవంత ముఖంతో ఉంటారు. ఇప్పుడు ఈ సంకల్పాన్ని ప్రతి రోజు అమృతవేళ బాబాతో మిలనం చేసుకున్న తర్వాత గుర్తు చేసుకోవాలి మరియు రోజంతటిలో

Created by Universal Document Converter

మధ్యమధ్యలో పరిశీలించుకోవాలి. బాప్‌దాదా సమయాన్ని నిర్ణయించటం లేదు కానీ మీరు మీ సమయాన్ని నిర్ణయించుకోండి. జన్మదినోత్సవమున బాప్‌దాదా ముందు ప్రతిజ్ఞ చేశాను, అది నేను నిలుపుకుంటున్నానా అని మధ్యమధ్యలో పరిశీలించుకోవాలి. మిమ్మల్ని మీరు పరిశీలించుకోవాలి. అవ్వాలని అయితే అందరు అనుకుంటున్నారు. ఈరోజు బాప్‌దాదా పిల్లల ముఖాలు చూస్తుంటే అలాగే చేస్తాం, చేస్తాం, చేస్తాం అని అంటున్నారు. కానీ వ్యర్థం వచ్చేస్తుంది అప్పుడు బాప్‌దాదాతో చేసిన ప్రతిజ్ఞను కూడా మరిపించేస్తుంది. కనుక వ్యర్థాన్ని సమాప్తి చేయాలి. ఇప్పుడు కూడా ఒక్క నిమిషం శక్తిశాలి ఆత్మ అయ్యి సంకల్పం చేయండి - వ్యర్థాన్ని సమాప్తి చేయాల్సిందే. మంచిది.

బాప్‌దాదా ఒక్క బిడ్డను కూడా తన సమానంగా తయారుచేయకుండా ఉండాలనుకోవటం లేదు. ప్రేమ కదా! ప్రేమకు గుర్తు ఈరోజు. కల్పమంతటిలో తండ్రి మరియు పిల్లల యొక్క ఇటువంటి రోజు మరొకటి ఉండదు. తండ్రి మరియు పిల్లల జన్మదినం ఒకేరోజు. బాబాకి ఒకొక్క బిడ్డపై మనస్ఫూర్వక ప్రేమ ఉంది. నా బిడ్డ, పరమాత్మ సంతానం, ఏ సంకల్పం చేస్తే అది సఫలమవ్వాలి. ఒకొక్క సంకల్పంలో శక్తి ఉండాలి, చెప్పటం మరియు చేయటం ఒకేలా ఉండాలి. చెప్పారు అంటే అయినట్లే. శుద్ధ సంకల్పం ఉంటే వ్యర్థం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. ఎందుకంటే ఎడ్వాన్స్‌పార్టీ వారు తారీఖు అడుగుతున్నారు. మీ పెద్ద పెద్ద దాదీలు, పెద్ద పెద్ద అన్నయ్యలు, వారితో మీకు ప్రేమ ఉంది కదా! ఎంతగా స్మృతి చేస్తున్నారో! దాదీని, దీదీని, చంద్రమణి దాదీని ఇలా అందరి పేర్లు చెప్పుకుంటూ వెళ్తే వారందరినీ మీరు గుర్తు చేసుకుంటున్నారు కదా! అయితే వారు ఏది కావాలనుకుంటున్నారో అది చేసి చూపించాలి కదా! అయితే ఈనాటి సంకల్పం ఏమిటి? చెప్పటం మరియు చేయటం ఒకేవిధంగా ఉండాలి. సరే. ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా జన్మదిన బహుమతి ఇస్తున్నారు - చెప్పటం మరియు చేయటం ఒకేలా ఉండాలి. ధృడత అనే బహుమతిని ఈరోజు బాప్‌దాదా అందరికీ ఇస్తున్నారు. శుభ కార్యాన్ని ధృడత ద్వారా సఫలం చేయండి.

**76వ త్రిమూర్తి శివజయంతి సందర్భంగా బాప్‌దాదా జెండా ఎగురవేశారు, శుభాకాంక్షలు ఇచ్చారు.** అందరు మనస్సుతో విశ్వసేవ కోసం జెండా ఎగురవేసే పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా చాలా చాలా పదమాపదాల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మీ మనస్సులో శివబాబా ఆసీనులై ఉన్నారు. మనోభిరాముడు, ప్రతి ఒక్కరి మనస్సులో కొలువై ఉన్నారు. ఈ మనస్సు యొక్క మనోభిరామునితో అమృతవేళ శుభాకాంక్షలు తీసుకుంటూ ఉండాలి మరియు నలువైపుల శుభాకాంక్షలను ఇస్తూ ఉండాలి. ప్రజల సేవార్థం ఈ జెండా ఎగరవేయటం జరుగుతుంది, వారి మనస్సులో నా తండ్రి ఎవరు? అనేది స్మృతి రావాలి. గుర్తించటం లేదు కదా! వారికి గుర్తింపు కోసం జెండా ఎగురవేస్తారు కానీ స్వయం బాబా మీ మనస్సుల్లో ఆసీనులై ఉన్నారు. దీనికి స్మృతిచిహ్నంగా అబూలో దిల్‌వాలా మందిరం ఉంది. అందరికీ పదమా పదమాపదా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

Created by Universal Document Converter

**ఇప్పుడు నలువైపుల దుఃఖం అశాంతి పెరుగుతూ ఉంది అందువలన మీ యొక్క విశ్వకళ్యాణి స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి, మనసాసేవను పెంచండి, బాబా సాంగత్యం యొక్క రంగుతో డబల్ పవిత్రులుగా అవ్వండి.....5-3-12**

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క భాగ్య రేఖలను చూస్తున్నారు. మస్తకంలో మెరుస్తున్న సితార యొక్క రేఖ, నయనాలలో స్నేహం మరియు శక్తి యొక్క రేఖ, పెదవులపై చిరునవ్వు యొక్క రేఖ, పాదాలలో ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే రేఖను చూస్తున్నారు. మీరందరు కూడా మీ భాగ్యరేఖలను చూసి హర్షిస్తున్నారు కదా! ఓహో నా భాగ్యం! అని మనస్సులో ఇదే పాట పాడుకుంటున్నారు కదా! ప్రతి ఒక్కరి మస్తకం ఆ దివ్యసితారతో మెరుస్తున్నట్లు చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు ఓహో పిల్లలూ ఓహో! అని మనస్సులో పాడుకుంటున్నారు. పిల్లల మనస్సు నుండి ఏ పాట వినిపిస్తూ ఉంది? ఓహో బాబా ఓహో! అయితే పిల్లలు కూడా ఓహో! మరియు తండ్రి కూడా ఓహో. అంటే ఈ సభ అంతా ఏమైనట్లు? ఓహో! ఓహో! ఓహో! ఇప్పుడు అందరు హర్షిస్తున్నారు అలాగే మీ భాగ్యాన్ని చూసుకుంటూ సదా హర్షితంగా ఉండండి. ఈ భాగ్యం ఇప్పుడే సంగమయుగంలోనే లభిస్తుంది. సంగమయుగం యొక్క ప్రతి ఘడియకు చాలా గొప్ప విలువ ఉంది. సంగమయుగం యొక్క ప్రతి ఘడియ అవినాశి ఎందుకంటే ప్రతి ఘడియకు 21 జన్మలతో సంబంధం ఉంది. ఇప్పటి ఒక్క ఘడియకు 21 జన్మలతో సంబంధం ఉంది. కనుక పరిశీలించుకోండి - ఒక్క ఘడియ అయినా వ్యర్థమైంది అంటే ఒక్క జన్మ కాదు, 21 జన్మలకు సంబంధించిన విషయం ఇది. అందువలన బాప్‌దాదా పిల్లలకు ప్రతి సమయం ధ్యాస ఇప్పిస్తున్నారు - సంగమయుగం యొక్క ఒక్క ఘడియను కానీ, ఒక్క సంకల్పాన్ని కానీ వ్యర్థం చేయకండి. ఎందుకంటే కేవలం ఒక్క జన్మలో వ్యర్థం చేసుకోవటం కాదు కానీ 21 జన్మలలో వ్యర్థం చేసుకున్నట్లు. అందువలన ప్రతి సమయం సంగమయుగం యొక్క గొప్పతనాన్ని స్మృతిలో ఉంచుకోండి.

వ్యర్థ సమయం మరియు వ్యర్థసంకల్పం గురించి బాప్‌దాదా అందరికీ హోమ్‌వర్క్ ఇచ్చారు. మరయితే అందరూ హోమ్‌వర్క్ చేశారా? దీనిపై మేము ధ్యాస పెట్టాం, సఫలత కూడా పొందాము, లక్ష్యం లక్షణాలుగా పరిణామం పొందింది అనేవారు చేతులెత్తండి. మంచిది. పాండవులు ఎత్తుతున్నారు. బాగా ఎత్తండి. అందరు ఇప్పుడు హోమ్‌వర్క్ చేయలేదు. అవినాశి తండ్రి ద్వారా ఈ కార్యం లభించింది అని సంగమయుగం యొక్క గొప్పతనాన్ని సదా బుద్ధిలో ఉంచుకోండి. ప్రతి ఘడియను అవినాశిగా చేసుకోవాలి ఎందుకంటే అవినాశి తండ్రి ఈ వరదానాన్ని ఇచ్చారు. కనుక సహజంగానే అయిపోతుంది.

బాబా చెప్పారు - ప్రతి ఒక్క బిడ్డకు ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే రేఖ ఉంది అని. అడుగులో కోటానుకోట్లు అయితే సంగమయుగంలో ఎన్ని కోట్లు పొందే స్వర్ణిమ అవకాశం ఉందో ఆలోచించండి. ప్రతి ఒక్కరు మీ ఈ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకోవాలి. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? అని కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు. బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ప్రతి బిడ్డ డబల్ రాజుగా అవ్వాలని. ఇప్పుడు స్వరాజ్యాధికారి మరియు భవిష్యత్తులో విశ్వ రాజ్యాధికారి. ఏ బిడ్డ కూడా డబల్ రాజుగా అవ్వటంలో తక్కువ కాదు. ప్రతి బిడ్డ కూడా

Created by Universal Document Converter

డబల్ రాజ్యాధికారి కదా! చేతులూపండి. ప్రతి బిడ్డ డబల్ రాజ్యాధికారి, చేతులూపండి. అయితే బాబాకి ఎంత సంతోషం ఉంటుంది!

బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క రికార్డ్ ప్రతిరోజూ చూస్తారు. ఏమి చూస్తారు? ప్రతి ఒక్కరికి ఎవరి మనసుకి వాళ్ళకి తెలుసు కదా! రాజ్యాధికారిగా అయితే అయ్యారు కానీ ఇప్పుడు స్వరాజ్యాధికారులు, స్వరాజ్యాధికారి అనగా మనస్సు, బుద్ధి, సంస్కారాలను తమ ఆదుపాజ్ఞల ప్రకారం నడిపించేవారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా అధికారంలో ఉంచు కునేవారు. స్థూల కర్మేంద్రియాలైన చేతులు, కాళ్ళు మీ అదుపులో ఉంటున్నాయి కదా, అదేవిధంగా మనస్సు, బుద్ధి, సంస్కారాలు ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే అలా నడిపించగలిగే రూలింగ్ పవర్ మరియు కంట్రోలింగ్ పవర్ ఉండాలి. ఇప్పుడు చూస్తే అందరు నెంబరువారీగా ఉన్నారు. నేను మనస్సు కాదు, మనస్సు నాది, సంస్కారం నాది, నా బుద్ధి. కానీ కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ నెంబరువారీగా ఉన్నాయి. బాప్‌దాదా సమయాన్ని అనుసరించి ప్రతి సమయం సమయం గురించి సూచన ఇస్తూ ఉన్నారు. ఆ సమయాన్ని అనుసరించి మీ ఒకొక్కరి స్వమానం – విశ్వ కళ్యాణకారి. ఇప్పుడు సమయాన్ని అనుసరించి ప్రతి ఒక్క బిడ్డ విశ్వకళ్యాణకారి స్వరూపాన్ని ప్రత్యక్షం చేసే సమయం. నలువైపుల దు:ఖం అశాంతి పెరుగుతున్నాయి. మీ సోదరీ సోదరులు, మీ పరివారం దు:ఖీ అవుతున్నారు, మీ పరివారంపై మీకు దయ రావటం లేదా?

ఇప్పుడు బాప్‌దాదా ఇదే సూచన ఇస్తున్నారు – ఇప్పుడు స్వ పురుషార్థంతో పాటు విశ్వసేవ చేయాలి. వాచా సేవ అయితే వర్తమాన సమయంలో చాలా ఆర్భాటంగా చేస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, 75 సం॥ల జూబ్లీ ఎక్కువగా అందరి మనస్సులో సేవ యొక్క ఉల్లాసాన్ని తీసుకువచ్చింది. అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ ఇప్పుడు మనసాసేవ అవసరం. ఎందుకంటే అన్ని రకాలుగా విశ్వ కళ్యాణకారిగా అవ్వాలి. దీంట్లో మనసా, వాచా, కర్మణా అంటే నడవడిక మరియు ముఖం మూడింటి ద్వారా సేవ చేయాల్సిన అవసరం ఇప్పుడు ఉంది. ప్రతీరోజూ పరిశీలించుకోండి – మూడు సేవలలో ఎంత శాతం సేవ చేశాను? వాచాలో అయితే బాప్‌దాదా కూడా సర్టిఫికెట్ ఇచ్చారు కానీ ఇప్పుడు మనసా సూక్ష్మ తరంగాల ద్వారా దు:ఖీ అశాంతి ఆత్మలకు సహాయాన్ని ఇవ్వాలి. మీకు దయ రావటం లేదా? ఎలా ఉన్నా కానీ వాళ్ళు కూడా పిల్లలే కదా, అందువలన బాప్‌దాదాకి దయ వస్తుంది. కనుక ఇప్పుడు పిల్లలైన మీరు కేవలం సెంటర్ కళ్యాణిగా లేదా జోన్ కళ్యాణిగా కాదు, విశ్వకళ్యాణిగా అవ్వాలి. బాప్‌దాదా ఇప్పుడు ఇదే ధ్యాస ఇప్పిస్తున్నారు – మీ భక్తులకు కళ్యాణకారిగా అవ్వండి. ఎందుకంటే ఈ సంగమయుగానికి చాలా గొప్పతనం ఉంది. ఇప్పుడు సంగమయుగంలో ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత బాబా నుండి సహాయం లభిస్తుంది. మరి ఇప్పుడు ఏమి చేయాలో విన్నారా? మనసాసేవను పెంచండి. ఎలాగైతే ట్రాఫిక్ కంట్రోల్ కోసం సమయాన్ని నిర్ణయించుకున్నారో అలాగే మీ పనులను అనుసరించి ప్రతి ఒక్కరు మనసాసేవ కోసం కూడా సమయాన్ని నిర్ణయించుకోండి. బాగా దు:ఖం ఎక్కువైపోయినప్పుడు అందరు ఆ అలజడిలో ఉంటారు, ఇప్పుడు మనసాసేవ కొరకు సమయం ఉంది అందువలన ప్రతి బిడ్డ తమ విశ్వకళ్యాణి స్వరూపాన్ని ప్రత్యక్షం చేయాలి. విశ్వకళ్యాణంలో స్వకళ్యాణం స్వతహాగా మరియు సహజంగానే అయిపోతుంది. ఎందుకంటే మనస్సు తీరికగా ఉంటేనే వ్యర్థం వస్తుంది, మనస్సు బిజీగా ఉంటే వ్యర్థం సహజంగానే సమాప్తి అయిపోతుంది.

Created by Universal Document Converter

బాప్‌దాదా చుట్టూ తిరుగుతూ నలువైపుల దేశ విదేశాలలో ఉన్న అజ్ఞాని పిల్లలను చూస్తుంటే దయ వస్తుంది అందువలన మీరందరు కూడా ఇప్పుడు దు:ఖహర్త సుఖకర్తగా అవ్వండి.

ఈరోజు అందరు హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. ప్రపంచం వారి హోలీ మరియు మీ హోలీలో ఎంత తేడా ఉందో! కానీ బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు మీ భక్తులు మీరు చేసిన కర్మలను కాపీ చేయటంలో తెలివైనవారని. ఎందుకంటే ఈ విధులన్నీ ద్వాపరయుగం నుండి వచ్చిన ఆత్మలు తయారుచేసినవి. వారికి అది మొట్టమొదటి జన్మ కనుక వారి బుద్ధి కూడా సతోప్రదానంగా ఉంటుంది. మొదట సత్వప్రదానం తర్వాత రజోప్రదానం ఆ తర్వాత తమోప్రదానం అనే నియమం ఉంది కదా. అలా ఆ సమయంలో వారి బుద్ధి వాళ్ళ లెక్కతో సతోప్రదానంగా ఉంది అందువలనే మీ యొక్క ఒకొక్క విశేషతను కాపీ చేశారు. మీరు సదా ఉత్సాహంలో సంతోషంలో ఉంటారు కనుక దానిని వారు ఉత్సవ రూపంలో జరుపుకోవటం మొదలుపెట్టారు. శివరాత్రి రోజు కూడా చెప్పాను కదా, కాపీ చేయటంలో ఎంత తెలివైనవారో! మీరందరు సంగమయుగంలో సదా ఉత్సాహంలో ఉంటున్నారు కనుక మీ ఉత్సాహాన్ని వారు ఉత్సవ రూపంలో స్మృతిచిహ్నాన్ని తయారుచేశారు. హోలీకి ఏమి చేస్తారు? మీరు కూడా మీ జీవితాన్ని రంగరించుకున్నారు కానీ మీ రంగు ఏది? బాబా సాంగత్యమనే రంగే మీ అందరి రంగు. మరయితే సమయమంతా బాబా సాంగత్యమనే రంగులో ఉంటున్నారు కదా! అందేకే వాళ్ళు కూడా రంగులు తయారుచేశారు కానీ దేహాభిమానం కదా అందువలన స్థూల రంగులు తయారుచేశారు. కానీ మీరందరు సదా ఈ కళ్యాణకారి సంగమయుగంలో సాంగత్యమనే రంగులో ఉంటున్నారు కదా! రంగు పట్టింది కదా! సాంగత్యమనే రంగు పట్టింది. ఇంగ్లీషులో పవిత్రతను హోలీ అని అంటారు. సాంగత్యమనే రంగుతో మీరు హోలీ అనగా పవిత్రంగా అవుతున్నారు. పవిత్రంగా అయ్యారు కదా! అందరు పవిత్రత యొక్క వ్రతాన్ని పక్కాగా తీసుకున్నారు కదా! నెంబరువారీగా అయితే ఉంటారు కానీ బ్రాహ్మణులుగా అవ్వటమంటే పవిత్రత యొక్క వ్రతాన్ని తీసుకోవటం ఎందుకంటే బాబా సదా పవిత్రులు. ఆయన స్వరూపమే పవిత్రత. తయారవ్వలసిన పని ఉండదు. మరయితే హోలీ యొక్క విశేషత ఏమిటో తెలుసా? పవిత్రంగా అయితే మీరు అవుతారు కానీ సాంగత్యమనే రంగుతో డబల్ పవిత్రంగా అవుతున్నారు. ధర్మపితలు, మహానాత్మలు కూడా పవిత్రంగా అవుతారు కానీ వారు కేవలం ఆత్మని పవిత్రంగా చేసుకుంటారు. శరీరం మరియు ఆత్మ రెండూ పవిత్రంగా మీరు భవిష్యత్తులో అవుతారు. మొదటి నుండి చూడండి, ద్వాపరయుగం నుండి ఎవరైతే వచ్చారో వారు కూడా పవిత్రంగా అయ్యారు కానీ డబల్ పవిత్రంగా ఎవరూ అవ్వలేదు. శరీరం కూడా పవిత్రం, ఆత్మ కూడా పవిత్రం. మీరు భవిష్యత్తులో రాజ్యాధికారి అయినప్పుడు ఆత్మ మరియు శరీరం రెండూ పవిత్రంగా ఉంటాయి. చక్రం అంతా తిరగండి. ద్వాపరయుగం నుండి వచ్చారు, ద్వాపరయుగం నుండి ఇప్పటివరకు చూడండి – ఎవరైనా డబల్ పవిత్రంగా అయ్యారా? అయితే మీరు ఇంత డబల్ పవిత్రంగా, మహాన్‌గా ఎందుకు అయ్యారు? ఎందుకంటే మీకు ఏ రంగు పట్టింది? పరమాత్మ సాంగత్యమనే రంగు పట్టింది. కనుక పరమాత్మ ఎలాగైతే పవిత్రమో మీరు కూడా 21 జన్మలు డబల్ పవిత్రంగా ఉంటారు. ధర్మపితలు కూడా వచ్చారు కానీ వారు కూడా డబల్ పవిత్రులు కాదు. మీకు భాగ్యం ఉంది ఎందుకంటే మీరు ఉండేదే పరమాత్మ సాంగత్యంలో. సాంగత్యమనే రంగు ఎంత పక్కాగా ఉంటుందంటే డబల్ పవిత్రులు అయిపోతారు. హోలీ అనగా

Created by Universal Document Converter

మరొక అర్థం హోలీ అంటే అయిపోయింది (హిందీలో). జరిగిపోయిందేదో జరిగిపోయింది. హోలీ. అయితే ఇలా చేయటం వస్తుందా? ఏదైతే జరిగిపోయిందో అది జరిగిపోయింది. హోలీ అనే మాటకు అర్థం ఏమిటి? జరిగిపోయిందేదో జరిగిపోయింది. దీని ద్వారా మీరు 21 జన్మలు డబల్ పవిత్రంగా ఉంటున్నారు. ఒక్క జన్మ కాదు ఎందుకంటే సంగమయుగం యొక్క ఒకొక్క సెకనుకి 21 జన్మలతో సంబంధం ఉంది.ఇక్కడ మీరు ఒక్క సెకండు లేదా ఒక్క నిమిషం సఫలం చేసుకున్నారంటే 21 జన్మలు మీరు సఫలంగా ఉంటారు. ఇది గ్యారంటీ. అయితే ఇలాంటి హోలీ జరుపుకున్నారా? హోలీ చేయటం వస్తుందా? ఏదైతే జరిగిపోయిందో అది జరిగి పోయింది, హోలీ. ఇక మూడవ రూపురేఖ ఏమి చేస్తారు? మొదట కాలుస్తారు ఆ తర్వాత జరుపుకుంటారు. మరయితే మీరు ఏమి చేశారు? యోగాగ్నిలో మీ బలహీనతలను, అనేక జన్మల నుండి ఉన్న వ్యతిరేక సంస్కారాలను కాల్చేశారు. కాల్చేసిన వారు చేతులెత్తండి. కాలిపోయాయా లేక ఇప్పుడు కూడా వస్తున్నాయా? కొద్దికొద్దిగా వస్తున్నాయా? బాప్‌దాదా దగ్గరకి మీ చార్ట్ పంపిస్తారు కదా అప్పుడు చెప్తున్నారు బాబా! చాలా సంస్కారాలు పోయాయి అని, చెప్పటంలో తెలివైనవారు కదా! చాలా వరకు పోయాయి, అప్పుడప్పుడు కొద్దిగా వస్తున్నాయి అంటున్నారు. కానీ కాలిపోవటం అంటే కాలిపోవటమే. కాలిపోయిన తర్వాత నామరూపాలేవీ ఉండవు. చనిపోయిన తర్వాత శరీరం అయినా గుర్తుగా కనిపిస్తుంది, కానీ కాలిపోయిన తర్వాత అది కూడా సమాప్తి అయిపోతుంది. రావణుడిని కూడా చూడండి, కేవలం చంపలేదు, కాల్చారు కూడా. అంటే నామరూపాలన్నీ సమాప్తం. అలాగే మీరు కూడా నోట్ చేస్కోండి, సంస్కారాలను చంపానా లేక కాల్చానా? భస్మం చేశారా? పాత సంస్కారాలను కాల్చకపోతే మధ్యమధ్యలో అవి వచ్చేస్తాయి. భక్తులైతే అన్నింటినీ కాపీ చేశారు. మీరు కాలుస్తున్నారు కనుక వారు కూడా కాల్చిన (హోలీ మంట) తర్వాత జరుపుకుంటారు. కాల్చకుండా జరుపుకోరు. మీరయితే సంస్కారాలను కాల్చి హోలీగా అయ్యారు. కొందరు అవుతున్నారు, కొందరు అయిపోయారు. అయితే మీరు హోలీ జరుపుకున్నారా? బాబా సాంగత్యం యొక్క రంగుల హోలీ. ఇప్పుడు బాబా సాంగత్యంలోనే కూర్చున్నారు కదా, ఆ రంగుల హోలీ జరుపుకున్నారు కదా! జరుపుకున్నారా? చేతులెత్తండి. జరుపుకున్నారు. హోలీ జరుపుకోవటం అంటే హోలీగా (పవిత్రం) అవ్వటం. తండ్రి ఎలాంటివారో పిల్లలు అలాంటివారు. ఒకవేళ మీ యొక్క ఏ సంస్కారమైనా కాలలేదు, అది ఇంకా వస్తూ ఉందంటే ఇష్టమనిపిస్తుందా? తీవ్ర పురుషార్థంతో దీనిని కాల్చాల్సిందే అని సంకల్పం వస్తుంది కదా. చంపటం కాదు, కొన్ని కొన్ని సంస్కారాలను చంపారు, చంపిన వాటిలో కూడా అప్పుడప్పుడు ప్రాణం వస్తుంది. కాల్చేస్తే మరలా రానేరాదు.

అయితే ఈరోజు కాల్చాలా లేక చంపటమే చాలా? కాల్చే శక్తి ఉందా? ఉందా శక్తి? సంకల్పం చేయగలరా? బాప్‌దాదాతో ఆత్మిక సంభాషణ చేసేటప్పుడు కొందరు అంటున్నారు - చాలా మధురాతి మధురంగా ఆత్మిక సంభాషణ చేస్తారు. అంటున్నారు - బాబా మేమయితే చాలా ప్రయత్నించాం అయినా మరలా మరలా వచ్చేస్తున్నాయి అని. కావాలనుకోవటం లేదు కానీ వచ్చేస్తున్నాయి. కారణం ఏమిటో తెలుసా? కాలుస్తున్నారు, బాప్‌దాదా చూస్తున్నారు, పురుషార్థం చాలా చేస్తున్నారు కానీ పురుషార్థంతో పాటు ధృడ సంకల్పం అవసరం. ధృడతయే సఫలతకి తాళంచెవి. ధృడ సంకల్పం చేస్తే, ధృడత అంటేనే మరల రాకపోవటం. చాలా మధురాతి మధుర

Created by Universal Document Converter

విషయాలు చెప్తున్నారు తెలుసా! కావాలనుకోవటం లేదు కానీ వచ్చేస్తున్నాయి అంటే శక్తి తక్కువ ఉన్నట్లు కదా! ధృడత తక్కువ కదా! అలాంటి పరిస్థితులపై విశేష ధ్యాస పెట్టండి, ఇవి మరలా తిరిగి రాకూడదు అని. మాస్టర్ సర్వశక్తివాన్ ఆసనంపై ఆసీనులై ఆ సంకల్పాన్ని, సంస్కారాన్ని సమాప్తి చేయండి. కొంతమంది పిల్లలు అంటున్నారు – మేము అనేకసార్లు అనుభవం చేసుకున్నాం, అప్పుడప్పుడు మాకు ఏదైనా శక్తి కావలివస్తే ఆ సమయానికి ఆ శక్తి రావటం లేదు. శక్తి ఉంది కానీ సమయానికి ఆ శక్తిని ప్రత్యక్షంగా తెచ్చుకుందాంమంటే రావటం లేదు అంటున్నారు. అవ్వడానికి మాస్టర్ సర్వశక్తివంతులు. మీ టైటిల్ ఏమిటి? మాస్టర్ సర్వశక్తివంతులు, కానీ చెప్పేది ఏమిటి? శక్తి సమయానికి రావటం లేదని, కారణం ఏమిటి? మీ మాస్టర్ సర్వశక్తివాన్ ఆసనంపై ఆసీనులు కావటం లేదు. ఇప్పుడు ఆఫీసుకి వెళ్ళినా కానీ చేసేవారికి అధార్టీ ఉంటుంది కదా, ఆర్డరు చేస్తే పాటిస్తారు కదా! అదే మరొకరు చెప్తే పాటిస్తారా? అలాగే మీ సీట్ ఏమిటంటే మాస్టర్ సర్వశక్తివాన్. ఆ సీట్‌పై సెట్ అవ్వకుండా ఆహ్వానించినా కానీ సమయానికి శక్తి రాదు. దీనికోసం బాప్‌దాదా మాటిమాటికీ చెప్తారు – మీ మనస్సుని బిజీగా ఉంచండని. రోజంతా ఒక శక్తిని ప్రత్యక్ష రూపంలో ఉంచండి, మరోరోజు మరోశక్తిని ప్రత్యక్షంగా ఉంచుకుని చూడండి దాంట్లో శక్తి ఏమిటో! ఇలా అనుభవం చేసుకుంటా ఉంటే, మీ సీట్‌పై మీరు సెట్ అయి ఉంటే శక్తి మీ ఎదురుగా హాజరైపోతుంది. అది మీ శక్తి కదా! అయితే హోలీ జరుపుకున్నారా? మీరయితే సదా హోలీ జరుపుకుంటూనే ఉంటారు. సదా బాబా సాంగత్యమనే రంగు పట్టించుకుంటూ ఉంటారు. రంగులో రంగరించబడి ఉన్నారు కదా! మంచిది.

బాప్‌దాదా ద్వారా ఏదైతే కార్యం లభించిందో, ఆ కార్యాన్ని ఇప్పటి వరకు ఎవరైనా చేయకపోతే బాప్‌దాదా విశేషంగా ఒక వారం అదనంగా ఇస్తున్నారు. ఏదైతే తారీఖు చెప్పానో అది సరే కానీ ఒక వారం అదనంగా ఇస్తున్నారు, ఈ వారంలో ఈ హోమ్‌వర్క్ పూర్తి చేసి తీరవలసిందే. చేయగలరా? చేయగలరా? చేతులెత్తండి. చేతులు బాగా ఎత్తుతారు, అది చూసి బాప్‌దాదా సంతోషపడిపోతారు కానీ చేయవలసిందే ఎందుకంటే ఇప్పుడు సమయం యొక్క వేగాన్ని చూస్తున్నారు కదా! మరియు బాప్‌దాదా చాలాకాలం నుండి అకస్మాత్తు అనే హెచ్చరిక చేస్తున్నారు అందువలన ఇప్పుడు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు ఒక స్వమానాన్ని ఇస్తున్నారు – ధృడసంకల్పధారి విశేషాత్మ భవ! సంకల్పం చేయగానే అయిపోవాలి, దీనినే ధృడ సంకల్పం అని అంటారు. ధృడ సంకల్పం చేశామని అంటున్నారు కానీ ధృడత అంటేనే సఫలత. సఫలత లేదంటే ధృడత అని అనరు. కనుక ఇప్పుడు ధృడంగా అవ్వండి. మీ ఈ స్వమానాన్ని రోజూ అమృతవేళ స్మృతిలోకి తెచ్చుకోవాలి వి మరియు ఆ విధిపూర్వకంగా ముందుకి వెళ్ళాలి. ఇప్పుడు ఇంకా రెండు మిలనాలు ఉన్నాయి, ఈ రెండు మిలనాల సమయంలో ఏమి చేస్తారు? ఏమి చేస్తారు? చెప్పండి! మొదటి వరుసలోని వారు ఏమి చేస్తారు? చేయాల్సిందే. చేస్తాం కాదు, చేయాల్సిందే. చాలాకాలంగా బాబా సమానంగా అవ్వాలి, చాలాకాలం యొక్క ప్రాప్తి. సంగమయుగం యొక్క సమయం చాలా ప్రియమైనది. ఒక్క సెకండు కాదు, ఒక్క సెకండు ఒక్క సంవత్సరం యొక్క ప్రాప్తితో సమానం అందువలన బాప్‌దాదా చెప్తూనే ఉన్నారు – ఒక్క సెకండు కూడా వ్యర్థం కాకూడదు. సమర్ధంగా అవ్వండి మరియు సమర్ధంగా తయారుచేయండి. సరేనా! టీచర్స్ సరేనా! టీచర్స్ చేతులూపుతున్నారు. బాప్‌దాదాకి టీచర్స్‌పై చాలా ప్రేమ ఉంది. అందరి పిల్లలపై కూడా

Created by Universal Document Converter

ఉంటుంది కానీ టీచర్స్ బాధ్యులు కదా! బాప్‌దాదా యొక్క మనస్సులోని ఆశను పూర్తి చేసేవారు ఎవరు? ఎవరు? టీచర్స్ అయిన మేమే అని చెప్పండి. చూడండి, ఎంతమంది టీచర్స్ ఉన్నారో! అరె ఓహో మంచిది.

నలువైపుల ఉన్న పవిత్ర పిల్లలకు, ప్రతీ అడుగులో నా బాబా, నా బాబా అంటూ ఎగురుతూ ఉన్నారు, మరియు సదా తమ తీవ్రపురుషార్థం ద్వారా ముందుకి వెళ్తున్నారు మరియు తీసుకువెళ్తున్నారు ఈవిధమైన బాబా యొక్క కంఠీరత్నాలకు బాప్‌దాదా చాలా చాలా చాలా చాలా మనస్పూర్వక ప్రేమను ఇస్తున్నారు, వెనువెంట హోలీ శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు ఎందుకంటే వాస్తవానికి మీరే డబల్ పవిత్రులు ఇంకెవరూ డబల్ పవిత్రంగా అవ్వరు, మీరే డబల్ పవిత్రంగా అవుతారు అందువలన పదమాపద శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## సంతుష్టతా శక్తిని ముఖం మరియు నడవడికలో ధారణ చేసి బ్రహ్మాబాబా సమానంగా అవ్వండి, సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి .....20-3-12

ఈరోజు ఎదురుగా లేదా దూరంగా ఉన్న సంతుష్టమణి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ తమ సంతుష్టతాశక్తితో మెరుస్తూ నవ్వుతూ మిలనం జరుపుకుంటున్నారు. ఈ సంతుష్టతా శక్తి అన్నింటికంటే గొప్పది అందువలనే దీనిలో సర్వప్రాప్తులు ఉంటాయి. సంతుష్టతా శక్తిని ధారణ చేసే సంతుష్టమణులు స్వయానికి కూడా ప్రియం, బాబాకి కూడా ప్రియం, పరివారానికి కూడా ప్రియం. ఎందుకంటే ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఆ సంతుష్టతలో సర్వ శక్తులు ఇమిడి ఉన్నాయి. సంతుష్టతా శక్తి యొక్క వాయుమండలం నలువైపుల వ్యాపిస్తుంది. సంతుష్టమణి ఆత్మలు ఎప్పుడూ కూడా మాయతో ఓడిపోరు, మాయే ఓడిపోతుంది. సంతుష్టమణి ఆత్మలు సర్వుల మనస్సుని సొంతం చేసుకోగలరు. సంతుష్టమణి ఆత్మలు మాయ లేదా ప్రకృతి యొక్క భిన్న భిన్న అలజడులను ఒక కార్టూన్‌ని చూస్తున్నట్లుగా అనుభవం చేసుకుంటారు. ఈవిధంగా ప్రతి బిడ్డ కూడా స్వయాన్ని సంతుష్టతా శక్తిలో సంపన్నంగా భావిస్తున్నారా? నేను సంతుష్టమణినేనా? అని మిమ్మల్ని మీరు అడగండి. కొంతమంది పిల్లలు అంటున్నారు - అప్పుడప్పుడు సంతుష్టంగా ఉంటున్నాం, సదా కాదు  అని కానీ బాప్‌దాదాకి అప్పుడప్పుడు అనే మాట ఇష్టం ఉండదు. బాప్‌దాదా సదా ప్రతి బిడ్డకు ప్రియస్మృతులు ఇస్తున్నారు, సంతోషాన్ని ఇస్తున్నారు. బాప్‌దాదాకి అప్పుడప్పుడు అనే మాట ఇష్టమనిపించదు. సదా సంతోషవంతంగా ఉండాలి. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - అప్పుడప్పుడు అనే ఈ మాటను పరివర్తన చేసుకోగలరా? అప్పుడప్పుడు అనే మాట బ్రాహ్మణుల నిఘంటువులో లేనే లేదు. సదా. పిల్లలందరు బాబాకి ప్రియంగా మరియు మాయకి అతీతంగా అయ్యారు అయితే ఈరోజు ఈ అప్పుడప్పుడు అనే మాటను మార్చుకోగలరా? మార్చుకోగలరా? ఎందుకంటే బాప్‌దాదా చాలా సమయం నుండి చెప్తూ ఉన్నారు - ఏ అలజడి అయినా అకస్మాత్తుగా రానున్నది. దాని కోసం ఇప్పటి నుండి అప్పుడప్పుడు అనే సంస్కారమే ఒకవేళ ఉంటే సదాకాలిక రాజ్యభాగ్యానికి అధికారిగా కాగలరా? బ్రహ్మాబాబాతో అందరికీ

Created by Universal Document Converter

మనస్పూర్వక ప్రేమ ఉంది కదా! కలిసి ఉన్నాము, కలిసే వెళ్తాము, కలిసే రాజ్యం చేస్తాం అని బ్రహ్మాబాబాతో ప్రతిజ్ఞ ఉంది కదా! ఈ ప్రతిజ్ఞ పక్కా కదా! చేతులూపండి. పక్కాయేనా? ఎంత పక్కా! బ్రహ్మాబాబా ఎప్పుడైనా అప్పుడప్పుడు అనే మాట అన్నారా? మీ అందరికీ కూడా సదా అమృతవేళ వరదనమిచ్చారు మరియు బాబాతో పాటు కలిసి జ్ఞాన విషయాలు, స్నేహ విషయాలు, ఉత్సాహ ఉల్లాసాల మాటలు చెప్పారు. మరయితే బాబాపై ప్రేమ ఉందా అని చేతులు ఎత్తమంటే అందరు రెండు చేతులూ ఎత్తుతారు కదా! అవును కదా! పక్కా? మరి ప్రేమ ఉన్నప్పుడు ప్రియమైన వారి ఒకొక్క మాటపై కూడా ప్రేమ ఉంటుంది. బ్రహ్మాబాబా ఎప్పుడూ కూడా అప్పుడప్పుడు ఇలా జరుగుతూ ఉంటుంది అని శివబాబాతో ఎన్నడూ అనలేదు. సదా తండ్రిని అనుసరించారు మరియు మీచే కూడా చేయించారు ఎందుకంటే బ్రహ్మాబాబాకి పిల్లలపై ప్రాణప్రదమైన ప్రేమ ఉంది. అందువలన మీ పేరు కూడా ఏమిటి? బ్రహ్మాకుమారీ. శివకుమారి అనే పేరు లేదు. అయితే బ్రహ్మాబాబాపై ప్రేమ అంటే బ్రహ్మాబాబా చెప్పటం మరియు బ్రహ్మాకుమారీ కుమారులు అంగీకరించటం. ప్రేమ అంటే బలిహారం. అయితే దేనికి బలిహారమవుతారు? ఆయన ఆజ్ఞకి బలహారమవ్వాలి. ఏది చెప్తే అది చేయాలి ఎందుకంటే బ్రహ్మాతో పాటు శివతండ్రి ఉన్నారు. ఒక్కరే లేరు. బాప్ దాదా, బాప్‌దాదా అంటున్నారు కదా!

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి నోటి నుండి అప్పుడప్పుడు అనే మాటను సమాప్తి చేయించాల నుకుంటున్నారు. పిల్లలైన మీరందరు బాబాకి సహచరులు. ప్రేమ ఉంది కదా! ప్రేమలో తమని తాము కూడా బలిహారం చేసుకుంటారు కానీ ఇదైతే కేవలం మాటను బలిహారం చేయుటం అంతే. ఎందుకంటే బాప్‌దాదా ప్రతి బిడ్డను మాలలో విజయీరత్నంగా తయారుచేయాలనుకుంటున్నారు. స్వయాన్ని మాలలో మణిగా భావిస్తున్నారా? విజయీగా భావిస్తున్నారా? బ్రాహ్మణుల సంఖ్య అయితే చాలా ఉంది కానీ మాల 108 మాత్రమే కనుక 108 మందే వస్తారు కదా అని కొంతమంది పిల్లలు అంటున్నారు, కానీ ఇలా అనుకోకండి. మీరు సంపన్నమైతే, విజయీగా అయితే మధ్యలో బాప్‌దాదా మాల యొక్క పేటలు పెంచుతారు కానీ మీరు విజయీగా అవ్వండి. నెంబరు లభిస్తుందో లేదో తెలియదు అని కొంతమంది అంటున్నారు ఒకవేళ మీరు సంపన్నమైతే బాబా నెంబరు ఇచ్చే తీరుతారు ఎందుకంటే బాబాకి ప్రతి బిడ్డపై ప్రేమ ఉంటుంది. చెప్పాను కదా! చివరి నెంబరు బిడ్డ అయినా కానీ వారిపై కూడా బాబాకి ప్రేమ ఉంటుంది. ఎందుకంటే ఆ బిడ్డ స్వభావానికి వశమైనా కానీ బాబాని తెలుసుకుని నా బాబా అని అయితే అన్నారు కదా. ప్రపంచంలో ఎంతో గొప్ప గొప్ప పదవులలో ఉన్నవారు ఉన్నారు కానీ వారందరు బాబాని గుర్తించలేదు కానీ వీరు గుర్తించారు. ఏదైనా బలహీనతకు వశమైనా కానీ బాబాని అయితే గుర్తించారు కదా! ప్రేమతో నా బాబా అని అంటున్నారు అందువలన బాబా ఇంతకు ముందు కూడా చెప్పారు, చివరి నెంబరు బిడ్డపై కూడా బాబాకి ప్రేమ అయితే ఉండనే ఉంటుంది కానీ విశేషంగా ఈ బిడ్డ ఎంతోకొంత ముందుకి వెళ్ళాలి అని కళ్యాణ దృష్టి, కళ్యాణ వృత్తి కూడా ఉంటుంది. బాప్‌దాదా ఈరోజు స్పష్టంగా చెప్తున్నారు, ఈరోజు ఇక ఎలా అవుతుంది? ఇది ఏమవుతుంది? అని ఇతర విషయాల గురించి ఆలోచించకండి, మిమ్మల్ని మీరు యోగ్య ఆత్మగా తయారుచేసుకోండి. కర్మయోగి ఆత్మగా తయారుచేసుకోండి. ఈవిధంగా ఎవరైతే యోగ్య ఆత్మగా అవుతారో అటువంటి ప్రతి బిడ్డకు సర్వ ప్రాప్తుల యొక్క వరదానాన్నిచ్చి ముందుకి

Created by Universal Document Converter

తీసుకువెళ్తారు, వెనుక ఉంచరు. బాప్‌దాదా ఈరోజు అమృతవేళ దేశవిదేశాలలో నలువైపుల చుట్టు తిరిగారు. మామూలుగా కూడా బాప్‌దాదా చుట్టూ తిరుగుతూ ఉంటారు కానీ ఈరోజు చుట్టు తిరిగినప్పుడు , చెప్పాను కదా, అలా బాప్‌దాదా చుట్టు తిరుగుతున్నప్పుడు విశేషంగా మీ పూర్వీకులైన దాదీలు కూడా బాబాతో పాటు తిరగడానికి వస్తారు. అయితే అలా తిరుగుతూ ఏమి చూశారు? మీకు కూడా తెలుసు. మంచి మంచి సంకల్పాలు చేస్తున్నారు, చేసే చూపిస్తాం, తయారయ్యి చూపిస్తాం, చేతిలో చేయి వేసుకునే వెళ్తాం అని అంటున్నారు. అయితే ఏమి చేయి? శివతండ్రికైతే ఫరిస్తా రూపం కూడా లేదు మరయితే చేయి ఏమిటి? శ్రీమతమే చేయి. చేతిలో చేయి వేసుకుని నడవటం విదేశాలలో ఫ్యాషన్. అయితే ఇక్కడ చేయి ఏమిటంటే శ్రీమతం. అయితే అందరు చేతిలో చేయి వేసి నడిచే వారే కదా! ఉందా శక్తి? చూడండి, బ్రహ్మాబాబా అడుగడుగులోను శ్రీమతానుసారంగా నడిచి చూపించారు మీ అందరికీ. ఏమి చేయాలి, ఎలా చేయాలో ఉదాహరణ అయ్యారు. సాకారంలో ఉదాహరణ. నిరాకారుని విషయం వదిలేయండి కానీ బ్రహ్మాబాబా సాకారంలో మీతో పాటు ఉండేవారు కదా! కనుక ఎలాగైతే బ్రహ్మాబాబా శ్రీమతం అనే చేతిలో చేయి వేసి ఫరిస్తా అయిపోయారో అలాగే తండ్రిని అనుసరించాలి కదా! ఫాలో ఫాదర్ గుర్తుంది కదా! ఏమి ఫాలో చేయాలి? అన్ని విషయాలు స్పష్టంగా చేసి చూపించారు, బ్రహ్మాబాబా ముఖం మరియు నడవడిక అందరికీ తెలుసు కదా, మీ బుద్ధి ద్వారా బ్రహ్మాబాబాను ప్రత్యక్షం చేసుకోగలరు కదా! బ్రహ్మాబాబా సాకార తనువులో ఉంటూ కూడా ఎలాంటి దినచర్య ఎలా గడిపారో సాకారంలో అన్నీ అనుభవం చేసుకున్నారు కదా! బ్రహ్మాబాబా చరిత్ర అయితే అందరికీ తెలుసు. కనుక తండ్రిని అనుసరించండి. మీకు పక్కా చేయించడానికి ప్రతి అడుగు రివైజ్ చేసేవారు కూడా. బ్రహ్మాబాబా ఏమేమి చేశారో 8 అడుగులు గురించి చదువుతారు కదా, అంతే వాటిని అనుసరించాలి. ఫాలో చేయటం అంటే బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం. బాబాపై ప్రేమ ఉంది, ఇద్దరు తండ్రులపై ప్రేమ ఉంది. ప్రేమ అంటే ఏమిటో ఇంతకు ముందు కూడా చెప్పాను, ప్రేమకు ప్రత్యక్ష రూపం – బ్రహ్మాబాబా చెప్పింది, చేసినది పిల్లలు చేయాలి, బ్రహ్మాబాబా సమానంగా. ఇదే సత్యమైన మనస్పూర్వక ప్రేమ. కొంతమంది పిల్లలు ఏమి చేస్తున్నారు? బ్రహ్మాబాబా సమానంగా చేయాలి అని అనుకుంటున్నారు కానీ మొదట చేసేసి ఆ తర్వాత ఆలోచిస్తున్నారు. అంటే చేసేశారు కానీ బ్రహ్మాబాబా సమానంగా చేయలేదు కదా! ఫాలో చేయాలంటే మొదట ఆలోచించండి, సంకల్పం చేసే ముందే ఆలోచించండి ఈ సంకల్పం బ్రహ్మాబాబా సమానమేనా? సమానమైతే అప్పుడు ఆ సంకల్పాన్ని కార్యంలోకి తీసుకురండి. అంతేకానీ చేసేసిన తర్వాత ఆలోచించకండి. మొదట ఆలోచించుకుని ఆ తర్వాత అనుసరించండి. బ్రహ్మాబాబాను అనుసరించటం అంటే బ్రహ్మాబాబా సమానంగా తయారవ్వటం. ధైర్యం ఉందా? అనుసరించే ధైర్యం ఉందా? చేయాల్సిందే అనేవారు చేతులెత్తండి. మొదట ఆలోచించాలి తర్వాత చేయాలి. చేసిన తర్వాత ఆలోచించకూడదు.

ఈరోజు బాప్‌దాదా విశేషంగా సంతుష్టతా శక్తి పిల్లలందరిలో బ్రహ్మాబాబా సమానంగా ఉండాలని అనుకుంటున్నారు. ఈ ఒక్క సంతుష్టతా శక్తిలో మిగిలిన శక్తులన్నీ వచ్చేస్తాయి. ఈరోజు బాప్‌దాదా ఇచ్చే విశేష వరదానం – సంతుష్టతా శక్తి భవ! ఏమి జరిగినా కానీ మీ సంతుష్టతను ఎప్పుడూ వదలకూడదు. కొంతమంది పిల్లలు అంటున్నారు, ఆత్మిక సంభాషణ చేస్తున్నారు –

Created by Universal Document Converter

సంతుష్టంగా ఉండటం సహజం కానీ సంతుష్టం చేయటం కష్టం అంటున్నారు. ఎవరు ఏమి చేసినా కానీ, అది సరైనది కాదు అని మీరు అనుకుంటున్నా కానీ అటువంటి విషయాలను మీ మనస్సులో ఎందుకు ఉంచుకుంటున్నారు? వీరు ఇలా చేస్తున్నారు, వారు అలా చేస్తున్నారు, వీరి స్వభావం ఇలాంటిది, వారిది అలాంటిది ఇలా వీటిని మనస్సులో పెట్టుకోకండి. ఎందుకంటే మీరు మనస్సులో బాబాని కూర్చోబెట్టుకున్నారు. కూర్చోబెట్టుకున్నారు కదా? చేతులూపండి. కూర్చోబెట్టు కున్నారా, పక్కాయేనా? లేక తొలగించేస్తూ,కూర్చోబెట్టుకుంటూ ఉన్నారా? అయితే కూర్చోబెట్టుకుంటే మనస్సులో ఆ విషయాలు పెట్టుకుంటున్నారు మరి బాబాతో పాటు వాటిని కూడా పెట్టుకుంటున్నారా? ఆ విషయాలను మనస్సులో ఉంచుకోకండి. బాప్‌దాదా దీని గురించి ఇంతకు ముందే యుక్తి చెప్పారు - సదా అటువంటి ఆత్మ పట్ల శుభ భావన, శుభ కామన పెట్టుకుని మీ శుభ భావనను కార్యంలో ఉపయోగించండి. నిజానికి చూడండి, వీరు మంచిగా చేయటం లేదు మీరు భావిస్తున్నారు అంటే అది చెడు విషయం కదా! అయితే ఎవరైనా చెడు వస్తువు మీకు ఇస్తే మీరు తీసుకుంటారా? చెడు విషయంగా భావిస్తున్నారు కానీ ఆ విషయాన్ని బుద్ధిలో పెట్టుకుంటున్నారు, మనస్సులో పెట్టుకుంటున్నారు అంటే ఆ చెడ్డ వస్తువుని మీరెందుకు తీసుకున్నారు? మనస్సులో బాబాని పెట్టుకుంటే బాబా సమానంగా అయిపోతారు. ఇది ప్రతిజ్ఞ కదా, బాబా సమానంగా అవ్వాలి కదా! అవ్వాలా పక్కాయేనా? అవుతామో లేదో తెలియదు అంటారా? ఇలా అనుకోవటం లేదు కదా? ప్రేమ అంటే తండ్రిని అనుసరించాలి. కనుక బాప్‌దాదా ఇప్పుడు ఒకొక్క బిడ్డను శుభ భావన, శుభ కామన సంపన్న ఆత్మగా చూడాలనుకుంటున్నారు.

టీచర్స్ తయారవుతారా? టీచర్స్ అంటే బాప్‌దాదాకి విశేష ప్రేమ. ఎందుకు ప్రేమ? ఎందుకంటే బాబా యొక్క పీఠంపై కూర్చునే ధైర్యం పెట్టుకున్నారు కదా! టీచర్స్‌లో ధైర్యం ఉంది కదా! ప్రతి టీచర్ నుండి బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే మీ యొక్క ముఖకవళికల ద్వారా భవిష్యత్తు కనిపించాలి. నిమిత్త టీచర్స్‌కి బాప్‌దాదా చెప్తున్నారు కానీ మీరందరు కూడా తోటివారు కదా! బాప్‌దాదా 75 సం॥ల క్రితం చిన్న చిన్న పిల్లలకి బోర్డింగ్ స్కూల్‌లో శిక్షణ ఇచ్చేవారు - ప్రతి ఒక్కరి ముఖం సంతోషవంతంగా, అదృష్టవంతంగా ఉండాలని. ఇప్పుడు కూడా బాప్‌దాదా కోరుకునేది ఇదే ప్రతి ఒక్క బిడ్డ యొక్క ముఖం ద్వారా వీరు సంతోషవంత, అదృష్టవంత ఆత్మలు అని కనిపించాలి. వాచా ద్వారా సేవ చాలా చేశారు మరియు బాగా చేశారు ఆ సర్టిఫికెట్ అయితే మీకు లభించింది కానీ ఇప్పుడు మీ ముఖం మరియు నడవడిక ద్వారా సేవలో ముందుకి వెళ్ళండి. ఎవరైనా బీదవానికి లాటరీ తగిల్తే అది వారి ముఖం మరియు నడవడిక చెప్తుంది కదా! వారి ముఖం చూసి అందరు ఈరోజు వీరికి ఏదో లభించింది అని అనుభవం చేసుకుంటారు. అదేవిధంగా మీ నడవడిక మరియు ముఖం ద్వారా వీరికి ఏదో విశేషంగా ప్రాప్తించింది అని అంగీకరించాలి.

అయితే ఈరోజు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? బ్రహ్మాబాబా సమానంగా అవ్వండి. తండ్రిని అనుసరించండి ఎందుకంటే సమయం యొక్క పరిస్థితులు అలజడిలోకి వస్తున్నాయి మరియు రావాలి కూడా అందువలన బాప్‌దాదా ప్రతి బిడ్డకు ఇదే శిక్షణ ఇవ్వాలనుకుంటున్నారు - సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి. ఎంతగా సంతోషాన్ని పంచుతారో అంతగా సంతోషం పెరుగుతుంది. మీ సంతోషవంత ముఖం చూసి ఇతరులు కూడా 5 నిమిషాలైనా సంతోషం అయిపోవాలి. మిమ్మల్ని చూసి దు:ఖీ ఆత్మలు 5 నిముషాలు సంతోషపడితే అది వారి

Created by Universal Document Converter

మనస్సుకి చాలా ఇష్టమైన విషయంగా అనిపిస్తుంది. అందువలన ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ సంతుష్టతా శక్తిని ముఖం మరియు నడవడికలో ధారణ చేసి మరియు ఇతరులచే కూడా చేయించే విశేష ధ్యాసను ఇప్పిస్తున్నారు. మంచిది.

ఈరోజే మొదటిసారిగా వచ్చినవారు నిల్చోండి. చూడండి, మీకు కనిపిస్తుంది. క్లాస్‌లో సగంమంది మొదటిసారిగా వచ్చినవారే. చూడండి, అందరి చేతులను చూడండి. మీ కొత్త సోదరీ సోదరులు మీకు ఎంత సహాయకారులు అయ్యారో. శుభాకాంక్షలు, చాలా చాలా శుభాకాంక్షలు. ఇప్పుడు ఎలాగైతే ఇక్కడి వరకు చేరుకున్నారో, బాప్‌దాదా మిలనం వరకు చేరుకున్నారో, ఇక ముందు ఏమి చేయాలి? బ్రహ్మాబాబాని అనుసరించాలి. పిల్లలైన మిమ్మల్ని చూసి బాప్‌దాదాకి సంతోషంగా ఉంది ఓహో పిల్లలూ వచ్చారు అనుకుంటున్నారు. మా సోదరీ సోదరులు వచ్చేశారు, వచ్చేశారు, వచ్చేశారు అని పరివారం అందరికీ కూడా సంతోషం. ఇప్పుడు బ్రహ్మాబాబాను అనుసరించండి. ఎప్పుడైనా ఏదైనా జరిగితే, ఏవైనా ప్రశ్నలు ఉన్నా లేదా ఏదైనా సమస్య ఉన్నా ఎందుకంటే ఇది సమస్యల ప్రపంచం కదా, కనుక ఏదైనా సమస్య ఉంటే వెంటనే మీ టీచరు ద్వారా దానిని పరిష్కరించుకోండి. రెండు రోజులు అయిపోయింది, ఇలా ఉంది ఇలా అనకూడదు ఎందుకంటే చాలా వెనుక వచ్చారు కదా కానీ వెళ్ళాలనుకునేది ముందుకి కదా! లేక వెనుకే ఉండిపోవాలనుకుంటున్నారా? లేదు. ముందుకి వెళ్ళాలనుకుంటున్నారు, అయితే ముందుకి వెళ్ళాలంటే ఒక పని చేయండి - మనస్సులో ఏ వ్యర్ధ విషయాన్ని ఉంచుకోకండి. దీని కోసం అమృతవేళ బాబాని కలుసుకున్న తర్వాత, 1. అమృతవేళ తప్పక లేవాలి మరియు దాని తర్వాత రోజంతటి దినచర్యలో మనస్సు బిజీగా ఉంటుంది కనుక ఏదొక డ్రిల్ (వ్యాయామం) చేయండి, బాప్‌దాదా అనేక వ్యాయామాల గురించి చెప్పారు కనుక ఏదొక డ్రిల్ వెనువెంట చేస్తూ ఉండండి. బాప్‌దాదా అందరి కోసం చెప్తున్నారు, మధ్యమధ్యలో సమయం తీసి పాతవారైనా కానీ, కొత్తవారైనా కానీ అందరూ పూర్తిగా అశరీరి అయ్యే వ్యాయామం తప్పక చేయాలి ఎందుకంటే రానున్న సమయంలో సెకండులో అశరీరిగా అవ్వవలసే ఉంటుంది. ఈ డ్రిల్ కోసం సమయం లభించటం లేదు అని కొందరు అంటున్నారు కానీ ఎవరు ఎంత బిజీగా ఉన్నా కానీ దాహం వేస్తే నీరు త్రాగడానికి లేవరా? తప్పనిసరిగా భావించి లేస్తారు కదా! అలాగే ఒక్క నిమిషం అశరీరిగా అయ్యే వ్యాయామం చేసే అభ్యాసాన్ని తప్పనిసరిగా భావించి చేయండి. ఆ సమయంలో అభ్యాసం చేయలేరు. సమయం వస్తే చేసేస్తాం అని కొందరు అనుకుంటున్నారు కదా కానీ చేయలేరు. జన్మజన్మల దేహాభిమానం యొక్క అభ్యాసం ఆ సమయంలో మిమ్మల్ని అశరీరిగా కానివ్వదు. అందువలన ఇప్పటి నుండి ఏదొక సమయం తీసి రోజంతటిలో సమయానుసారంగా ఏ సమయాన్ని నిర్ణయించుకున్నారో ఆ సెకండులో నేను అశరీరి ఆత్మను అని భావించి ఆత్మ స్థితిలో స్థితులవ్వండి. దేహాభిమానం తన వైపుకి లాగకూడదు. ఈ అభ్యాసం అందరు చేయాలి. కొత్తవారైనా, పాతవారైనా కానీ ఎందుకంటే బాప్‌దాదా చాలా సమయం నుండి ఈ విషయం చెప్తున్నారు. కానీ తప్పకుండా చేయాలి. లేకపోతే శ్రీమతం అనే చేతిలో చేయి వేసి నడవలేరు. కలిసే వెళ్తాం, కలిసే రాజ్యం చేస్తాం అనేది మీ ప్రతిజ్ఞ కదా. కనుక ఈ అభ్యాసం అందరు చేయాలి. ఇక కొత్తగా ఎవరైతే వచ్చారో అందరూ సంతోషంగా ఉండండి, వర్ధిల్లుతూ ఉండండి, ముమ్ముందుకి వెళ్తూ ఉండండి. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల దూరంగా కూర్చుని హృదయంలో లీనం చేసుకున్న పిల్లలను బాప్‌దాదా కూడా చూస్తున్నారు. అందరి ప్రేమ యొక్క సువాసన మధువనం వరకు చేరుకుంటుంది. ఇప్పుడు అందరు తీవ్రవేగంతో నడవాలి. తీవ్ర పురుషార్థం చేయాలి. తీవ్రంగా ప్రపంచ జనులలో సుఖాన్ని తీసుకురావాలి. దు:ఖిలను సుఖిగా చేయాలి. సుఖిగా తయారుచేసే సందేశాన్ని ఇచ్చి అందరికీ సుఖిగా తయారుచేయాలి. ఈ సేవలో తీవ్రత ఉంది కూడా మరియు తీసుకురావాలి కూడా. మంచిది. అందరూ కూడా మనస్ఫూర్వక చాలా చాలా ప్రియస్మృతులను స్వీకరించండి.

## నాది అనే దానిని నీదిలోకి పరివర్తన చేసి నిశ్చింతా చక్రవర్తులు అవ్వండి, బాబా ప్రేమలో మరియు సేవలో మనస్సుని ఎంతగా బిజీగా ఉంచాలంటే వ్యర్థం వచ్చే ఆస్కారం ఉండకూడదు ....3-4-12

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క నిశ్చింతాచక్రవర్తులను చూస్తున్నారు. ప్రతి బిడ్డ ఉదయమే లేచి నిశ్చింత స్థితిలో స్థితులై ప్రతి కర్మ చేస్తారు. నిశ్చింతా చక్రవర్తి జీవితం యొక్క అనుభవం పిల్లలందరికీ అనుభవమే. చక్రవర్తిత్వం కూడా మరియు నిశ్చింత కూడా. ఎంత ప్రియంగా అనిపిస్తుంది! ఎందుకంటే మీరందరు బాబాకి చింతలను ఇచ్చేసి నషాను తీసుకున్నారు. అది కూడా అవినాశి నషాను తీసుకున్నారు. ఈ నిశ్చింత జీవితం ఎంత ప్రియమైనదో ప్రతి ఒక్కరు అనుభవం చేసుకుంటున్నారు. రాత్రి పగలు ఏ విషయంలోను చింత లేదు. జీవితం ఎంత ప్రియమైనదో ప్రతి ఒక్కరు అనుభవం చేసుకుంటున్నారు. ఇలాంటి నిశ్చింతా జీవితాన్ని బాబా కేవలం ఈ ఒక్క జన్మకే ఇవ్వలేదు, అనేక జన్మలకు నిశ్చింతా చక్రవర్తులుగా చేశారని మీకు తెలుసు. నిశ్చింత జీవితం, ఇది అనుభవం చేసుకున్నట్లయితే సదా మస్తకంలో దివ్యమైన మెరిసే జ్యోతి కనిపిస్తుంది. ఒకవేళ చింత ఉన్నట్లయితే తల మీద అనేక రకాల దు:ఖపు గంపలు కనిపిస్తాయి. ఈ నిశ్చింత జీవితం యొక్క విధి చాలా సహజం. హద్దులోని నాది నాది అనేదానిని నీదిలోకి పరివర్తన చేసేయటమే. నేను మరియు నీదిలో ఒక్కటే తేడా ఉంది. నా మరియు నీ. నాదిని నీదిలోకి పరివర్తన చేసినప్పుడు జీవితం ఎంత సంతోషవంతమవుతుంది! అయిపోయింది కదా, తల ఊపండి, అయిపోయిందా! నిశ్చింత జీవితం కదా!

బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరి నుండి కోరుకునేది ఏమిటంటే, జీవితంలో చింతకు ఆధారం వ్యర్థ సంకల్పం. మరి పిల్లలందరిలో వ్యర్థ సంకల్పాలు అంశమాత్రంగా కూడా మిగలకూడదు. ఎందుకంటే మీరు నాది అనేదానిని నీదిగా పరివర్తన చేశారో అప్పుడు మీరు ఏమైపోయారు? నిశ్చింతాచక్రవర్తులు అయిపోయారు. నిశ్చింతాచక్రవర్తుల జీవితం ఎంత ప్రియమైనది! ప్రతి కర్మ చేస్తూ కూడా నిశ్చింతాచక్రవర్తి. ఏ చింత కూడా లేదు; ఎందుకు, ఏమిటి, ఎలా, ఎప్పటి వరకు... ఇవన్నీ సమాప్తమైపోయాయి. బాప్‌దాదా ఇప్పుడు ఈ సీజన్ యొక్క సమాప్తి రోజున కోరుకునేది ఏమిటంటే పిల్లలు ప్రతీ ఒక్కరూ వ్యర్థాన్ని, నాది అనే దానిని నీదిలోకి పరివర్తన చేయండి. అప్పుడు బాబాయే స్వయంగా వాటిని భస్మం చేసేస్తారు. మీరు కేవలం ఈ చిన్న తేడాను చేసి చూడండి, అంగీకారమేనా? చేయగలరా? చేయగలం అనేవారు చేతులెత్తండి.

Created by Universal Document Converter

చాలా మంచిది. ఎందుకంటే ఈ 5-6 నెలలు మీరు విశ్వంలోని దు:ఖి ఆత్మలకు మీ శక్తిశాలి వృత్తి ద్వారా సుఖశాంతి కిరణాలను ఇవ్వాలి. దీనిలోనే మీ మనస్సుని బిజీగా ఉంచండి. వ్యర్థ సంకల్పాలు కూడా దేనిలో వస్తాయి? మనస్సులోనే వస్తాయి కదా! కావున బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ప్రతీ ఒక్క నిశ్చింతా చక్రవర్తి తమ మనస్సుని అనగా వృత్తిని ఎంత బిజీగా ఉంచుకోవాలంటే వ్యర్థం వచ్చే ఆస్కారమే ఉండకూడదు. శ్రమించవలసిన అవసరము ఉండకూడదు. బాబా ప్రేమలో ఎంత బిజీగా ఉండాలంటే, వృత్తి ద్వారా సేవ చేయటంలో మనస్సుని ఎంత బిజీ చేయాలంటే యుద్ధం చేయనవసరం ఉండకూడదు. మేము అనుకోవటం లేదు కానీ వచ్చేస్తున్నాయి అని కొంతమంది పిల్లలు అంటున్నారు. దీనిని ఏమంటారు? మనస్సుని బాబా ప్రేమలో లేదా సేవలో బిజీ చేయలేదు అనవచ్చా? అందరినీ అడుగుతున్నారు, మీకు బాబాపై ఎంత ప్రేమ ఉంది అని అడిగితే ఏమంటారు? అనంతం అని అంటారు కదా! మరి ఎవరిపై ప్రేమ ఉందో వారు చెప్పిన మాట వినడం కష్టమనిపించదు. మరి మీ అందరికీ బాబాపై ప్రేమ అఖండితంగా ఉంది కదా! లేక అప్పుడప్పుడు ఉందా? సదా ఉందా లేదా అప్పుడప్పుడు ఉందా? సదా ప్రేమ ఉంది అనేవారు చేతులెత్తండి. సదా ప్రేమ ఉంది, చూడండి! ఆలోచించండి, సదా ప్రేమ ఉన్నట్లయితే బాబా చెప్పినది పిల్లలు చేయాలి కదా! ఇది తెలుసు కదా!

బాప్‌దాదా ఈ సీజన్‌లో పిల్లలతో ఇదే ధృడ సంకల్పం చేయించాల నుకుంటున్నారు. తయారుగా ఉన్నారు కదా! తల ఊపండి. దృఢ సంకల్పం చేయడానికి తయారేనా? వెనుక ఉన్నవారు తయారేనా? మాతలు కూడా తయారేనా? పాండవులు కూడా తయారేనా? చేతులు పెద్దగా ఎత్తండి. రెండు చేతులెత్తండి. ఎప్పుడూ వ్యర్థ సంకల్పాలను రానివ్వము. వాటి పని రావటం, మీ పని వాటిని సమాప్తం చేయటం. ఈ సీజన్‌లో బాప్‌దాదా రెండు విషయాలపై ధ్యాస పెట్టమని ముందుగానే చెప్పారు - 1. సంకల్పం 2. సమయం. ఈ సంగమయుగ సమయం యొక్క ఒకొక్క నిమిషానికి 21 జన్మలతో సంబంధం ఉంది అని మీకు తెలుసు. ఈ సమయంలో బాప్‌దాదాకు పిల్లలపై, పిల్లలకు బాబాపై ప్రేమ ఉంది. ఈ సంగమయుగంలో ఒక్క సెకండు, ఒక్క సెకండుకాదు ఎందుకంటే 21 జన్మలతో కనెక్షన్ ఉంది. ఒకవేళ ఇప్పుడు సమయాన్ని కాపాడుకోకపోతే 21 జన్మలు పోగొట్టుకున్నట్లే. బాబాపై ప్రేమ ఉంది. ప్రతి ఒక్కరూ బాబాతో ఉండాలి, ఇప్పుడు కూడా ఉండాలి, కలిసి వెళ్ళాలని అనుకుంటారు. ఇక ఇంటికి తిరిగి వెళ్ళాలి కదా! ఇంట్లో కూడా కలిసి ఉండాలి మరియు రాజ్యంలో కూడా కలిసి బాప్‌దాదాతో పాటు విశేషంగా బ్రహ్మాబాబాతో పాటు రాజధానిలో సమీపంగా ఉండాలి కనుక బ్రహ్మాబాబా అయితే ఫరిస్తా రూపంలో ఉన్నారు. మరి మీరు కలిసి వెళ్ళాలంటే ఏమి చేయాలి? ఫరిస్తాగా అవ్వవలసి ఉంటుంది కదా! ఫరిస్తా అవుతారా, అవ్వవలసిందే.

బ్రహ్మాబాబా చేతిలో చేయి వేసి కలిసి వెళ్ళాలి కదా, మరి చేయి ఏమిటి? ఫరిస్తాకు స్థూల చేయి ఉండదు కదా, మరయితే బ్రహ్మాబాబా చేతిలో చేయి వేయడం అంటే ఏమిటి? శ్రీమతము. బాప్‌దాదా శ్రీమతం ఇదే - ఇప్పుడు నిశ్చింతా చక్రవర్తులై సదా ఎలాగైతే మీ జగదాంబ పురుషార్థం చేశారో, బాబా చెప్పటం జగదాంబ చేయటం, ఇలా జగదాంబను అనుసరించండి. సమయం మరియు సంకల్పాన్ని సఫలం చేసుకోవలసిందే. వ్యర్థంగా వెళ్ళకూడదు. చెప్పాను కదా, ఒకొక్క సంకల్పానికి 21 జన్మలతో సంబంధం ఉంది. కనుక సదా మనస్సుని బిజీగా ఉంచండి అని

Created by Universal Document Converter

బాప్‌దాదా కోరుకుంటున్నారు. మురళీ మననం చేయటంలోనో లేదా సేవలోనో ప్రతి సమయం బిజీగా ఉంచండి. మీ చార్టు మీరు తయారుచేసుకోండి. ప్రతి సమయము మధ్యమధ్యలో బాప్‌దాదా చెప్పిన భిన్న బిన్న వ్యాయామాలు చేయండి. వ్యాయామాలు తెలుసు కదా - అశరీరిగా అయ్యే వ్యాయామం, మీ మూడు స్వరూపాల స్మృతి యొక్క వ్యాయామం. తెలుసు కదా! ఎలాగైతే బాబాకు మూడు రూపాలున్నాయో అలాగే మీకు కూడా మూడు రూపాలున్నాయి. బ్రాహ్మణులు, ఫరిస్తా మరియు దేవత. ఈ మూడు రూపాల వ్యాయామం చేయటంలో మీ మనస్సుని బిజీగా ఉంచండి. కనుకనే మహామంత్రం ఏమిటి? మన్మనాభవ!

ప్రతి బిడ్డపై బాప్‌దాదాకి చాలా చాలా ప్రేమ ఉంది కనుక పిల్లలందరు విజయీ భవ! అనే వరదానిలుగా అవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. చెప్పాను కదా - మేము విజయీ అవుతాం కానీ మాల 108 మాత్రమే ఉంది కదా, కనుక విజయీలుగా అయ్యే మాలలోకి రాలేము కదా అని కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు. కానీ బాప్‌దాదాకి ఎంత ప్రేమ ఉందంటే మీరు విజయీలుగా అయితే బాప్‌దాదా మాలలో కూడా వరుసలు జోడిస్తారు. మీరు కేవలం విజయీగా అవ్వండి అంతే. ఏమని భావిస్తున్నారు? విజయీ అవ్వవలసిందే కదా! లేక కేవలం 108 మంది మాత్రమే విజయీలుగా అవుతారా? కాదు. బాబా పిల్లలందరూ విజయీలే. బాప్‌దాదా పిల్లలందరి మస్తకంలో ఏమి చూస్తున్నారు? విజయీ తిలకం. ఎందుకంటే సాధారణ రూపంలో ఉన్న బాబాని గుర్తించారు కదా! ఆఖరు పిల్లవాడైనా కానీ, పురుషార్థంలో డీలా అయినా కానీ వారిలో ఉన్న విశేషత ఏమిటంటే సాధారణ  రూపంలో ఉన్న బాబాను గుర్తించి నా బాబా అని అన్నారు కదా! అందువలన పిల్లలందరు ధైర్యంతో విజయం పొందాలి. కేవలం ఏమి చేయాలి? శ్రమ అనే విషయం లేదు, ప్రేమ యొక్క విషయము. బాప్‌దాదాపై ప్రేమ ఉంది. పరివారంపై ప్రేమ ఉంది అంటే ప్రేమ ఉన్నవారి నుండి దూరంగా ఉండలేరు. మరి బ్రహ్మాబాబాపై ఎంత ప్రేమ ఉంది? బ్రహ్మాబాబాపై, శివబాబాపై మాకు అఖండిత ప్రేమ ఉంది అని ఎవరైతే భావిస్తున్నారో వారు చేతులెత్తండి. అఖండిత ప్రేమ. అఖండిత ప్రేమ? చాలా మంచిది. మరి వచ్చే సీజన్‌కి బాప్‌దాదా ఏమి చూడాలని ఆశిస్తున్నారు? తెలుసు కదా! 5నెలలు, 6 నెలలు సమయం ఉంది మీకు, వ్యర్థం నుండి సమర్థ సంకల్పాలు చేయడానికి.

మధువనం వారు నిల్చోండి. క్రింద ఉండేవారైనా, పైన  ఉండేవారైనా,  చాలా  మంది ఉన్నారు. మధువనం వారు బాప్‌దాదాకి ప్రియమైనవారు. అంటే మిగతావారు ప్రియమైనవారు కాదని కాదు. అందరూ ప్రియమైనవారే కానీ మధువనం వారిపై ఒక విషయం గురించి విశేషమైన ప్రేమ ఉంది, అది ఏమిటి? మనస్సులో అయితే అందరూ గుర్తు చేస్తారు. అందరూ యోగి ఆత్మలే, అందరూ జ్ఞాని ఆత్మలే కానీ మధువనం వారికి తమ భవిష్యత్తు సహజంగా తయారుచేసుకునేటందుకు ఒక సహాయం లభించింది. ఆ సహాయం ఏమిటి? ఎవరు మధువనానికి వచ్చినా కానీ వారి సేవకు మీరు నిమిత్తులవుతారు. భోజనం తయారుచేసేవారు కావచ్చు, ఏ డ్యూటీ చేసేవారైనా కావచ్చు, బాప్‌దాదా అంటారు, తుడిచే సేవలో ఉన్నవారు కూడా భాగ్యశాలులే ఎందుకని? ఎవరు వచ్చినా కానీ వారు ఈ వాతావరణాన్ని చూసి, మీ మనస్సులోని ప్రేమశక్తిని చూసి సంతోషిస్తారు. భోజనం తయారుచేసేవారు కావచ్చు, మరే ఇతర డ్యూటీ కావచ్చు కానీ మధువనం వారికి అవకాశం లభించింది. మధువనాన్ని ప్రేమ మరియు శక్తిశాలి వాతావరణంగా

Created by Universal Document Converter

తయారుచేసే అవకాశం ఉంది. అందుకే బాప్‌దాదా మధువనం వారికి చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ సీజన్ సమాప్తం, రాబోయే సీజన్‌కి మీ మనస్సులలో ఆత్మలను సంతుష్టం చేయడానికి మరియు శక్తిశాలిగా అనుభవం చేయించడానికి నిమిత్తమవుతూ ఉండాలి. కావున అందరూ మధువనం వారికోసం చప్పట్లు కొట్టండి. మంచిది. ఈరోజు అమృతవేళ బాప్‌దాదాకి మధువన సేవాధారులు కనిపించారు. ప్రతి ఒక్కరితో బాప్‌దాదా వతనంలో కూడా కలిశారు మరియు ప్రత్యేకంగా, మీకు ఇంతకు ముందు కూడా చెప్పాను కదా, నాలుగు గంటలకు అడ్వాన్స్‌గా వెళ్ళిపోయిన మీ దాదీలు తప్పక వస్తారు. అలాగే ఈరోజు కూడా విశేష దాదీలు, విశేష అన్నయ్యలు చేరుకున్నారు. వారు విశేషంగా మధువనం వారిని ప్రత్యక్షం చేయమన్నారు. విశేషంగా దీదీ మరియు దాదీ, విశేష అన్నయ్యలు కూడా మధువనం వారిని గుర్తు చేసుకున్నారు. విశేషంగా దాదీ గుర్తు చేశారు. అంతేకాకుండా వతనం యొక్క మామిడిపండు, వతనం యొక్క పళ్ళు ఎంత బావుంటాయో మీకు తెలుసు కదా, ఫలాల కోసం కర్రను వాడవలసిన పనిలేదు. ఏ పళ్ళను కావాలంటే ఆ పళ్ళను మీ చేతులతోటే తీసుకోగలరు. ఈరోజు మధువనం వారితో మామిడిపళ్ళ పిక్నిక్ చేసుకుంటాం అని దాదీ అన్నారు. ఇతర దాదీలు కూడా వారితో పాటు ఉన్నారు. విశేష అన్నయ్యలు కూడా ఉన్నారు. మధువనం గురించి దాదీ మనస్సులో ఏముందో అడగండి అని బాబా చెప్పారు. అప్పుడు దాదీ ఏమి చెప్పారో తెలుసా? తెలుసా? మీకు తెలుసు. దాదీ అయితే మీకు తెలుసు కదా! దాదీ అన్నారు, ఇప్పటి వరకు నా మనస్సులో ఇంకా ఉన్న సంకల్పం ఏమిటంటే, మధువనంలో ఉన్న ప్రతి ఒక్కరు, పురుషార్థంలో లోపం ఉన్నా కానీ దాని కోసం పురుషార్థం చేయాలి కానీ మేము మధువనం వారినుండి ఒకటి కోరుకుంటున్నాం, వారు ఏమనుకుంటున్నారు? ఒకొక్క మధువన నివాసి బాబా సమానంగా అవ్వాలి. అసలైతే అందరూ అవ్వాలి కానీ విశేషంగా మధువనంవారు. మధువనం వారికి దాదీపై ప్రేమ ఉంది, ఇది దాదీకి తెలుసు. మరి ప్రేమకు బదులుగా ఏమి కోరుకుంటున్నారంటే ఎలా అయితే మమ్మా లక్ష్యం పెట్టుకున్నారో, బాబా చెప్పటం మమ్మా చేయటం. ఇది అయితే మధువనం వారికి తెలుసు. అలాగే అమృతవేళ నుండి రాత్రి వరకు మధువనం వారు ప్రతి ఒక్కరూ, ఒకవేళ బాబాపైనే కాకుండా మాపై కూడా ప్రేమ ఉన్నట్లయితే, దాదీలపై కూడా ప్రేమ ఉంది కదా, ఎలా అయితే మమ్మా బాబా చెప్పిన ప్రతీ సలహాను జీవితంలో ఆచరించారో అలా మేము కూడా చేశాము అనాలి. దాదీలపై ప్రేమ ఉన్నట్లయితే ఇదే చేసి చూపించండి. ఉదయం నుండి రాత్రి వరకు దాదీలకు లేదా బాబాకు లేక ఎవ్వరికి నచ్చని సంకల్పాలు, మాటలు, కర్మలు చేయకండి. మా ఈ సందేశాన్ని ప్రత్యేకంగా మధువనంవారికి అందించండి అన్నారు. అప్పుడు మేము దాదీతో అన్నాము (గుల్జార్ దాదీ) దాదీ! మీరు ఎప్పుడైనా మధువనం వస్తారా? ఇప్పుడు నేను (గుల్జార్ దాదీ) వతనం యొక్క సమాచారాన్ని మధువనం వారికి వినిపిస్తున్నాను. నేను (గుల్జార్ దాదీ) అన్నాను – దాదీ, మధువనం వారైతే మీరు ఏది చెప్తే అది చేస్తారు. మరి, నేను నిజమే చెప్పాను కదా, చేస్తారా? చేతులెత్తండి. రెండు రెండు చేతులెత్తండి. చేస్తారా? చాలా మంచిది.

మరి ఈరోజు ఈ సీజన్ ఆఖరు. వతనంలో ఇంకా కూడా శోభ ఉంది. మధువనంవారందరు గుప్తమైపోయారు, దాదీలైతే డబల్ విదేశీయులను కూడా ప్రత్యక్షం చేసుకున్నారు. డబల్ విదేశీయులు నిల్చోండి. మరి విశేష దాదీలే కాకుండా దాదీ కూడా ఏమంటున్నారంటే మాకు డబల్ విదేశీయుల

Created by Universal Document Converter

యొక్క ఒక విషయం చాలా బాగా నచ్చుతుంది ఎందుకంటే మేము అక్కడ ఉన్నప్పుడు వీరి సీజన్ ప్రారంభమైంది, అప్పుడు మేము చూసినది ఏమిటంటే మధువనం రావడానికి టికెట్ కోసం డబ్బు ఎంతో యుక్తులతో ప్రోగు చేసేవారు. ఇలా రకరకాల యుక్తులతో డబ్బు ప్రోగు చేసుకుని మధువనం వచ్చారు అని వినగానే మాకు చాలా ప్రేమ కలిగేది. అంతే కాకుండా డబల్ విదేశీయులలో చాలా మంచి ఉత్సాహ ఉల్లాసాలు ఉండటం చూశాము. రాగానే నా బాబా అంటూ ఎంత సంతోషిస్తారంటే నాది అన్న వెంటనే నావారిగా అయిపోయేవారు. వారి ముఖం, వారి ఉత్సాహం చాలా బాగా కనిపించేవి. అందువలన డబల్ విదేశీయులకు మేము మరియు బాప్‌దాదా చెప్పేది ఏమిటంటే డబల్ విదేశీయులు మధువనానికి అలంకారం. డబల్ విదేశీయులు మధువన కార్యాలను ఎంతో శ్రద్ధగా చేస్తారు. కావున డబల్ విదేశీయులకు మా తరపున కూడా చాలా చాలా చాలా చాలా ప్రియస్మృతులు ఇవ్వండిమరియు చెప్పండి – సదా బాబా హృదయంలో మీరు ఉన్నారు, మీ హృదయంలో బాబా ఉన్నారు ఈ వరదానమును మా తరపున వారికివ్వండి. ఇది ఈరోజు అమృతవేళ వతన సమాచారము.

నలువైపుల ఉన్న అందరూ, దూరంగా ఉన్నవారైనా, దగ్గరగా ఉన్నా కానీ అందరిలో బాప్‌దాదా ఏమి చూస్తున్నారు? ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న సితార కనిపిస్తుంది? మేము ఎలా అవ్వాలి? అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మనస్సులో ఉంది. బాబా ఎలా ఉన్నారో మీరు కూడా అలాగే అవ్వండి. ఈ ఉత్సాహ ఉల్లాసాలు కూడా అందరి మనస్సులో ఉన్నాయి.

బాప్‌దాదా ఈ సీజన్‌లో విశేషంగా టీచర్లను లేవమంటున్నారు.టీచర్స్ నిల్చోండి. ఎంతమంది టీచర్‌లు ఉన్నారు? హాల్‌లో 400 మంది టీచర్స్ ఉన్నారు. టీచర్లను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, ఎందుకంటే బాబా సమానంగా సీట్ లభించే భాగ్యం పొందారు. బాబా మురళీని వినిపించే సీట్ లభించింది. బాబా సదా టీచర్లను సహచరులు అని అంటారు. ఇప్పుడు టీచర్ల నుండి బాప్‌దాదా ఒక విషయం కోరకుంటున్నారు. చెప్పనా? బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే టీచర్ ప్రతి ఒక్కరు తమ ముఖం ద్వారా బ్రహ్మాబాబా సమానంగా సంతోషంగా కనిపించాలి. లోపల పురుషార్థం జరుగుతున్నప్పటికీ బయట మీ ముఖం ద్వారా బాబా ప్రత్యక్షమవ్వాలి. ఎవరు చూసినా కానీ మీలో వారికి ఒక మెరుపు కనిపించాలి. ఇలా ముఖం ద్వారా సేవ చేసేవారు బాబాను ప్రత్యక్షం చేస్తారు. బాబాను మీ ముఖం ద్వారా ప్రత్యక్షం చేసే సమయం ఇప్పుడు వచ్చేసింది. టీచర్లకు నా బాబా అని సదా స్వతహాగా గుర్తుంటుంది. ఇప్పుడు ముఖం ద్వారా బాబాను ప్రత్యక్షం చేయాలి. చెయ్యగలిగితే చేయండి, చూడండి, అందరూ ఏమంటారు? ఫలితం ఏమి వచ్చింది? బ్రహ్మాకుమారీలు చాలా మంచి కార్యం చేస్తున్నారు అంటున్నారు. బాబా ప్రత్యక్షమవ్వలేదు, ఇంకా గుప్తంగానే ఉన్నారు. మరి ఇప్పుడు సమయం సమీపంగా వస్తున్నందున మీ ద్వారా అది నిమిత్త టీచర్లయినా, ఇతర పిల్లలైనా కానీ ఇప్పుడు బాబాని ప్రత్యక్షం చేయాలి. బ్రహ్మాకుమారీలు మంచి కార్యం చేస్తున్నారు, ఇది అయితే అయ్యింది, ఇక్కడి వరకు చేరుకున్నారు, కానీ స్వయం పరమాత్మ బ్రహ్మా తనువులో ప్రత్యక్షమై బ్రహ్మాకుమారీలను ఇంతటి యోగ్యంగా చేస్తున్నారు అని ఇప్పుడు ప్రత్యక్షమవ్వాలి. ఇప్పుడు ఇంకా ఈ విషయం మిగిలి ఉంది. నా బాబా వచ్చేశారు అనే పాట పాడుతూ ఉంటారు. కానీ భగవంతుడు స్వయంగా ప్రత్యక్షమై ఈ సోదరీ సోదరుల ద్వారా కార్యం చేయిస్తున్నారు అని ప్రత్యక్షమవ్వాలి. ఈ ప్రత్యక్షత

Created by Universal Document Converter

చేయాలి కదా! ఎప్పుడు చేస్తారు? ఇప్పుడే కదా! ఇప్పుడు ప్రారంభించి వచ్చే సీజన్ లోపు చేస్తాం. మీరందరు కూడా ఇందులో ఉన్నారు. వచ్చే సీజన్‌కి అయిపోతుందా? అలా అనుకునేవారు చేతులెత్తండి, చేతులు కొంతమందే ఎత్తుతున్నారు. ఎత్తని వారు చూస్తారు, మీరు చేస్తారు. టీచర్లయితే సంకల్పం చేశారు కదా, ఎందుకంటే చూస్తూనే ఉన్నారు. అన్నీ అకస్మాత్తుగా జరగనున్నాయి అని బాప్‌దాదా చెప్తూనే ఉన్నారు. అకస్మాత్తుగా అంటూ కూడా చాలా సమయం అయిపోయింది అని కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు. కానీ అకస్మాత్తుగా కూడా ఎప్పుడు జరుగుతుందంటే పిల్లలు బాబా సమానంగా అయినప్పుడు. మీ ముఖం, మీ ఒకొక్క మాట బాబాను ప్రత్యక్షం చేయాలి. జరగవలసిందే. జరగవలసిందే కానీ కేవలం నిమిత్తంగా అవ్వాల్సి ఉంది. ఇప్పుడు వచ్చే సీజన్‌కి ఏమి చేస్తారు? 1.స్వయాన్ని బాబా సమానంగా చేసుకోవటం, ఏ లోపం ఉండిపోయినా కానీ దానిని సంపన్నం చేయండి. బాప్‌దాదాకి ఏ విషయం గురించి సంతోషంగా ఉంది? పిల్లలు చిన్న, పెద్ద సెంటర్లు వాణి ద్వారా తాము ఏమి చేస్తున్నారో ప్రసిద్ధి చేశారు. వాతావరణాన్ని మార్చారు, దీని కోసం బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎవరు ఎక్కడ కార్యక్రమాలు చేసినా మంచిగా చేశారు. బ్రహ్మాకుమారీలు 75 సం॥ల నుండి నిజంగానే గుప్తంగా తమ కార్యాలను చేసుకుంటూ వచ్చారు అని అందరికీ కూడా అర్థమైంది. ఇప్పుడు బ్రహ్మాకుమారీల భగవంతుడు బాబా వచ్చారు అని అందరూ అనాలి. లక్ష్యం ఉంది కదా! వచ్చే సీజన్‌లోపు ఈ కార్యం ప్రారంభించాలి.దీని కోసం ప్రత్యక్ష కార్యక్రమాన్ని తయారుచేయండి. కార్యక్రమం తయారుచేస్తారు కదా! మీటింగ్ పెట్టుకుంటారు కదా! ఇప్పుడు పిల్లలందరికీ వారసత్వాన్నిచ్చే బాబా వచ్చారు అనే విషయం తెలియాలి కదా! మీటింగ్‌లో ఈ కార్యక్రమాన్ని తయారుచేయండి. ఎవరూ వంచితులుగా మిగిలిపోకూడదు. బాబాకి అయితే పిల్లల దు:ఖం చూసి చాలా దయ కలుగుతుంది. దు:ఖంలో మొర పెట్టుకున్నప్పుడు బాబాకు దయ కలుగుతుంది. దేవీదేవతలైన మిమ్మల్ని కూడా ఎంతగానో పిలుస్తూ ఉంటారు. మరి వచ్చే సీజన్‌లో 1. వ్యర్థం యొక్క నామరూపాలు ఉండకూడదు. అంగీకారమేనా? అంగీకరించారా? మనస్సు యొక్క చేతిని ఎత్తండి. వ్యర్థం అంటే ఏమిటో తెలియకుండా అయిపోవాలి. ఎలాఅయితే స్వర్గం యొక్క రాజకుమారులకు దు:ఖం, అశాంతి గురించి ఏమీ తెలియదు, వ్యర్థం గురించి మాట్లాడితే ఏమంటున్నారు? అది ఏమిటి? అంటారు. అలాగే బ్రాహ్మణ పరివారంలో వ్యర్థమంటే ఏమిటో తెలియకూడదు. స్వచింతన. మంచిది.

**నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా యొక్క హృదయపూర్వక ప్రియస్మృతులు మరియు దానితోపాటు బాబా పిల్లలందరినీ తమ స్వమాన నషాలో స్థితి అయి ఉండటం చూసి హర్షిస్తున్నారు. ఎప్పుడు కూడా స్వమానాన్ని వదిలి పెట్టకండి. స్వమానధారి అంటే సదా సర్వ ప్రాప్తివంతులు. స్వమానాల లిస్టు చాలా పెద్దది. రోజూ ఒక్కొక్క స్వమానాన్ని స్మృతిలో పెట్టుకుని స్వరూపంలోకి తీసుకువస్తూ తీవ్ర పురుషార్థీలుగా అయ్యి ముందుకు వెళ్తూ ఉండండి. బాప్‌దాదాను హృదయంలో కూర్చోబెట్టుకుని స్వయాన్ని బాప్‌దాదా హృదయంలో కూర్చోబెట్టుకుని నిర్భయులుగా అయ్యి మాస్టర్ సర్వశక్తిమంతులుగా అవ్వండి. ఎగురుతూ ఉండండి మరియు ఎగురుస్తూ ఉండండి. ఓం శాంతి.**

Created by Universal Document Converter

## సంతుష్టమణుల యొక్క భాగ్యం, మనస్సులోని పాట – పొందవలసినదేదో పొందాము.... 30-11-12

ఈరోజు పిల్లల యొక్క స్మృతి మరియు ప్రేమ బాప్‌దాదాని ఈ సాకార ప్రపంచంలోకి ఆకర్షించింది, పిలిచింది. బాప్‌దాదా కూడా పిల్లలని సాకార ప్రపంచంలో సాకార రూపంలో చూస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలందరు కూడా బాబాని చూస్తున్నారు మరియు బాబా కూడా సాకార స్వరూపంలో చూస్తున్నారు. మరియు నలువైపుల ఉన్న పిల్లలందరి గురించి ఓహో పిల్లలూ! అని మనస్సులో పాడుకుంటున్నారు. కల్పకల్పం పాత్రులయ్యే పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతీ ఒక్కరి భాగ్యం మరియు ప్రాప్తిని చూసి కలయిక జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరి బాగ్యాన్ని చూసి మనస్సులో హర్షిస్తూ ఉన్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో భాగ్యం యొక్క మెరుపు కనిపిస్తూ ఉంది. మస్తకంలో ప్రాప్తి యొక్క లైట్ వెలుగుతూ ఉంది. చేతుల్లో జ్ఞాన భండారా కనిపిస్తూ ఉంది. హృదయంలో మనోభిరాముడు కనిపిస్తూ ఉన్నారు. పాదాలలో అడుగులో కోటానుకోట్ల సంపాదన కనిపిస్తూ ఉంది. ఇటువంటి భాగ్యాన్ని చూసుకుని ప్రతి ఒక్కరి ముఖం మెరిసిపోతూ ఉంది. నలువైపుల ఉన్న పిల్లలందరు సంతుష్ట స్వరూపంలో కనిపిస్తూ ఉన్నారు. ఇలా మెరుస్తూ ఉన్న ముఖాన్ని చూసి, వీరికి ఏమి దొరికిందో! అని ఇతరాత్మలు అనుకుంటూ ఉన్నారు. మరి మీరు ఏమి జవాబు చెప్తారు? పొందవలసినది ఏదైతే ఉందో అది పొందాము.....అందరు సంతుష్టమణుల రూపంలో మెరుస్తూ ఉన్నారు. మీ మూర్తిని మీరు కూడా ఈవిధంగా చూసుకుంటున్నారు కదా! ఇటువంటి సంతుష్ట మణి ఆత్మలను చూసి బాప్‌దాదా ఏమి పాట పాడుకుంటున్నారంటే – ఓహో నా సంతుష్టఆత్మలూ ఓహో!

ఈరోజు కేవలం పిల్లల యొక్క నిందను తొలగించుకోవడానికి వచ్చాను. మీ అందరి నింద పూర్తయ్యింది కదా! ఇక ముందు డ్రామా ఎలా నిమిత్తం చేస్తుందో అలా కలుసుకుంటూ ఉంటాను. ఈరోజు డ్రామాలో మిలనం ఇంత వరకే ఉంది. పిల్లలందరూ రథానికి (గుల్జార్‌దాదీ) మంచిగా సేవ చేశారు. ఆ సేవకి నిమిత్తమైన ఆత్మలందరికీ బాప్‌దాదా అభినందనలు చెప్తున్నారు. ఇప్పుడు కేవలం పిల్లల యొక్క నిందను తొలగించుకోవడానికే వచ్చాను. అందరూ బావున్నారా? మంచిగా ఉన్నారా, చేతులెత్తండి. రథానికి సేవ చేసిన వారికి మనస్ఫూర్వక అభినందనలు. రథాన్ని ఎక్కడ (దాదీ అహ్మదాబాద్‌లో హాస్పిటల్‌లో ఉండగా బాబా వచ్చారు) ఉంచవలసి వచ్చినా కానీ బాప్‌దాదా చూశారు, గుజరాత్ కూడా తక్కువైనది కాదు. గుజరాత్ వారు ఎక్కడున్నారు! బాప్‌దాదా మరియు నిమిత్తమైన పాండవుడు నిర్వైర్ పిల్లవాడు కూడా చాలా సహాయం చేశారు. రండి, (సరళాదాదీని) చాలా మంచిగా చేశారు. నిమిత్తంగా అయ్యి దాదీలందరినీ సంభాళించి నందుకు మీకు మరియు మీ తోటి వారికి చాలా చాలా అభినందనలు. (ఆ సమయంలో జానకీ దాదీకి కూడా గాయం అయ్యింది) మంచిది, విన్నాను. అన్నీ సరి అయిపోవలసిందే. జానకీ దాదీతో – అందరు కలసి మంచిగా పాత్రను అభినయించారు. దాదీ (గుల్జార్‌దాదీ) మాట వచ్చేస్తుంది. ఈరోజు కేవలం కలుసుకునేటందుకే వచ్చాను. ఇక మీదట బాప్‌దాదా వస్తూ ఉంటారు మరియు కలుసుకుంటూ ఉంటారు. మంచిది. ముగ్గురు పెద్ద అన్నయ్యలతో – ఇప్పుడు బాప్‌దాదా అద్భుతం చూడాలనుకుంటున్నారు. ఏమి అద్భుతం చూడాలనుకుంటున్నారు? పరివారానికి మీ

Created by Universal Document Converter

ముగ్గురిపై చాలా ఆశలు ఉన్నాయి. ఇప్పుడు బాప్‌దాదా అనుకుంటున్నారు - ఆలోచనలు రకరకాలుగా ఉంటాయి, వేర్వేరుగా ఉంటాయి కానీ ఒకరి ఆలోచనలను ఒకరు కలుపుకోవాలి, ఇది మీ చేతుల్లోనే ఉంటుంది. బాప్‌దాదా కూడా నిమిత్త పాండవులైన మీ నుండి ఈ అద్భుతాన్ని చూడాలనుకుంటున్నారు. ఆలోచనలు రకరకాలుగా ఉంటాయి కానీ కలుపుకోవటం అనేది కూడా ఉంటుంది కదా! ఇప్పుడు ముగ్గురు ఈ అద్భుతాన్ని చూపించాలి. ముగ్గురు ముగ్గురు కాదు, ఒక్కరే. ఇక మిగిలినదంతా బాపుంది, నిమిత్తమై నడిపిస్తూ ఉన్నారు. మంచిది.

దేశ విదేశాలలోని సోదరీసోదరులకు చాలా చాలా అభినందనలు. ఎందుకంటే నిమిత్త ఇద్దరు దాదీలను చాలా మంచిగా సంభాళించారు. కనుక విశేష అభినందనలు. అన్ని వైపుల ఉన్న సోదరీసోదరులకు విశేష ప్రియస్మృతులను ఇస్తున్నారు మరియు సదా మనస్సులో నిండి ఉంటారు. కనుక సదా స్మృతిలో ఉండండి మరియు స్మృతిని ఇప్పిస్తూ ఉండండి. మంచిది.

కలుసుకోవాలి, కలుసుకోవాలి, కలుసుకోవాలి ఈరోజు అందరికీ ఇదే సంకల్పం ఉంది కదా, అది శరీర లెక్కతో పూర్తయ్యింది. ఇక మీదట డ్రామాలో ఎలా ఉంటే అలా కలుసుకుంటూ ఉంటారు. బాప్‌దాదా తన పిల్లల నుండి ఎప్పుడూ దూరంగా ఉండలేరు. ఎలాగైతే పిల్లలు బాబా నుండి దూరంగా ఉండలేరో అలాగే బాబా కూడా పిల్లల నుండి దూరంగా ఉండలేరు. బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు, అభినందనలు కూడా ఇస్తున్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరు ఇలా భావించండి - నేను బేహద్ కార్యం కోసం, కేవలం స్వయం కోసం మాత్రమే కాదు, స్వయంతో పాటు సేవ కోసం కూడా నిమిత్తంగా ఉన్నాను. ఇప్పుడు ఇటువంటి అద్భుతం చేసి చూపించండి. ప్రపంచం అలజడిగా ఉంది, అలజడిని అచంచలంగా మార్చే నిమిత్తులు మీరు. వారు తమ పనిని వదలరు, కనుక మీరు కూడా స్వయంగా నిమిత్తంగా భావించి వారు అలజడి చేస్తుంటే మీరు అచంచలంగా ఉండాలి. ఇద్దరు వెనువెంట పాత్ర అభినయించండి. మంచిది. ఈరోజు కేవలం కలుసుకునేటందుకే వచ్చాను.

మహారాష్ట్ర, ముంబయి, ఆంధ్రప్రదేశ్ సోదరసోదరీల సేవా అవకాశం - అందరూ చేయి ఊపుతున్నారు. ప్రతి ఒక్క జోన్‌కు నిమిత్తంగా అయ్యే పాత్ర లభించింది. ప్రతి ఒక్కరు పాత్రను అభినయించారు. ఇక మీదట కూడా నిర్వహిస్తారు, ఇది కూడా బాప్‌దాదా చూశారు.

నాలుగు వింగ్స్, ఎడ్యుకేషన్, ధార్మిక, సైన్సు ఇంజనీరు, కల్చరల్ మరియు క్యాడ్ గ్రూపులు వచ్చాయి. వింగ్స్ వారు ఎవరెవరు ఉన్నారో, ప్రతి ఒక్క వింగ్ ఒకదానికంటే మరొకటి ముందు ఉంది. ధ్యాస పెట్టి కార్యాన్ని ముందుకి నడిపిస్తున్నారు. దీనికి అభినందనలు, అభినందనలు.

నలువైపుల ఉన్న పిల్లలకు తమ తమ కార్యాలను చేస్తున్నందుకు అభినందనలు. ఇక ముందు కూడా ప్రతి వింగ్ మరియు ప్రతి జోన్ ముమ్ముందుకి వెళ్తూ ఉంటారు. దీనికోసం బాప్‌దాదా యొక్క అభినందనలు.

డబల్ విదేశీయులు ఎవరైతే వచ్చారో వారు నిల్చోండి. బాప్‌దాదా ఇప్పుడు డబల్ విదేశీయులు అని అనరు, డబల్ పురుషార్థిలు. ఎందుకంటే నలువైపుల డబల్ పురుషార్థీలు పెరుగుతున్నారు. చిన్న చిన్న స్థానాలలో కూడా ధ్యాస పెడుతున్నారు అందువలన సేవ కోసం అభినందనలు. ఇప్పుడు డబల్ విదేశి అని అనకండి, డబల్ తీవ్ర పురుషార్థి అని అనండి. అందరి కంటే దూరం ఎవరిది? అందరి కంటే దూరం ఎవరిది? అమెరికా వారిది. అది కూడా

Created by Universal Document Converter

ఈ ప్రపంచంలోనిదే కదా! కానీ బాప్‌దాదా ఎక్కడి నుండి వచ్చారు? పిల్లలు పిలిచారు బాబా హాజరయ్యారు. శరీరం ఎలా ఉన్నా కానీ, పిల్లలు పిల్లలే కదా! బాబా సదా అలాగే అంటూ హాజరవుతారు. నలువైపుల వారు చాలా చాలా మంచిగా తమ తమ పాత్రను అభినయించారు, బాబా చెప్పారు పిల్లలు చేశారు, ఇటువంటి పిల్లలు సదా బాబా యొక్క హృదయంలో ఉంటారు. నలువైపుల ఉన్న ఇటువంటి పిల్లలకు కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు. మంచిది.

(జానకీ దాదీ తలకి గాయం అయ్యింది) ఇలా జరుగుతూనే ఉంటాయి, ఏమీ పర్వాలేదు. మరింత అందంగా అయ్యారు. (దాదీ తల మీద నుండి ముసుగు వలె కప్పుకుని ఉన్నారు) దాదీ, దాదీ అని అంటారు, మరి దాదీ రూపాన్ని కూడా చూడాలి కదా! (జయంతి అక్కయ్యతో) మీరు మంచిగా ఉన్నారా? (హంసా అక్కయ్య మరియు ప్రవీణ అక్కయ్యతో) అలసిపోవటం లేదు కదా. మంచిది. (హంసా అక్కయ్యతో) సేవ మంచిగా చేస్తున్నారు, మీరు చేసే సేవ చూసి వారికి కూడా ఉల్లాసం వస్తుంది కావున వారి అభినందనలు కూడా లభిస్తూ ఉంటాయి. నిమిత్తంగా అయినవారివి. డాక్టర్లకు కూడా స్మృతినివ్వండి. (ఇలా ఇద్దరు దాదీలకు ఎందుకు జరిగింది?) దీనికి జవాబు డ్రామా ఇస్తుంది. డ్రామా. ఇంతకంటే ఏమీ చెప్పలేం. డ్రామా డ్రామాయే. (నీలూ అక్కయ్య ఫిర్యాదు చేస్తున్నారు) ఏమి అనాలనుకుంటే అది అనండి. మంచిది. అందరు బిందు రూపంలో స్థితులవ్వండి.

## నాది అనే దానిని నీదిలోకి పరివర్తన చేసి డబల్ కిరీటధారులుగా, నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి ....15-12-12

ఈరోజు సభ అంతా నిశ్చింతాచక్రవర్తులదిగా కనిపిస్తుంది. ఎందుకంటే చింత బాబాకి ఇచ్చేసి నషాను తీసుకున్నారు. మీరందరు కూడా ఉదయం నుండి రాత్రి వరకు నిశ్చింతా చక్రవర్తులు ఎందుకంటే స్వరాజ్యం లభించింది. మరి పరిశీలించుకుంటున్నారా, ఎందుకంటే నిశ్చింతా చక్రవర్తుల గుర్తు - వారి మస్తకం ప్రకాశముతో మెరుస్తూ ఉంటుంది మరియు నిశ్చింతా చక్రవర్తులుగా ఉన్నట్లయితే డబల్ కిరీటధారులుగా ఉన్నట్లు అర్థం. డబల్ కిరీటధారులే నిశ్చింతా చక్రవర్తులు. మరి మీరందరు స్వయాన్ని నిశ్చింతగా మరియు చక్రవర్తులుగా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ డబల్ కిరీటధారులుగా లేకపోతే అంటే నిశ్చింతగా లేకపోతే శిరస్సుపైకి ఏమి వస్తుంది? చెత్త బుట్ట. మరి ఏది మంచిగా అనిపిస్తుంది? బాప్‌దాదా ఈరోజు పిల్లలందరినీ డబల్ కిరీటధారులుగా, నిశ్చింతా చక్రవర్తులుగా చూసి ఆనందిస్తున్నారు. మీరందరు భగవంతుని సహచరులు స్వయాన్ని అలా అనుభవం చేసుకుంటున్నారా? లేక ఒకసారి చేసుకుంటూ మరోసారి చేసుకోవటం లేదా? ఈ డబల్ కిరీటం కల్పం మొత్తంలో కేవలం పిల్లలైన మీకే లభిస్తుంది. రాజులుగా అయితే చాలామంది అవుతారు. ద్వాపరయుగం నుండి రాజులుగా అయితే అవుతారు కానీ డబల్ కిరీటం మాత్రం కేవలం మీకే లభిస్తుంది.

బాప్‌దాదా ఇటువంటి నిశ్చింతాచక్రవర్తులను కలుసుకునేటందుకు వచ్చారు. చింత ఇచ్చేశారు కదా లేక ఇంకా కొంచెం మిగిలి ఉందా? చింతను ఇచ్చేయండి. బాబాకి చింత ఇవ్వటం

Created by Universal Document Converter

వచ్చు కదా! నిశ్చింతగా అయ్యే విధి చాలా సహజమైనది. నాది అనే దానిని నీదిలోకి మార్చేయండి. ఎంత సహజము! నాది మరియు నీది, నా–నీ, ఇది తేడా. మరి అందరూ ఇచ్చేశారా, నాది అనే దానిని నీదిలోకి పరివర్తన చేసేశారా? ఎవరైతే స్వయాన్ని నిశ్చింతా చక్రవర్తులుగా భావిస్తున్నారో వారు చేతులెత్తండి. చేతులు పెద్దగా ఎత్తండి. ఎత్తండి, చేతులెత్తండి. బాప్‌దాదా చూస్తారు, ఇంకెప్పుడూ మరలా నీది అనేదానిని నాదిలోకి మార్చరు కదా? ఒకవేళ ఇప్పటికీ ఇంకా ఏదైనా మీ దగ్గర మిగిలి ఉంటే ఆ చింతలన్నీ ఇచ్చేసి నషాను తీసుకోండి. ఎందుకంటే రోజురోజుకీ విశ్వంలో భయము పెరగనున్నది కానీ బాబా పిల్లలైన మీరందరు నిశ్చింతా చక్రవర్తులై ఇతరులను కూడా చింతల నుండి దూరం చేస్తారు. దీనికి సహజ సాధనం – అమృతవేళ నుండి రాత్రి వరకు బ్రహ్మాబాబాను అనుసరించండి. ఎందుకంటే బ్రహ్మాబాబా కూడా సాకార తనువులో ప్రతి బాధ్యతను నిర్వర్తిస్తూ కూడా నిశ్చింతా చక్రవర్తిగా ఉన్నారు. కొంతమంది పిల్లలు బ్రహ్మాబాబాను సాకారంలో చూడలేదు కానీ వారి చరిత్ర, వారి ప్రత్యక్ష జీవితం మీరు సాకారంలో ఉన్నట్లుగానే ఉండేది. ఇంత పెద్ద భాద్యత ఉన్నప్పటికీ నిశ్చింతా చక్రవర్తిగా ఉన్నారు. అంతిమం వరకు కూడా ముఖంలో నిశ్చింతా చిహ్నాలే కనిపించాయి. చివరి రోజు వరకు కూడా ఏ ఆధారము లేకుండానే చివరి క్లాస్ చేశారు. ఇలా ఆరోగ్యవంతులు (హెల్దీ) మరియు నషాలో సంపన్నులు (వెల్దీ). మరి మీరందరు కూడా నిశ్చింతా చక్రవర్తులుగా అయ్యారు కదా! శారీరక లెక్కాచారాలు ఉన్నప్పటికీ స్థితి సదా నిశ్చింతా చక్రవర్తి.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ ఇలా బ్రహ్మాబాబా సమానంగా చూడాలనుకుంటున్నారు. కావున పరిశీలించుకోండి, శరీరం ఎలా ఉన్నా కానీ మనస్సు సదా నిశ్చింత చక్రవర్తిగా ఉండాలి. వ్రాసుకోండి, ఉదయం లేవగానే పరిశీలించుకోండి, సబ్‌కాన్షస్‌లో (అచేతన మనస్సు) ఎటువంటి చింత ఉండకూడదు. మధ్యమధ్యలో పరిశీలించుకుంటూ ఉండండి. నాది అనే దానిని నీదిలోకి పరివర్తన చేస్తారు కదా ఎందుకంటే కల్పమంతటిలో పిల్లలైన మీరు తప్ప డబల్ కిరీటధారులుగా, నిశ్చింతా చక్రవర్తులుగా మరెవ్వరు అవ్వలేదు. మీ చిత్రాలలో సదా డబల్ కిరీటాలు ఉంటాయి మరియు స్వరాజ్యం పొందిన రాజులుగా మరెవ్వరు అవ్వలేదు. ఈనాటి మీ టైటిల్ నిశ్చింత చక్రవర్తి, సదా గుర్తుంచుకోండి.

ఈరోజు కూడా చాలామంది పిల్లలు వచ్చారు. పిల్లలందరినీ విశేషంగా బాప్‌దాదా కలుసుకునేటందుకు వచ్చారు. ఇక ఇప్పుడు నిందించరు కదా! ఎందుకంటే పిల్లలంటే తండ్రికి ఎంత ప్రేమంటే పిల్లలు లేకుండా బాబా ఉండలేరు. కనుక మీ టైటిల్‌ను అమృతవేళ నుండి గుర్తుంచుకోండి. నేను ఎవరు? నిశ్చింత చక్రవర్తి. మంచిది.

వచ్చిన పిల్లలందరితో మిలనం జరిగింది. బాబాకి కూడా సంతోషం మరియు పిల్లలకి కూడా సంతోషం. కానీ మీరు ఈ వరదానాన్ని ఎప్పుడూ మర్చిపోకండి. ఎలా ఉన్నా కానీ శరీర ఖాతా శరీరానికి తెలుసు, కానీ మనస్సు సదా నిశ్చింత చక్రవర్తిగా ఉండాలి. ఎటువంటి పరీక్ష అయినా కానీ ఆ పరీక్ష మరింత అనుభవీగా చేసి ఇంకా ముందుకి తీసుకువెళ్ళేదే, భయపడవద్దు. ఎప్పుడూ పరీక్ష చూసి భయపడవద్దు. మంచిది.

ఈరోజు గుజరాత్ జోన్ వారి అవకాశం. గుజరాత్ వారు కూడా బాప్‌దాదాకు ప్రియమైనవారు. అన్ని జోన్‌ల వారు ఇష్టమే, కానీ అవకాశం గుజరాత్‌ది. చేయి ఇలా ఊపండి. చాలా మంచిది.

Created by Universal Document Converter

బాబా సమాచారం అంతా విన్నారు, ఏమేమి పురుషార్థం చేస్తున్నారో! పిల్లలు కూడా మంచిగా లెక్క చూపించారు. పిల్లలు ప్రతీ ఒక్కరు సదా బ్రహ్మాబాబా సమానంగా మాస్టర్ బ్రహ్మగా అవ్వాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు. ప్రతి జోన్‌వారు నిండుమనస్సుతో వస్తారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఇటువంటి పిల్లలు కల్పమంతటిలో ఇప్పుడు సంగమయుగంలోనే లభిస్తారు. సత్యయుగంలో కూడా కలిసే ఉంటారు కానీ ఇప్పుడు ఏ గుర్తింపుతో ఉన్నారో అక్కడ అది మారిపోతుంది.

నలువైపుల ఉన్న పిల్లలకు, నిమిత్తంగా గుజరాత్ ఉంది కానీ బాప్‌దాదా ఎదురుగా విదేశీయులు కూడా ఉన్నారు. చిన్న చిన్న గ్రామాల నుండి వచ్చిన పిల్లలు కూడా ఉన్నారు. పిల్లలు ఒకొక్కరికీ బాప్‌దాదా అనగా ఇద్దరు తండ్రులు సదా ముందుకి వెళ్తూ ఉండండి. ముందుకి తీసుకువెళ్తూ ఉండండి. మీ రాజ్యాన్ని సమీపంగా తీసుకురండి. నలువైపుల ఉన్న పిల్లలు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. సాకారంలో మీరు ఉన్నారు కానీ హృదయంలో నలువైపుల దేశవిదేశాలు, గ్రామాలలో ఉన్నవారు అందరూ బాబా హృదయంలో లీనమై ఉన్నారు. మంచిది.

రెండు వింగ్స్ వచ్చాయి, మెడికల్ వింగ్ మరియు సెక్యూరిటీ వింగ్ - మెడికల్ వారు ఇప్పుడు ఎటువంటి తయారీలు చేయించాలి మరియు చేయాలంటే అందరూ బాప్‌దాదా చెప్పినట్లుగా నిశ్చింత చక్రవర్తులుగా కావాలి, చింత లేకపోతే అనారోగ్యం లేదు. కనుక ఇటువంటి ప్లాన్ తయారుచేయండి. ఇక్కడ కూర్చుని కూడా అందరు సంతోషంగా ఉండాలి, సంతోషాన్ని పోగొట్టుకోకూడదు. ఇప్పుడు ఎటువంటి మందుని కనుగొనాలంటే కొంచెం తనువుతో కానీ, మనస్సుతో కానీ అసంతోషంగా ఉంటే ఆ మందుని తలుచుకోగానే సంతోషం కలగాలి. ఆ మందు ఏమిటి? నా బాబా. కనుక అందరి మనస్సులలో నా బాబా అనేది కూర్చోపెట్టండి, అప్పుడు అది మందుగా అవుతుంది. మంచిది, చాలా మంచిది. సేవ చేస్తున్నారు, చేస్తూ ఉండండి. విజయము మీకు తోడుగా ఉండనే ఉంది.

సెక్యూరిటీ వింగ్ - సెక్యూరిటీ వారు పురుషార్థం చేసి శ్రమించారు. కానీ పురుషార్థం చేసి సహజ సఫలతను ఇచ్చే మందుని అనగా మంత్రాన్ని కనుక్కోండి. రోజురోజుకీ దు:ఖం అయితే పెరగవలసిందే. అలజడి అయితే జరగవలసిందే కానీ అలజడిలో కూడా స్వయాన్ని అచంచలంగా చేసుకోగలగాలి. అటువంటి సహజ విషయాన్ని కనుగొనండి. ఆ విషయము ఎదురుగా రాగానే మనస్సు సంతోషం అయిపోవాలి. అప్పుడు తనువు యొక్క అనారోగ్యం కూడా అనుభవమవ్వదు. సెక్యూరిటీ వారు ఇలాంటి వైద్యాన్ని త్వరలో కనుగొనండి. బ్రాహ్మణులు వరదానాలను చదివి సంతోషం అయిపోతారు కదా, అలాగే మీరు ఎటువంటి సాధనాన్ని తయారుచేయాలంటే ఎవరు దానిని చదివినా కానీ పరివర్తన అయిపోవాలి. సెక్యూరిటీ కోసం చిన్న చిన్న సాధనాలను తయారుచేయండి ఎందుకంటే సమయం ఇప్పుడు సున్నితముగా మారనున్నది. అటువంటి సమయంలో ఇటువంటివి ఉపయోగపడాలి.

మీరైతే ఎవరెడీగా ఉన్నారు కదా? ఎవరెడీయేనా? ఏ సమయం వచ్చినా, ఎలాంటి సమయం వచ్చినా బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మాకుమారీలు ప్రతి ఒక్కరూ ప్రతి సమయంలోను సదా సంతోషంగా ఉండాలి. బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మాకుమారీల సంతోషం మాయం అవ్వకూడదు. ఇలా వీలవుతుందా? వీలవుతుందంటే చేతులెత్తండి. మంచిది. బాప్‌దాదా అందరి

Created by Universal Document Converter

చేతులు చూశారు, మీరు చేతులెత్తండి. అలాంటి సమయం వస్తుంది, బాప్‌దాదా ఫలితం చూస్తారు. అందరూ చేతులెత్తారు కనుక సమయం వచ్చినప్పుడు నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. నిశ్చింతగా కూడా మరియు చక్రవర్తిగా కూడా ఉండాలి. చిన్న విషయాలు, పెద్ద విషయాలు రావలసినవే, కానీ బ్రహ్మాకుమారులు మరియు బ్రహ్మాకుమారీలకు ఏదీ పెద్ద విషయం కాదు, కల్పకల్పము చూసి ఉన్నారు, కల్పకల్పము వాటిని దాటారు. ఇలా అనుభవీ అయ్యి ఇప్పుడు కూడా ఒక ఆటలా దాటేస్తారు. ఇంత ధైర్యం ఉంది కదా! ధైర్యం ఉంది. రెండు చేతులూ ఎత్తండి. వెనుకవారు ఎత్తుతున్నారు. డబల్ విదేశీయులు - డబల్ విదేశీయులకు మీ టైటిల్ గుర్తు ఉంది కదా! మీరు ఎవరు? డబల్ పురుషార్థి. బాప్‌దాదా చూశారు, మంచిగా ధైర్యం పెట్టుకుంటారు. సమయానికి పాస్ అయిపోతారు కూడా. బాప్‌దాదా దగ్గరకి సమాచారం కూడా వస్తూ ఉంటుంది మరియు మీ నిమిత్త దాదీలు కూడా చెప్తూ ఉంటారు, అందరిలో శక్తి నింపుతూ ఉంటారు. మంచిది.

మీరు సదా ఒక్క విషయాన్ని గుర్తుంచుకోండి - మేము విజయీలుగా అవ్వవలసిందే. ఎటువంటి పరిస్థితులైనా కానీ మా పేరు విజయీ, విజయం మా జీవితానికి ఆధారము, విజయం లభించే ఉంది. మంచిది. బాప్‌దాదా దగ్గరకి సమాచారం వస్తూ ఉంటుంది. విదేశీయుల ఫలితం మంచిగా ఉంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది.

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలను కలుసుకుంటున్నారు. అందరి మనస్సులలో బాబా, బాబా మరియు బాబా. ఈ అనుభవం బాబాకి కూడా కలుగుతుంది కానీ శరీరం యొక్క లెక్క శరీరానికి ఉంటుంది కదా! ఇకపోతే మీరందరు మరియు బాప్‌దాదా ఏమి చూశారంటే మీకు బాప్‌దాదా స్మృతి మరింతగా వస్తుంది, ఎప్పుడు కలుస్తారు, ఎప్పుడు కలుస్తారు, ఎప్పుడు కలుస్తారు.... దీనివలన మరుపు తక్కువ అయిపోతుంది. కానీ సంగమ సమయము కలుసుకునే సమయం కనుక కలుసుకుంటూ ఉంటారు.

నలువైపుల ఉన్న పిల్లల ప్రియస్మృతులు చేరుకుంటూ ఉన్నాయి. పిల్లలు ఎంతగా స్మృతి చేస్తూ ఉంటారో దానికి వందరెట్లు ఎక్కువగా బాబా కూడా పిల్లలను గుర్తు చేస్తారు. ఎలా అయితే పిల్లలు సదా ఓహో బాబా! ఓహో!! అని అంటూ ఉంటారో అలాగే బాబా కూడా అన్ని వైపుల ఉన్న పిల్లలను ఓహో పిల్లలూ! ఓహో!! అని అంటూ ఉంటారు మరియు సంకల్పంలో ప్రియస్మృతులను ఇస్తూ ఉంటారు. మంచిది. ఇక మీదట డ్రామాలో ఏది ఉంటే అది జరుగుతుంది.

Created by Universal Document Converter

## ఈ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరు సంతుష్టమణి అయ్యి సంతుష్టతా శక్తి ద్వారా సమస్యాప్రూఫ్‌గా, సమాధాన స్వరూపంగా అవ్వండి....31-12-12

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన సంతుష్టమణులను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి లైట్ చాలా మంచిగా ప్రకాశిస్తుంది. ఎందుకంటే సంతుష్టతా శక్తి చాలా శ్రేష్టమైనది. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఇతర శక్తులు కూడా వచ్చేస్తాయి. సంతుష్టతా శక్తి ఎటువంటి సమస్యనైనా సహజంగా సమాప్తి చేయగలదు. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఏ శక్తి లోటు ఉండదు. సంతుష్టతా శక్తి ఎటువంటి వాతావరణాన్ని అయినా, ఎటువంటి పరిస్థితినైనా సహజంగా పరివర్తన చేయగలదు. సంతుష్టత మాయ మరియు ప్రకృతి యొక్క అలజడులను పరివర్తన చేసేస్తుంది. కనుక నేను సంతుష్టమణి అయ్యానా? ఏ మనుష్యాత్మ యొక్క పరిస్థితినైనా పరివర్తన చేసి వాయుమండలాన్ని పరివర్తన చేయగలుగుతున్నానా? అని మిమ్మల్ని మీరు చూస్కోండి.

బాప్‌దాదా కూడా ఈరోజు విశేషంగా సంతుష్టమణి ఆత్మలను చూసి చాలా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా చూశారు - ఇక్కడ సేవలో, సహయోగులలో సంతుష్టతా శక్తి వాయుమండలాన్ని పరివర్తన చేసేస్తుంది. అయితే స్వయాన్ని ఇటువంటి సంతుష్టమణిగా అనుభవం చేసుకుంటున్నారా? మాలో సంతుష్టతా శక్తి ఉంది, దానిని సమయానికి కార్యంలో ఉపయోగించి సఫలతను అనుభవం చేసుకుంటున్నాము అని ఎవరైతే భావిస్తున్నారో వారు చేతులెత్తండి. మంచిది. చేతులు బాగా పైకి ఎత్తండి. చేతులైతే చాలా బాగా ఎత్తుతున్నారు. అందరి చేతులను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. కానీ మీ సహయోగులలో అలజడి కలిగినప్పుడు ఈ శక్తి పరివర్తన చేస్తుందా అని పరిశీలించుకోండి. దాని ఫలితంగా ముందు మీ మీ స్థానాలను శక్తిశాలిగా చేయటంలో విజయీలు అవుతున్నారా?

బాప్‌దాదా ఏమి చూశారంటే కొన్ని స్థానాలలో ఇప్పటికీ సహనశక్తితో స్థానాలను సదా నిర్విఘ్నంగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతీ ఒక్క స్థానము అనగా సేవాకేంద్రము, జోన్ నిర్విఘ్నంగా ఉంది అనే రిపోర్ట్ ఇవ్వండి అని బాప్‌దాదా మీకు పని అప్పగించారు. గుర్తుందా? ఉందా గుర్తు? ఆ లెక్కను బట్టి మరియు సమయాన్ని బట్టి ఇప్పుడు ప్రతి స్థానము నిర్విఘ్నంగా అవ్వటం అవసరం. సేవాస్థానమైనా, ప్రవృత్తి అయినా, ప్రతీ స్థానము నిర్విఘ్నంగా, సంతుష్టతా శక్తితో సంపన్నంగా అవ్వాలి. సమయం యొక్క వేగాన్ని చూస్తున్నారు కదా. కనుక స్వయంలోనైనా, సంఘటనలోనైనా సంతుష్టతాశక్తిపై ధ్యాస పెట్టడం అవసరం.

బ్రహ్మాబాబా నలువైపుల తిరిగి వస్తారు. సంపూర్ణంగా అవ్వడానికి అన్నింటికంటే సహజమైన సాధనం ఏమిటో తెలుసా? తండ్రిని అనుసరించండి. ఆది నుండి అంతిమం వరకు బ్రహ్మాబాబా సంతుష్టతాశక్తితో ప్రతి పరిస్థితిపై విజయం పొందారు. కనుక బాప్‌దాదా ఈరోజు అందరికీ విశేష సూచన ఇస్తున్నారు - ప్రతీ ఒక్కరు సంతుష్టమణియై సంతుష్టతా శక్తిని విశేషంగా కార్యంలో ఉపయోగిస్తూ ఉండండి.

ఇప్పుడు నూతన సంవత్సరం రాబోతుంది. దీనిలో ప్రతి ఒక్కరు ఇది పరిశీలించుకోండి - సంతుష్టతా శక్తితో స్వయం కూడా సంతుష్టంగా, మీ తోటివారు కూడా సంతుష్టంగా ఉండాలి.

Created by Universal Document Converter

బాప్‌దాదా కోరుకుంటున్న విధముగా సంతుష్టంగా ఉన్నానా? ఏ సమస్య అయినా సంతుష్టతతో సమాప్తి అయ్యిందా? ఎందుకంటే ప్రపంచంలో రోజురోజుకీ అసంతుష్టత పెరగనున్నది. అందువలన స్వయాన్ని చూసుకోండి – నేను రోజంతా సంతుష్టమణిగా ఉన్నానా? దీనికి సహజ సాధనము – ఫాలో ఫాదర్ ఎందుకంటే ఈరోజుల్లో ప్రపంచంలో అసంతుష్టత పెరగవలసిందే.

బాప్‌దాదా పిల్లలందరికీ నూతన సంవత్సరం కోసం విశేషంగా అమృతవేళ సహజ వరదాన రూపంలో వరదానాలను ఇచ్చే ప్లాన్ తయారుచేసుకున్నారు. క్రొత్త సంవత్సరంలో ఏమవుతుంది అని అడుగుతున్నారు కదా! విశేషంగా పురుషార్థంలో ధృడ సంకల్పం ఉన్నవారికి బాప్‌దాదా యొక్క సహాయం లభిస్తుంది. క్రొత్త సంవత్సర బహుమతి సహజమైపోతుంది. అమృతవేళ ఇచ్చే ఈ బహుమతి నచ్చిందా? నచ్చిందా? చేస్తూనే ఉన్నారు కానీ బాప్‌దాదా తరపున విశేషంగా సహయోగం, స్నేహం, శక్తి ప్రాప్తిస్తాయి. సరేనా? ఎందుకంటే అందరిలో సంలగ్నత మంచిగా ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. ఏదో చేయాలి అనే సంలగ్నత బాగుంది కానీ మధ్యలో ఏదొక పరిస్థితి వచ్చేస్తుంది. దానికోసం ఈ సంవత్సరంలో సంతుష్టతా శక్తిని విశేషంగా కార్యంలోకి తీసుకురండి. పరిశీలించుకుంటూ ఉండండి, ముందుకి స్వతహాగానే వెళ్తూ ఉంటారు. మంచిది.

అందరూ అనేక స్థానాల నుండి వచ్చారు. నలువైపుల కూడా సంలగ్నతతో స్మృతి చేస్తూ ఉన్నారు. అయితే మీరు ఏమవుతారు? సంతుష్టమణి. ఇష్టమేనా? సంతుష్టమణిగా అవ్వటం ఇష్టమైతే చేయి ఊపండి. ఒకవేళ ప్రతి ఒక్కరు సంతుష్టంగా ఉంటే నలువైపుల ఏమి జరుగుతుంది? ఓహో ఓహో అనే పాట మ్రోగుతుంది. మరి మీరందరు ఎవరు? ఎవరు? అందరు సంతుష్టమణులు. సంతుష్టమణులేనా లేక కొంచెం కొంచెమా? చెప్పండి, మేము అవ్వకపోతే ఇంకెవరు అవుతారు. బాప్‌దాదా పరిభ్రమణకు వెళ్ళినప్పుడు ఏమి చూడాలి? ప్రతి స్థానంలో సంతుష్టమణుల లైట్ ప్రకాశిస్తూ ఉండాలి. ఎందుకంటే నలువైపుల చుట్టూ తిరగడానికి బాప్‌దాదాకి ఎక్కువ సమయం పట్టదు. కనుక ఈ సంవత్సరం నలువైపుల సంతుష్టమణుల లైట్ ఎంత ప్రకాశిస్తుందో రిజల్ట్ చూస్తాను.

ఈ సంవత్సరం స్వయంలో సమస్యాప్రూఫ్, సమాధాన స్వరూపం యొక్క విశేష రిజల్ట్ చూడాలి. నలువైపుల ఉన్న పిల్లలు మెజారిటీ మనస్సుతో మధువనానికి చేరుకున్నారు. నలువైపుల ఉన్న పిల్లలు ఎంత సంలగ్నతతో మనస్సు ద్వారా మధువనానికి చేరుకున్నారో బాప్‌దాదా చూస్తున్నారు. మీరు సాకారంలో వచ్చారు, నలువైపుల ఉన్న పిల్లలకు కూడా బాప్‌దాదా విశేష ప్రియస్మృతులను ఇస్తున్నారు మరియు విశేషంగా సంతుష్టతాశక్తి యొక్క వరదానాన్ని నలువైపుల ఉన్న పిల్లలకు ఇస్తున్నారు. సంతుష్టంగా ఉండాలి, సంతుష్టం చేయాలి మరియు సంతుష్టతా శక్తితో విశ్వంలో కూడా సంతుష్టత యొక్క తరంగాలను వ్యాపింపచేయాలి. మంచిది. అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నట్లయితే రెండు చేతులూ ఎత్తండి. బాప్‌దాదా కూడా పిల్లలను మధువనంలో చూసి సంతోషిస్తున్నారు. ఏమి జరిగినా కానీ ఏదైనా చిన్న, పెద్ద సమస్యలు వచ్చినా కానీ మీరు మధువనానికి వచ్చేయండి. మనస్సుతో. తనువుతో కాదు, మనస్సుతో. బాప్‌దాదా పిల్లల మనస్సులో అదనపు సంతోష ఆహారాన్ని నింపుతున్నారు. బాగుంది, మధువనానికి రావటం అంటే పురుషార్థంలో అడుగు ముందుకి వేయడం. ఇప్పుడు కూడా పరిశీలించుకోండి – మధువనానికి వచ్చారంటే స్వయం ముందుకి వెళ్ళేందుకు ఎంత సహయోగం పొందారు?

Created by Universal Document Converter

మధువనంలో సహజంగానే రోజంతా ఏమి గుర్తుంటుంది? బాబా, బాబా, బాబా....వినినా బాబా విషయాలే, నడిచినా అది మధువన పావన స్థానంలో, తింటే బ్రహ్మాభోజనము, పవర్‌ఫుల్ ఎందుకంటే ఇక్కడ విశేషంగా డ్యూటీ వారికి గుర్తు తెప్పించటం జరుగుతుంది కనుక మధువనానికి రావటం అంటే స్వయంలో జ్ఞానం, యోగం, ధారణ మరియు సేవలో అడుగు ముందుకి వేయడము. అయితే అందరు మధువనం యొక్క ఈ లాభాలను పొందారా? పొందారా! లాభం పొందారా? ఎందుకంటే ఇక్కడ బాధ్యతలు లేవు. మిమ్మల్ని మీరు ముందుకి తీసుకువెళ్ళే బాధ్యత మాత్రమే ఉంది. మంచిది.

సేవాఅవకాశం ఢిల్లీ, ఆగ్రా వారిది - ఢిల్లీవారు లేవండి. (అందరి చేతులలో క్రొవ్వొత్తులు ఉన్నాయి) ఢిల్లీ వారు లైట్, మైట్ రూపులై వచ్చారు. హాలులో మంచి వెలుగు వచ్చింది. మంచిది. ఢిల్లీ వారయితే రాజధానిని తయారు చేయవలసి ఉంది. ఎందుకంటే అందరు రాజ్యం చేయాలి కదా. సింహాసనంపై కూర్చోకపోయినా కానీ రాజ్యాధికారులుగా అయితే అవుతారు కదా! బావుంది. ఢిల్లీ వారికి సేవాఉల్లాసం బావుంది. ఇప్పుడు ఢిల్లీ వారు నెంబర్‌వన్ నిర్విఘ్న జోన్ అనే రిజల్ట్ ఇవ్వాలి. ఉత్సాహం బావుంది, కానీ ఇప్పుడు రుజువు చూపాలి. ఢిల్లీ వారు చేస్తారు కదా! చేతులెత్తండి. ఎందుకంటే ఇప్పటి వరకు బాప్‌దాదా ఏ జోన్ నుండి కూడా ఈ రిజల్ట్ రాలేదు. కనుక దీనిలో కూడా ఢిల్లీ మొదటి నెంబర్ తీసుకుంటుంది కదా! చెప్పండి, టీచర్లు! చేతులెత్తండి. మరయితే తీసుకుంటారా? కొంచెం ఢీలాగా ఎత్తారు. సోదరులు ఎత్తారు. మంచిది. భిన్న భిన్న స్థానాలలో కూర్చున్నారు. బావుంది. సేవా ఉత్సాహం అన్ని జోన్‌లలో ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. మరియు ఈ సంవత్సరం నలువైపుల అందరు తమ శక్తిననుసరించి కార్యక్రమాలు కూడా బాగా చేశారు. సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు నలువైపుల ఉన్నాయి. ఈ సేవా ఉత్సాహాన్ని పెంచుకుంటూ వెళ్తే ఏమవుతుంది? భారతదేశము మహాన్‌గా అయిపోతుంది. మంచిది. ఢిల్లీవారికి అభినందనలు.

డబల్ విదేశీయులు - చేతులెత్తండి. చాలా మంచిది. బాప్‌దాదా చూశారు - మధువనం యొక్క లాభాన్ని విదేశీయులు మంచిగా పొందుతున్నారు. రిట్రీట్ చేసుకున్నా, ప్రోగ్రామ్ చేసుకున్నా కానీ సంఘటనలో పరస్పరం లభించిన సహకారం మరియు ధైర్యానికి రిజల్ట్ మంచిగా ఉంది. అందువలన బాప్‌దాదా డబల్ విదేశీయులకు వందసార్లు లాభం పొందుతున్నందుకు అభినందనలు తెలుపుతున్నారు. డబల్ విదేశీయులకు బాప్‌దాదా ఏ టైటిల్ ఇచ్చారు? డబల్ పురుషార్థి. డబల్‌విదేశి కాదు, డబల్ పురుషార్థి. ఎప్పుడైనా ఎవరైనా డబల్ అంటే డబల్ విదేశీయులు మాత్రమే కాదు, డబల్ పురుషార్థులు కూడా అని చెప్పండి. మీరు స్వయాన్ని పరిశీలించుకోండి - ధ్యాస ఉంది, అది బాప్‌దాదాకి తెలుసు, విశేషమైన ధ్యాస ఇప్పించటం కూడా జరుగుతుంది అందుకే బాప్‌దాదాకి మంచిగా అనిపిస్తుంది. ఆలస్యంగా వచ్చినా కానీ పురుషార్థంలో వెనుక లేరు. ముందుకి వెళు న్నారు మరియు ముందుకి వెళ్తూ ఉంటారు. ఇది కూడా బాప్‌దాదా చూస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చప్పట్లు కొట్టండి.

జ్యూరిస్ట్ మరియు ఐ.టి. వారి మీటింగ్ - బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - అన్ని వర్గాల వారు సేవ మంచిగా చేస్తున్నారు. జ్యూరిస్ట్ అయినా, మరేదైనా కావచ్చు కానీ ఎప్పటినుండి అయితే వర్గాలు తయారయ్యాయో తమ భాధ్యత లభించిందో భాధ్యతలు వేరువేరుగా లభించిన కారణంగా పురుషార్థం కూడా బాగా చేస్తున్నారు. మరియు ప్రోగ్రాములు గురించి

Created by Universal Document Converter

కూడా బాప్‌దాదా వింటూ ఉన్నారు. ప్రతి వర్గం వారు చేసే ప్రోగ్రామ్ రిజల్ట్ కూడా బాగా వస్తుంది. అలాగే జ్యూరిస్ట్‌ల సేవ కూడా బాగా జరుగుతుంది. ప్రతి ఒక్కరి ధ్యాస సేవ వైపు మంచిగా ఉంది. దీనికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఏదో చేయాలి అనుకుంటున్నారు మరియు చేస్తున్నారు కూడా. జూరిస్ట్ సేవ కూడా అనేక స్థానాలలో జరుగుతుంది, జరుగుతూ ఉంటుంది. చాలా మంచిది. మంచిది.

ఇప్పుడు సేవకోసమైతే బాప్‌దాదా అందరికీ అభినందనలు తెలిపారు, ఏ వర్గంవారైనా కావచ్చు, ఇప్పుడు బాప్‌దాదా ప్రతి ఒక్కరి పురుషార్థంలో ఉన్నతి చూడాలనుకుంటున్నారు. దానికోసం బాప్‌దాదా చెప్పారు కదా - ప్రతి జోన్ వారు తమ జోన్‌ని నిర్విఘ్నంగా తయారుచేయండి, ఇప్పుడు ఈ రిజల్ట్ రాలేదు. కేవలం మీ సెంటరే కాదు, జోన్ అంతా నిర్విఘ్నంగా అవ్వాలి. ప్రతి జోన్‌లో ఎవరూ పురుషార్థంలో బలహీనంగా ఉండకూడదు. ఇప్పుడు ఈ ప్లాన్ తయారుచేయండి. ఇప్పుడు ఎలా అయితే కలిసి ఉన్నారో అలా పురుషార్థంలో కూడా ఎంతో మంచి సహచరులుగా అయ్యి నడవాలి. ఎందుకంటే మీరు నిర్విఘ్నంగా అయితే ఆ వాయుమండలం విశ్వంలో వ్యాపిస్తుంది, విశ్వమంతా పరివర్తన అవుతుంది. మంచిది.

నలువైపుల ఉన్నవారికి బాప్‌దాదా ప్రియస్మృతులనైతే ఇచ్చేశారు కానీ ఈ సంవత్సరం పురుషార్థంలో నలువైపుల అందరు నెంబర్‌వన్‌గా అవ్వాలి. ఒకరికొకరు సహయోగియై ఈ ఫలితం చూపించండి. ఏ జోన్‌ని చూసినా కానీ నెంబర్‌వన్‌గా ఉండాలి. ఇది వీలవుతుందా? వీలవుతుందా? దాదీలు చెప్పండి, వీలవుతుందా? చెప్పండి వీలవుతుందా? (మేము చేయకపోతే ఇంకెవరు చేస్తారు, మేమే కదా చేస్తాం) చేతులెత్తండి, డబల్ పురుషార్థిలుగా అవుతాము. ఎక్కడి నుండి ఎవరు వింటున్నా కానీ, చూస్తున్నా కానీ ఈ సంకల్పం చేయండి - చేయాల్సిందే. ధైర్యవంతులైతే - బాబా! ఇదేమంత పెద్దవిషయం! జరిగే ఉంది అని అంటారు. (పవర్ ఆఫ్ ఫ్యూచర్ సేవ కూడా నిజార్ అన్నయ్య మరియు వారి పార్టీ కూడా బాగా చేస్తున్నారు) భారతదేశం వారు కూడా చేస్తున్నారు, విదేశీయులు కూడా చేస్తున్నారు. ఉల్లాసం అందరికీ ఉంది కానీ నిర్విఘ్నం అనే రిపోర్ట్ రావాలి. ప్రతి జోన్ నిర్విఘ్నం, నెంబర్‌వన్ పురుషార్థీలు ఎందుకంటే మీ తరంగాలు ప్రపంచం వరకు వెళ్ళాలి. మీరు పురుషార్థంలో ముందుకి వెళ్తే ఆ తరంగాలు ప్రపంచంలోని దు:ఖీ జనులకు చేరుకుంటాయి. ఈరోజుల్లో దు:ఖం ఎంత పెరుగుతుంది! అతి దు:ఖాన్ని తీసుకువచ్చే కారణాలు తయారవుతున్నాయి. మంచిది.

అందరికీ స్మృతి ఉందా, వచ్చే సంవత్సరం ఏమి చేయాలి? ఇటువంటి పురుషార్థం చేసి ముందుకి వెళ్ళండి మరియు ముందుకి తీసుకువెళ్ళండి. మంచిది.

(ఈశ్వరీయ సేవ కోసం ఏదైనా కొత్త ప్లాన్) అది చెప్తాము. సరేనా, బావుంది. మంచిది.

దాదీలతో - (ఈసారి టీచర్ల సంఘటనలో కూడా సంఘటనను ఎలా శక్తిశాలిగా తయారుచేయాలి అనే చర్చ జరిగింది)

మోహినీ అక్కయ్యతో - ఇప్పుడు కూడా వీరి పాత్ర ఉంది మరియు సహయోగం కూడా ఉంది. ఇప్పుడు బావున్నారా? మంచిగా అయిపోతారు. ఏమీ చింతించకండి. సరి అయిపోతుంది. మధ్యలో కొంచెం ఉంటుంది కదా! ఇప్పుడు సరైన డైరెక్షన్ లభించింది కాబట్టి మంచిగా అయిపోతారు. సంతోషంగా ఉన్నారు కదా! కొంచెం అలజడి జరిగింది అందుకే జరుగుతుంది. మంచిగా

Created by Universal Document Converter

అయిపోతారు. రోగం పెరిగింది కదా కనుక ఎంతోకొంత ఉంటుంది కదా! ఇప్పుడు నిరంతరం ఒకొక్కటీ సరి చేసుకుంటూ వెళ్ళండి, అంతే, అయిపోతుంది. అయినా కానీ బాగున్నారు. తయారైతే అప్పుడిక పరిగెడతారు. (రేపు వీరి జన్మదినము, 72 సంవత్సరాలు)

ముగ్గురు అన్నయ్యలతో – మధువనం సదా నిర్విఘ్నంగా అవ్వడానికి ముగ్గురూ కలిసి కార్యక్రమం తయారుచేయండి. అందరు సంతుష్టంగా కూడా ఉండాలి. త్యాగిగా కూడా ఉండాలి, సంతుష్టంగా కూడా ఉండాలి. రెండూ ఉండాలి. ధ్యాస పెడుతున్నారు, మరింత ధ్యాస ఇస్తూ ఉండండి. ముగ్గురూ కలిసి పరస్పరంలో సంప్రదించుకుని ఒకే ఆలోచన కలవారిగా అవ్వండి. ముగ్గురిలో ఒకే అల ఉండాలి. ఆలోచనలు భిన్న భిన్నంగా ఉంటాయి కానీ ఆలోచనలను కూడా కలుపుకోవలసి ఉంటుంది. ముగ్గురుదీ ఒకే ఆలోచన ఉండాలి. ఒకరికొకరు కలుసుకుని ఒకేవిధమైన సంకల్పం చేయండి. బావుంది. ఎలాఅయితే సోదరీలు పరస్పరం కలుసుకుంటారో అలాగే సోదరులు కూడా ఏకమతంతో ఉండాలి. ఎవరి ఆలోచనలు ఏమిటో తెలుసుకోండి కానీ ఒకటిగా నడుచుకోండి. బాప్‌దాదా పిల్లలందరికీ, 2013 నూతన సంవత్సర శుభాకాంక్షలు ఇచ్చారు. నలువైపుల ఉన్న పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరంలో ఏదొక నవీనత స్వయంలో తీసుకురావాలి. ఇప్పటి వరకు ఏదైతే పరివర్తన చేసుకోలేదో, కష్టమనిపిస్తుందో అది ఈ నూతన సంవత్సరంలో చేసి సమాచారాన్ని వ్రాయండి. స్వయాన్ని నిర్విఘ్నంగా చేసుకోవాలి మరియు ఇతరులను కూడా నిర్విఘ్నంగా చేయడంలో సహయోగులుగా అవ్వండి. సంతుష్టమణులందరు మెరుస్తూ ఉండాలి. బాప్‌దాదా ఇలా చూడాలనుకుంటున్నారు. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లలకు చాలా చాలా చాలా ప్రియస్మృతులు మరియు పరివర్తన అయ్యేటందుకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

Created by Universal Document Converter